డా॥ వై.ఎస్.ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, పశుపోషణ, మత్స్యకార
మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి - 01 | సంచిక - 07 | జనవరి, 2021 | పేజీలు - 44

డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా
పి.యం. కిసాన్



డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా
కేంద్రాలు




డా॥ వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ
పంట ఋణాలు






డా॥ వై.ఎస్.ఆర్. పొలంబడి



డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత
పంటల బీమా





వ్యవసాయ యాంత్రీకరణ



డా॥ వై.ఎస్.ఆర్. వ్యవసాయ
ప్రయోగశాలలు

డిశంబరు 29, 2020న డా. వైఎస్ఆర్ రైతు భరోసా – పిఎం కిసాన్ 3వ విడత చెల్లింపు మరియు నివర్ తుఫాన్ నష్టంపై పెట్టబడి రాయితీని తన క్యాంపు కార్యాలయంలో కంప్యూటర్ బటన్ నొక్కి రైతుల ఖాతాలలో జమచేస్తున్న

గౌ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగారు














ప్రధాన సంపాదకులు
**శ్రీ హెచ్. అరుణ్‌కుమార్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ కమీషనర్



సంపాదకులు
**శ్రీమతి డి. ప్రమీల**
డైరెక్టర్, ఆత్మ

అదనపు సంపాదకులు
**శ్రీ వి. శ్రీధర్**
సంయుక్త వ్యవసాయ సంచాలకులు, (ఆర్.బి.కే.)

సహాయ సంపాదకులు
**శ్రీ ఎన్.సి.హెచ్. బాలు నాయక్,** డిడిఎ
**శ్రీ ఎన్. వెంకటేశ్వర్లు,** డిడిఎ
**శ్రీ జె. వెంకటరావు,** ఎడిఎ
**శ్రీ కె.వి.జి.కె. వరప్రసాద్,** ఎఒ



*రచనలు పంపాల్సిన చిరునామా :*
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com


## విషయసూచిక


సంపాదకీయం

1. డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా 6
2. "డా. వైఎస్ఆర్ రైతు భరోసా – పి.ఎం. కిసాన్" పథకం 3వ విడత లబ్ది 8
3. పెట్టుబడి రాయితీ 9
4. పెట్టుబడి రాయితీపై రైతుల స్పందన 10
5. ఆర్.బి.కే. లలో డిజిటల్ పేమెంట్లు 12
6. యుద్ధ ప్రాతిపదికన ఆర్.బి.కేలకు నూతన భవనాలు 13
7. జగనన్న జీవ క్రాంతి పథకం 14
8. ఐ.సి.సి.కి వితరణ 16
9. రబీ వరి సాగులో మెళకువలు 17
10. వరిలో జింకు ధాతు లోపము – నివారణ 19
11. రబీలో చిరుధాన్యాల సాగు 20
12. మొక్కజొన్నలో కత్తెరపురుగు యాజమాన్యం 22
13. మిరప పంటలో (జెమిని వైరస్) బొబ్బర తెగులు యాజమాన్యం 24
14. కూరగాయల అధిక దిగుబడికి విత్తన శుద్దే మొదటి మెట్టు 26
15. పశుపోషణకు ప్రత్యామ్నాయ మార్గాలు 28
16. శీతాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు 30
17. మంచినీటి చేపలకు సోకే ముఖ్యమైన వ్యాధులు – రైతులకు సూచనలు: 32
18. మిరప తొడిమెలు తీసేవారికి చేతి రక్షణ తొడుగులు 34
19. టూకీగా... 35
20. సందేహాలు – సమాధానాలు 37
21. సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు 41
22. సమీకృత రైతు వ్యవసాయ సమాచార కేంద్రంపై రైతుల స్పందన 42




## సంపాదకీయం

# రైతు సంక్రాంతి

ముందుగా పాఠకులకు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఏడాదిన్నర క్రితం ఆంధ్రప్రదేశ్ పాలనా పగ్గాలను చేపట్టిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు, మన రాష్ట్ర అభివృద్ధిలో వ్యవసాయ, అనుబంధ రంగాల గణనీయమైన పాత్రను గ్రహించి , వ్యవసాయ అభివృద్ధితో పాటు రైతుల సంక్షేమాన్ని అనుదినం కాంక్షిస్తూ, నవరత్నాల పథకంలో భాగంగా కర్షక ప్రయోజన పథకాలకే అగ్రతాంబూలాన్ని ఇచ్చారు. ఈ నూతన సంవత్సరంలో కూడా రైతుల శ్రేయస్సే లక్ష్యంగా అనేక నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారు. దీన్ని గూర్చి తెలుసుకునే ముందు గత సంవత్సరంలో జరిగిన వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలని ఒకసారి సింహావలోకనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రైతులను తరతరాలుగా పీడిస్తున్న, పెరిగిన ఉత్పత్తి వ్యయం, ప్రకృతి వైపరీత్యాలు, గిట్టుబాటు ధర లేకపోవడం వంటి సమస్యలకు చరమగీతం పాడేందుకు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు సంకల్పించారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అనే నమ్మకంతోనే నవరత్నాల్లో భాగంగా డా॥ వై.ఎస్.ఆర్. రైతుభరోసా - పి.యం. కిసాన్ పథకాన్ని ప్రారంభించి, గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఈ 18 నెలలు కాలంలో 51.59 లక్షల మంది రైతులకు రూ. 13,101 కోట్లు ఇచ్చారు. దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రతీయేటా రైతులకు రూ.13.500/- చొప్పున పెట్టుబడి సాయంగా ఇవ్వడమే గాకుండా, వాస్తవ సాగుదారులు, అటవీ భూములు, అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా రైతుభరోసా సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే కావడం మనమందరం గర్వించదగ్గ విషయం.

మన రాష్ట్ర రైతాంగానికి వారి ముంగిటే పలు సేవలు అందించాలన్న దృఢ సంకల్పంతో వారికి మరింత భరోసా కల్పించే దిశగా, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయిలో డా॥ వై.ఎస్.ఆర్. రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు వ్యవసాయ రంగంలో ఒక సువర్ణ అధ్యాయాన్ని లిఖించారనే చెప్పాలి. ఈ కేంద్రాలలో రైతులకు అందుబాటులో పలు సేవలు అందించేందుకు గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలలో 11,158 మంది సహాయక సిబ్బందిని పెద్ద ఎత్తున మన రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. అంతేగాక ఆంధ్రప్రదేశ్ పంట సాగు దారుల హక్కు చట్టం 2019 ను రూపొందించి వాస్తవ సాగు దారులకు పంట సాగు హక్కుల కార్డు (సి.సి.ఆర్.సి.) లను అందజేసి, సంస్థాగత ఋణాలను సకాలంలో అందిస్తోంది. సన్న, చిన్న కారు, వాస్తవ సాగు దారులకు పంట ఋణాలపై వడ్డీ భారాన్ని తగ్గించే లక్ష్యంతో వై.ఎస్.ఆర్. సున్న వడ్డీ పంట ఋణాల పథకాన్ని ఖరీఫ్ 2019 నుంచి అమలు చేస్తూ 14.27 లక్షల మంది రైతులకు మన రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిచేకూర్చింది. పారదర్శకత కోసం సామాజిక తనిఖీలో భాగంగా రైతు భరోసా కేంద్రాల వద్ద

లబ్దిదారుల జాబితాను ప్రదర్శించేలా చర్యలు తీసుకుంది. 2019 ఖరీఫ్ సీజన్‌లో రైతులు కట్టాల్సిన ప్రీమియం వాటా రూ. 468 కోట్లు మరియు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన వాటా రూ. 503 కోట్లు మొత్తం రూ. 971 కోట్లను బీమా కంపెనీలకు మన రాష్ట్ర ప్రభుత్వమే పూర్తిగా చెల్లించింది. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతులపై పైసా కూడా ఆర్థిక భారం లేకుండా పూర్తి ఖర్చు ప్రభుత్వమే భరిస్తూ, సాగు చేసి ఈ పంట నమోదు చేసుకున్న ప్రతి ఎకరాన్ని పంటల బీమా పరిధిలో చేర్చి రైతుల తరపున బీమా సొమ్ము ప్రభుత్వమే చెల్లిస్తూ ఉచిత పంటల బీమా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మనదే అవడం మనకు గర్వకారణం. రాష్ట్రంలో ఈ సంవత్సరం పంటలసాగు ఆశాజనకంగా మొదలైనప్పటికీ భారీ వర్షాలు, నివర్ తుఫాన్ సృష్టించిన భీభత్సం వలన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లి వ్యవసాయ రంగం కుదేలు అయిన నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు, నేనున్నాని భరోసా కల్పిస్తూ దాదాపు రూ. 915 కోట్ల పంట నష్ట పరిహారం పెట్టుబడి రాయితీని నెల రోజుల్లోపులోనే అందించి చరిత్ర సృష్టించారు.

ఈ నూతన సంవత్సరంలో కూడా వ్యవసాయ, అనుబంధ రంగాల వివిధ అభివృద్ధి, రైతు సంక్షేమ కార్యక్రమాలపై, నూతన ఒరవడిని సృష్టిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను అమలుపరచనుంది. 2021 మార్చి చివరికల్లా 10,200 ల రైతు భరోసా కేంద్రాలకు నూతన భవనాలను పూర్తి చేయాలని అలాగే రైతులకు ముందస్తు గానే పరీక్షించి ధృవీకరించిన నాణ్యమైన ఉపకరణాలైన విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను పరీక్షించే నిమిత్తం రాష్ట్రంలో ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 147 మరియు జిల్లా స్థాయిలో 13 ప్రయోగశాలలను రూ. 197 కోట్ల ఖర్చుతో శరవేగంగా నిర్మాణం జరుపుకుంటూ మార్చి 2021 నాటికి అందుబాటులోకి తీసుకురావాలని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు ఆదేశించారు. అదేవిధంగా 2020 ఖరీఫ్ పంటలకు సంబంధించిన పంటల బీమా క్లెయిమ్‌ల మొత్తాన్ని ఏప్రియల్ మాసంలోనే చెల్లించడానికి తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం చూస్తే రైతాంగం పట్ల, వ్యవసాయ రంగం పట్ల వారి నిబద్ధత అవగతం అవుతుంది.

రైతులకు గ్రామ స్థాయిలోని ప్రతీ రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేయబడిన కస్టమ్ హైరింగ్ సెంటర్ల సేవలు అందుబాటులోకి వచ్చి సరసమైన ధరలకు యంత్రాలు అద్దెకు ఇవ్వబడతాయి. అలాగే గ్రామాల్లోని రైతు భరోసా కేంద్ర స్థాయిలో మల్టి పర్పస్ ఫెసిలిటీ కేంద్రాలలో గ్రామ గిడ్డంగులు, ఫుడ్ ప్రాసెసింగ్, కోల్డ్ స్టోరేజ్‌లు, కోల్డ్ రూమ్‌లు, డ్రెయింగ్ ఫ్లాట్‌ఫామ్‌లు, బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్‌లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్‌లు, ఆక్వా ఇన్‌ఫ్రా, పశు సంవర్ధక ఇన్‌ఫ్రా, ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌లు, జనతా బజారులు, ఇ-మార్కెటింగ్ తదితర సదుపాయాలు ఉండబోతున్నాయి. వీటితో పాటు ఇంటిగ్రేటెడ్ కాల్‌సెంటర్, డా॥ వై.ఎస్.ఆర్. రైతుభరోసా మాసపత్రిక, డా॥ వై.ఎస్.ఆర్. పొలంబడి, జాతీయ ఆహార భద్రత మిషన్‌కు చెందిన క్షేత్ర ప్రదర్శనలు, ఆర్.బి.కె. ఛానల్ ద్వారా దిగుబడి పెంచి సాగు ఖర్చు తగ్గించే దిశగా నాణ్యమైన పలు సూచనలు, సలహాలు మన రాష్ట్ర రైతాంగానికి మరింతగా అందనున్నాయి. ఈ విధంగా రైతాంగానికి పలు సేవలు అందిస్తూ విశేష కృషి చేస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ. వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారే అసలైన రైతు పక్షపాతి. ఇన్ని విధాల వివిధ సేవలు అందుకుంటున్న మన రైతులకు ఇదే నిజమైన సంక్రాంతి.

# డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా




ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టం జరిగినప్పుడు రైతును ఆర్థికంగా ఆదుకొనుటకు పంటల బీమా పథకం అమలు చేయడం జరుగుచున్నది. ఖరీఫ్ 2019 సీజను నుండి రాష్ట్ర ప్రభుత్వం "డా॥ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా" పథకాన్ని ప్రవేశపెట్టినది. రైతులు ఒక రూపాయి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి బీమా పథకంలో చేరడం జరిగింది. రైతులు వారి పంటలకు బీమా చేసుకొనుటకు చెల్లించవలసిన బీమా ప్రీమియం మరియు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రాయితీ ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించడం జరిగింది.

ఈ సదవకాశాన్ని వినియోగించుకున్న రైతులు, ఖరీఫ్, 2019 సీజన్‌లో కేవలం ఒక రూపాయి రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఉచిత పంటల బీమా పథకంలో పెద్దఎత్తున చేరడం జరిగింది. రైతులు చెల్లించవలసిన ప్రీమియం వాటా రూ.467.87 కోట్ల రూపాయలు మరియ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన ప్రీమియం రాయితీ వాటా రూ.503.36 కోట్ల రూపాయిలు మొత్తం కలిపి రూ. 971.23 కోట్ల రూపాయిలు రాష్ట్ర ప్రభుత్వమే సంబంధిత బీమా కంపెనీలకు చెల్లించడం జరిగింది.

ఈ ఉచిత పంటలబీమా అమలుచేయడం వలన 2019-20 లో అత్యధిక రైతులు నమోదు కాబడ్డారు (గత 3 సంవత్సరాల మొత్తం 60.84 లక్షల మంది కాగా 2019-20 ఒక్క సంవత్సరము 49.81 లక్షల మంది). అలాగే అత్యధిక సాగు విస్తీర్ణం నమోదు సాధ్యపడింది (గత 3 సంవత్సరాలమొత్తం 70.71 లక్షల హెక్టార్లు కాగా 2019-20 ఒక్క సంవత్సరము 45.96 లక్షల హెక్టార్లు).

రైతులకు మరింత ప్రయోజనం చేకూరుటకు ప్రస్తుతం అమలులో వున్న ప్రధాన మంత్రి ఫసల్ బీమా (పి.యం.ఎఫ్.బి.వై.) మరియు పునర్ వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా (RWBCIS) పథకాల ఉత్తర్వులను సవరించి రాష్ట్ర ప్రభుత్వం రబీ 2019-20 నుండి ప్రతి ఎకరాన్ని పంటల బీమా పథకంలోనికి తెచ్చేలా "100 శాతం రాష్ట్ర ప్రభుత్వ పథకంగా" అమలు చేయుటకు ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ పథకంలో చేరుటకు ముందుగా ఆధార్ కలిగివున్న సాగుదారుడి వివరాలు మరియు నోటిఫైడ్ ప్రాంతంలో, నోటిఫై చేసిన వ్యవసాయ మరియు ఉద్యాన పంటలను సాగు చేస్తున్న అందరు సాగుదారులు,గ్రామసచివాలయస్థాయిలోవున్న VAA/VHA / VSA & VRO ద్వారా e-pantaలో పంటలు నమోదు చేయించుకొనవలెను. ఇలా నమోదు చేసుకున్న అందరు రైతులు ఈ బీమా సౌకర్యం ఉచితంగా పొందుటకు అర్హులు. 2019 సీజనుకు సంబందించి9.48 లక్షల మంది రైతులుకు రూ. 1252.18 కోట్ల రూపాయిల బీమా పరిహారాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు 15.12.2020 న విడుదల చేయడం జరిగింది.

ఈ బీమా పథకాన్ని భవిష్యత్తులో మరింత సమర్ధ వంతంగా అమలు చేసే ఉద్దేశ్యంతో ప్రత్యేకంగా "ఆంధ్రప్రదేశ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ" ని ప్రారంభించడానికి ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ కంపెనీ నమోదు ప్రక్రియ ప్రస్తుతం కొనసాగు తున్నది. అందువలన పంటల బీమా పథకం అమలుకు

**జిల్లా వారి వివరాలు :**

| క్ర. సం. | జిల్లా | క్లయిమ్ (రూ.కోట్లలో) | లబ్ధిదారుల సంఖ్య (రైతులు) |
|---|---|---|---|
| 1 | శ్రీకాకుళం | 3.20 | 10005 |
| 2 | విజయనగరం | 2.96 | 3346 |
| 3 | విశాఖపట్నం | 2.12 | 2133 |
| 4 | తూర్పుగోదావరి | 18.31 | 13822 |
| 5 | పశ్చిమ గోదావరి | 3.47 | 3002 |
| 6 | కృష్ణా | 1.95 | 3530 |
| 7 | గుంటూరు | 73.86 | 58955 |
| 8 | ప్రకాశం | 239.92 | 130106 |
| 9 | నెల్లూరు | 41.52 | 18318 |
| 10 | చిత్తూరు | 12.69 | 20368 |
| 11 | వైఎస్ఆర్ కడప | 360.40 | 118291 |
| 12 | కర్నూలు | 129.52 | 113830 |
| 13 | అనంతపురం | 362.25 | 451940 |
| | మొత్తం | 1252.18 | 947646 |

సంబంధించిన పూర్తి బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమే స్వీకరించి, వ్యవసాయ శాఖను నోడల్ డిపార్ట్మెంట్ గా నియమించింది.

**2020-21లో ఎంపిక కాబడిన పంటల వివరములు :**

**దిగుబడి ఆధారముగా :**

**ఖరీఫ్ 20-21 ( 21పంటలు) : వరి, జొన్న, సజ్జలు, రాగి, మొక్క జొన్న, మినుములు, పెసలు, కందులు, వేరుశనగ (నీటి సదుపాయం కలది), వేరుశనగ (వర్షాధారం), పొద్దుతిరుగుడు, ఆముదము, చెరకు (మొక్క), చెరకు (కార్షి), పత్తి (నీటి సదుపాయం కలది), పత్తి (వర్షాధారం), మిరప (నీటి సదుపాయం కలది), మిరప (వర్షాధారం), పసుపు,కొర్రలు మరియు ఉల్లి పంటలు.**

పంట కోత ప్రయోగాల (CCE) ద్వారా వచ్చే దిగుబడి ఆధారముగా పంట నష్టం అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించడం జరుగుతుంది. అంతేకాకుండా అకాల వర్షాలు, తుఫానులు మరియు వడగండ్ల వానల వల్ల జరిగే పంట నష్టాలకు మరియు పంట కోసిన తర్వాత (14 రోజులలోపు) పొలంలో ఆరబెట్టిన పంటకు అనగా పనల మీద గాని లేదా చిన్న చిన్న కట్టలుగా కళ్ళాల్లో ఉన్నప్పుడు పంట నష్టం జరిగినట్లయితే నిర్ధారించిన సమయంలో (72 గంటలలో) రైతువారినష్టాన్నిఅంచనావేసి,నష్ట పరిహారాన్ని రైతు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది.

**వాతావరణ ఆధారిత పంటల బీమా :**

ఈ పథకం లో వాతావరణ అంశాలైన వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి ఉధృతి మరియు గాలిలోని తేమ మొదలగు వాని హెచ్చు తగ్గుల ఆధారంగా అమలుచేయడంజరుగుచున్నది.

ప్రతి జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా, ప్రతిపాదించిన పంటలకు మండలం ఒక బీమా యూనిట్ గా అమలుచేయడం జరుగుచున్నది. ఈ పథకం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ డెవలప్మెంట్ ప్లానింగ్ సొసైటి (APSDPS) వారి వాతావరణ నివేదిక ఆధారంగా అనగా వర్షపాతం, ఉష్ణోగ్రత, గాలి ఉధృతి మరియు గాలిలోని తేమ శాతం మొదలగు వాని హెచ్చు తగ్గుల ప్రకారం పంట నష్టం అంచనా వేయబడును.

**వాతావరణ ఆధారముగా :**

**ఖరీఫ్ 20-21 (9పంటలు)ప్రత్తి (వర్షాధారం), అరటి, పసుపు, ఎర్ర మిరప (వర్షాధారం), దానిమ్మ, వేరుశెనగ, టమాటా, బత్తాయి మరియు ద్రాక్ష.**

రైతుల సందేహాలను, సమస్యలను పరిష్కరించడానికి "వైఎస్ఆర్ ఆర్.బి.కె." ఇంటిగ్రేటెడ్ కాల్ సెంటర్" ఏర్పాటు చేయడం జరిగింది. రైతులు ఉచితంగా ఫోను నెం. 155251 ద్వారా తమ సందేహాలని నివృత్తి చేసుకొనవచ్చును. మరో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుడుతూ, ప్రస్తుత ఖరీఫ్ 2020 సీజనుకు సంబంధించి వివిధ జిల్లాలో నోటిఫై చేసిన పంటలకు సంబంధించిన పంట కోత ప్రయోగాలు జనవరిలో పూర్తి అయిన వెంటనే ఫిబ్రవరి నెలలో ప్రణాళిక శాఖ నుండి నివేదికలు తీసుకొని మార్చి/ ఏప్రియల్ నెలలో బీమా పరిహారం నేరుగా ఆధార్ నెంబర్తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు చెల్లింపబడుతుందని గౌరవ ముఖ్య మంత్రి గారు ప్రకటించారు.

ఈ పథకం మొత్తం అమలుకు వ్యవసాయశాఖ నోడల్ ఏజెన్సీ గా వ్యవహరిస్తూ పూర్తి బాధ్యత వహించుచున్నది.





# “డా. వైఎస్ఆర్ రైతు భరోసా - పి.ఎం. కిసాన్” పథకం 3వ విడత లబ్ధి




డిసెంబర్ 29, 2020న మన రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం రైతులకు సంక్రాతి పండగను ముందుగానే తీసుకొని వచ్చింది. చెప్పిన దానికంటే ముందే అర్హులైన భూ యజమానులు, హక్కు పత్రాలు కలిగిన అటవీ భూమి సాగుదారులు మరియు అర్హత గల భూమి లేని బి.సి, ఎస్.సి, ఎస్.టి & మైనారిటీ వాస్తవ సాగుదారుల కుటుంబాలకు ప్రభుత్వం వరుసగా అందిస్తున్న రెండవ సంవత్సర మూడవ విడత నగదు జమ.

రైతులకు సాగు సమయంలో ఎదురయ్యే ఆర్థిక సమస్యలలో అండగా ఉండడానికి మరియు వారు తగిన సమయంలో నాణ్యమైన ఉత్పాదకాలు మరియు సేవలను పొందడానికి తద్వారా పంటల ఉత్పాదకతను పెంచాలన్న దృక్పదంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము రైతులకు ఆర్థిక చేయూత అందించడానికి అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే వైస్సార్ రైతు భరోసా - పి.ఎం. కిసాన్ పథకాన్ని గత ఏడాది దసరా రోజున ప్రారంభించడం జరిగినది. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి రూ . 13,500/- లను అందించింది.

రైతు భరోసా ద్వారా ఏటా రూ.12,500/- వంతున నాలుగేళ్లలో రూ.50వేలు ప్రతి రైతు కుటుంబానికి అందిస్తామని ప్రభుత్వం భరోసా ఇచ్చింది . కానీ చెప్పినదానికంటే మిన్నగా, ఏటా రూ.13,500/- చొప్పున, అయిదేళ్లలో అక్షరాలా రూ.67,500/- అర్హులైన ప్రతి రైతు కుటుంబానికీ రైతు భరోసాను అందించే ప్రక్రియ చేపట్టింది. ప్రతి రైతు కుటుంబానికి అయిదేళ్ళలో రూ.17,500/- రైతు భరోసా రూపంలో అధికంగా ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రాష్ట్రంలోని 46.69 లక్షల రైతు కుటుంబాలకు 2019-20లో రూ.6,173 కోట్లు ఆర్థిక సహాయంగా అందించింది. రైతుకు అండగా నిలబడటంలో దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు.

2020-21 సంవత్సరానికి సంబంధించి రైతాంగం ఎదురుకుంటున్న విపత్కర పరిస్థితులలో వారిని ఆదుకోనే టందుకు వైస్సార్ రైతు భరోసా -పి . ఎమ్ కిసాన్ కి సంబంధించి ఏప్రిల్ మొదటి వారంలోనే రూ 985 కోట్లు మరియు ఖరీఫ్ పంటకాల ప్రారంభానికి ముందే మే నెలలో రూ 2728 కోట్లు 49 లక్షల మంది భూ యజమాని కుటుంబాలకు మరియు 41000 ల పైబడి ధ్రువీకరించిన అటవీ భూమి సాగుదారులకు మొదటి విడతగా ఆర్థిక సహాయం అందించడం జరిగినది. ఈ సంవత్సరానికి సంబంధించి రెండవ విడత నిధుల విడుదలలో భాగంగా రూ 980 కోట్లు సహాయాన్ని ఆగష్టు మొదటి వారంలోనే అందించి, వీరికి రబీ పంటకాల ప్రారంభంలో ఇచ్చే విధంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం అక్టోబరు 15, 2020 తేదీన రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ .1115 కోట్ల రూపాయలు అందించడం జరిగినది.

ఈ సంవత్సరానికి సంబంధించి ధాన్యం ఇంటికి చేరేవేళ రైతుల పండుగ సంక్రాంతి సందర్భంగా మూడో విడతగా ఇవ్వవలసిన నిధులను, ముందుగానే డిసెంబర్ 29, 2020 తేదీన 51.59 లక్షల కుటుంబాలకు రూ.1120 కోట్ల రూపాయలు అందించడం జరిగినది. ఈ విడత సహాయం పొందుతున్న వారిలో అర్హత కలిగి పథక లబ్ధి పొందని లక్ష పై చిలుకు రైతు కుటుంబాలు కూడా ఉన్నాయి. 2019-20 మరియు 2020-21 కి సంబంధించి వై యస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం క్రింద 13,101 కోట్ల రూపాయలను ఇప్పటివరకు రైతు కుటుంబాలకు అందించడం జరిగింది. ఈ పథకంపై ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నెంబర్ 155251కు ఫోన్ చేసి రైతన్నలు తమ సమస్యలు తెలియజేస్తే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కార చర్యలు తీసుకుంటుంది.





# పెట్టుబడి రాయితీ




రైతు సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్న మన రాష్ట్ర ప్రభుత్వం నవంబరులో వచ్చిన 'నివర్' తుఫాను వల్ల పంటలు దెబ్బతిని, అర్హులైన రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ)ని ఇదే సీజన్‌లో అందించి దేశ చరిత్రలో ఘనతను సాధించింది.

### భారీ నష్టం మిగిల్చిన "నివర్" :

రాష్ట్రంలో 2020, నవంబరు నెల చివరి వారంలో వచ్చిన 'నివర్' తుఫాన్ వలన ఎడతెరపిలేని వర్షాలు కురవడం, పెన్నా, బహుదా వంటి నదులు ఉధృతంగా ప్రవహించడం, వాగులు, వంకలు ఉప్పొంగడంతో లక్షలాది ఎకరాల్లో కోత దశలో ఉన్న వరి పొలాల్లోనే కుళ్ళిపోయింది. అరటి, బొప్పాయి తోటలు తీవ్రంగా దెబ్బతినగా, టమాటా, వంగ, మిరపతోటలు కుళ్ళిపోయాయి. ఆగష్టు, సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో కురిసిన కుండపోత వర్షాలు, వరదలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు అక్కడక్కడా మిగిలి ఉన్న పంటలకు 'నివర్' నాశనం చేసింది. నివర్ తుఫాను మధ్య కోస్తా జిల్లాలపైనే అధిక ప్రభావం చూపింది. రాష్ట్ర వ్యాప్తంగా 12.01 లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లగా అందులో అత్యధికంగా 10.35 లక్షల ఎకరాల్లో వరి పంట ఉండటం గమనించదగ్గ విషయం. వ్యవసాయ పంట నష్టం రూ. 2,831.68 కోట్లు కాగా వరి నష్టమే రూ. 2,194.17 కోట్లు అంతేగాక 62,084.3 ఎకరాల్లో మిరప, కూరగాయలు, అరటి, బొప్పాయి, పసుపు తదితర ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా 7.71 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఉద్యాన పంటల ఉత్పత్తులకు నష్టం జరుగగా, వీటి విలువ రూ. 335.46 కోట్లు మొత్తం మీద 'నివర్' తుఫాన్ వల్ల 12,99,125 టన్నుల మేర వ్యవసాయోత్పత్తులకు నష్టం వాటిల్లినట్లు, ఆ మేరకు దిగుబడిపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపినట్లు ప్రాథమిక అంచనా.

### రైతులకు నెలరోజుల్లోపే పెట్టుబడి రాయితీ :

రైతులకు ఇంత భారీ నష్టం వాటిల్లిన నేపథ్యంలో దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా త్వరితగతిన ఆదుకునేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంది. నవంబరు, 2020 నెలాఖరులో 12.01 లక్షల ఎకరాలలో పంట నష్టం జరగ్గా 29 డిసెంబరు, 2020 నే అనగా ఒక నెల రోజుల రికార్డు సమయంలోనే అన్నదాతలకు పెట్టుబడి రాయితీని అర్హులైన 8.34 లక్షల రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 646 కోట్లను జమ చేసింది. అంతకముందు 2020 ఖరీఫ్‌లో జూన్ నుంచి సెప్టెంబరు వరకు కురిసిన భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన 1.66 లక్షల మంది రైతులకు రూ. 135.73 కోట్ల పెట్టుబడి రాయితీని అక్టోబరు 27 న రైతుల ఖాతాల్లో మన రాష్ట్ర ప్రభుత్వం జమ చేసింది. అదేవిధంగా అక్టోబరులో సంభవించిన భారీ వర్షాలు, వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు దేశంలో ఎక్కడాలేని విధంగా నెల రోజుల్లోనే రూ. 132 కోట్లు పెట్టుబడి రాయితీని చెల్లించింది. నివర్ భాదితులకు పెట్టుబడి రాయితీని ఇవ్వడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుకు 80 శాతం సబ్సిడీతో విత్తనాలు కూడా సరఫరా చేసింది. ఇప్పడికే 35,700 క్వింటాళ్ల వరి, శనగ, వేరుశనగ విత్తనాలను పంపిణీ చేసింది. వీటితో పాటుగా తడిసిన, రంగు మారిన, మొలకలు వచ్చిన ధాన్యాన్ని సైతం నిబంధనలు సడలించి మరీ కొనుగోళ్ళు చేపట్టింది. పెట్టుబడి రాయితీకి బాధిత రైతుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేసి ఏమాత్రం అక్రమాలకు ఆస్కారం లేకుండా చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చి పారదర్శకతకు పెద్దపీట వేసింది.

# పెట్టుబడి రాయితీపై రైతుల స్పందన

మన రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ 2020 కాలంలో జూన్ నుంచి సెప్టెంబరు మరియు అక్టోబరు నెలల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులతో పాటు, నవంబరు నెల చివరి వారంలో సంభవించిన నివర్ తుఫాన్ బాధిత రైతులకు కూడా పెట్టుబడి రాయితీని రికార్డు సమయంలోనే అందించి అన్నదాతలను ఆదుకుంది. ఈ సహాయంపై రైతులు తమ స్పందనను ఈ క్రింది విధంగా తెలియజేస్తున్నారు.



నా పేరు కాలిబోయిన సుబ్బారావు. మాది తూర్పు గోదావరి జిల్లా, తొండంగి మండలం, ఎ.వి. నగరం గ్రామం. నేను 1.90 ఎకరంలో వేసిన వరి పంట నివర్ తుఫాన్ వల్ల పూర్తిగా నాశనం అయినది. పంట నష్టపోయిన నెల రోజుల వ్యవధిలోనే ప్రభుత్వం మంజూరు చేసిన నష్ట పరిహారం పొందిన వారిలో నేను ఒక రైతుని. నాకు రూ. 5,500/- నష్ట పరిహారం అందింది. గతంలో ఎప్పుడూ కూడా రైతులకు ఇంత తొందరగా నష్ట పరిహారం అందలేదు. ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ.. మీ అభ్యుదయ రైతు కాలిబోయిన సుబ్బారావు.

నా పేరు కె. జగదీశ్వర్ రెడ్డి, మాది వై.ఎస్.ఆర్. కడప జిల్లా, కె. సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామం. నేను ఖరీఫ్ 2020 లో 3.00 ఎకరములలో వరి పంటను సాగు చేయగా నివార్ తుఫాన్‌తో పంట మొత్తం తుడిచి పెట్టుకుపోయింది. గత ప్రభుత్వంలో ఎన్నడూ మాకు నష్టపరిహారం అందేదికాదు. నష్ట పరిహారం కోసం సంవత్సరాల తరబడి ఎదురు చూసేవాళ్ళం. కానీ, మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పంట నష్టం జరిగిన నెలలోపే 3.00 ఎకరాలకు గాను 18,000/- రూపాయిలు అందించి, 80% సబ్సీడీతో విత్తనాలు పంపిణీ చేసి మమ్మల్ని ఆదుకున్నారు. అంతేకాకుండా దెబ్బతిన్న ధాన్యాన్ని స్వగ్రామంలోనే ఆర్.బి.కే. ల ద్వారా కొనుగోలు చేసినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి జీవితాంతం రుణ పడి ఉంటాను.





నా పేరు కోన రామకృష్ణ, మాది కృష్ణా జిల్లా, గూడూరు మండలం, తరకటూరు గ్రామం. నేను 2.72 ఎకరాల పొలంలో వేసిన సార్వా వరి పంట ఇంకా 2 లేదా 3 రోజుల్లో కోతకు వస్తుందనగా కురిసిన నివర్ తుఫాన్ వర్షాలకు పూర్తిగా నీట మునిగి కుళ్ళి పాడైపోయింది. నేనెంతో నిరాశ చెందగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు పంట నష్టం జరిగిన నెల రోజులలోపే నా బ్యాంకు అకౌంటెలో 2.00 ఎకరాలకు రూ. 12,000/- పంట నష్ట పరిహారం జమ చేసినందులకు ఎంతో సంతోషంగా ఉంది. రైతులకు ఇంతగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదములు.

నా పేరు తర్రా గోపాలరావు. మాది విశాఖపట్నం జిల్లా, అచ్యుతాపురం మండలం, చీమలాపల్లి గ్రామం. నవంబరు నెలలో సంభవించిన నివర్ తుఫాన్ వల్ల వరి గింజ పాలు పోసుకుని గట్టి పడే సమయంలో చేను మొత్తం దెబ్బతిని నష్టపోయింది. అదేసమయంలో ఈ ప్రభుత్వం నెల తిరగకముందే మాకు సమయానికి పెట్టుబడి సాయం డిసెంబరు లోనే అందింది. కావున ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి మా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.





నా పేరు వేచలపు అప్పారావు. మాది విజయనగరం జిల్లా, లక్కవరపు కోట మండలం, ఖసాపేట గ్రామం, నేను 2020 న ఖరీఫ్‌లో 1.21 ఎకరాల్లో వరి సాగు చేశాను. కాని నివార్ తుఫాను నా పంటను తీవ్రంగా నష్టపరిచింది. కాని మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు నష్టపరిహారం క్రింద నాకు 7287/- రూ. నా ఖాతాలో జమచేశారు. గత 30 సంవత్సరాలలో ఇంత వరకు ఏ ప్రభుత్వం కూడా నష్టపరిహారం ఇంత త్వరగా చెల్లించిన దాఖలాలు లేవు. మా రైతాంగాన్ని ఆదుకొంటున్న మా ప్రియతమ ముఖ్యమంత్రి గారికి నా కృతజ్ఞతలు.



నా పేరు చెన్నుబోయిన లక్ష్మీ కాంతమ్మ. మాది నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం, తూర్పు యర్రబల్లి గ్రామం. నాకున్న 5 ఎకరాల పొలంలో జి.బి.జి. 104 అనే మినుము రకాన్ని సెప్టెంబరు నెలలో సాగుచేశాను. నివార్ తుఫాన్ వలన మొలకలు రావడం వలన పంట నష్ట పరిహారము క్రింద 4.5 ఎకరములకు సంభందించి నాకు 18,000/- రూపాయలు నా అకౌంట్‌లో జమచేశారు. కావున మా అందరి తరుపున మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదములు.

నా పేరు రామాయణం మధు. మాది కర్నూలు జిల్లా, గోస్పాడు మండలం, దేబగుంట్ల గ్రామం. నేను 1.45 ఎకరములో మినుమును సాగుచేశాను. నివార్ తుఫాన్ కారణంగా కోత దశలో ఉన్న నా మినుము పంట పూర్తిగా దెబ్బతిన్నది. పంట నష్టం జరిగిన నెలలోపే నా బ్యాంకు అకౌంట్‌లో రూ. 5,800/-జమ అయ్యాయి. కావున మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి మా కృతజ్ఞతలు.





8. నా పేరు కర్రె నాగమణి. మాది గుంటూరు జిల్లా, దుగ్గిరాల మండలం, తుమ్మపూడి గ్రామం. నివార్ తుఫాన్ కారణంగా నాకున్న రెండున్నర ఎకరాలు వరి పంటకు తీవ్ర నష్టం జరిగింది. నవంబర్ నెలలో పంట నష్టం జరిగితే డిసెంబర్ నెలలోనే పంట నష్టం రైతులకు అందేలాగా మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు చర్యలు తీసుకున్నారు. ఎకరానికి రూ. 6000/- చొప్పున రెండున్నర ఎకరాలకు గాను రూ. 15,000/- నా ఖాతాలో జమ అయినవి. అందుకోసం మన ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదములు.

నా పేరు ఇ. భువనేశ్వర్ రెడ్డి, మాది చిత్తూరు జిల్లా, యందమూరి మండలం, కోణాపల్లె గ్రామం. నేను ఖరీఫ్ 2020 లో వరి 1.20 సెంట్లు విస్తీర్ణంలో సాగు చేయగా, ఇంతలో నివార్ తుఫాన్ వచ్చి తీవ్ర నష్టం కలిగించింది. ఇంతలో మన ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు నష్ట పరిహారం చెల్లిస్తున్నారు. దాని వల్ల నా బ్యాంకు అకౌంట్‌లో 7200/- జమ అయినవి. కావున మన ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక ధన్యవాదయులు.





నా పేరు మంతెన రామకృష్ణంరాజు. మాది పశ్చిమ గోదావరి జిల్లా, పాలకోడేరు మండలం, గరగపర్రు గ్రామం. నాకున్న 2 ఎకరాల పొలంలో వరి సాగు చేయగా పంట కంకి మరియు కోత దశలో ఉండగా నివార్ తుఫాన్ రావడం వలన పంట పూర్తిగా దెబ్బతిని చాలా నష్టపోయాను. ఇంతలో మన ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు నాకు రూ. 12,000/- ను నా బ్యాంకు ఖాతాలో నెల రోజులలోపే వేయించారు. మా జిల్లాలో నాకే కాక 45,105 మంది రైతులకు 33 కోట్ల రూపాయలు ఇచ్చి ఆదుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎంతో ఋణపడి ఉన్నాం.

నా పేరు మేక శివయ్య. మాది ప్రకాశం జిల్లా, పర్చూరు మండలం, చెరుకూరు గ్రామం. నాకున్న 4 ఎకరాల పొలంలో నేను వేసిన ప్రత్తి మిరప పైర్లు నివర్ తుఫాన్ వలన పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ సమయంలో రూ. 12,000/- పెట్టుబడి రాయితీ నెల రోజులలోనే అందించిన మన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారికి ధన్యవాదములు.



# ఆర్.బి.కే. లలో డిజిటల్ పేమెంట్లు




భారతదేశంలో మొట్టమొదటి సారిగా గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలు, కొనుగోళ్ళు సులభతరం చేయడం కోసం అత్యాధునిక యూనిఫైడ్ పేమెంట్స్ ఇన్‌టర్‌ఫేస్ డిజిటల్ పేమెంట్స్ (యుపిఐ) సౌకర్యం ఇప్పుడు ఆర్.బి.కె. లలో ప్రతీ రైతుకి అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది. ఈ విధానం వలన సమయం ఆధా అవ్వడంతో పాటు రైతే తన చరవాణి ద్వారా నగదును క్షణాల్లో వ్యవసాయ ఉత్పాదకాల కొనుగోళ్ళు, అమ్మకాలకు నోడల్ ఏజన్సీలైన ఏపిమార్క్‌ఫెడ్, ఏపిఅగ్రోస్ వంటి సంస్థల ఖాతాలకు బదిలీ చెయ్యవచ్చు. తద్వారా రైతుకు నేరుగా చెల్లింపులు విజయవంతం అయినట్లుగా సంక్షిప్త సందేశాన్ని పొందవచ్చు. యుపిఐ బ్యాంకు ఖాతా యొక్క నెట్ బ్యాంకింగ్, ఐ.ఎఫ్.ఎస్. కోడ్, వ్యాలెట్ వివరములు లేదా ఏ.టి.యం. కార్డు వివరాలు నమోదు చెయ్యకుండానే ఆఫ్ లైన్ మరియు ఆన్ లైన్‌లో అవసరాలకు నగదు బదిలీ మరియు చెల్లింపులు ఈ వ్యవస్థ ద్వారా చేయవచ్చు. ఈ చెల్లింపులను భీమ్, గూగుల్ పే, పేటియం, ఫోన్ పే మరియు ఇతర యాప్స్ ద్వారా చేయవచ్చు.

**యు.పి.ఐ. (U.P.I) వలన లాభాలు :**

1. స్కానింగ్ చేయడం తేలిక, అన్ని రకముల చెల్లింపులు సురక్షితం మరియు భద్రం.
2. కాగిత రహిత నగదు రహిత లావాదేవీలు, తద్వారా "డిజిటల్ ఆంధ్రా" దిశగా పయనం.
3. అన్ని రకముల చెల్లింపులను మరియు మదింపును కేవలం ఒకే ఒక్క "యాప్" ద్వారా స్వీకరించుట.
4. ఎటువంటి మధ్య వర్తిత్వం లేకుండా ఒక బ్యాంకు ఖాతా నుండి మరియొక బ్యాంకు ఖాతాకు నగదు బదిలీ చేయడానికి మరియు పొందడానికి ఉపకరిస్తుంది.
5. ఏవిధమైన రుసుములు లేకుండా బ్యాంకు ఖాతా నుండి అపరిమిత నగదు బదిలీ.

**రైతు భరోసా కేంద్రాలలో (U.P.I) డిజిటల్ పేమెంట్స్ విధానములో వివిధ దశలు :**

**మొదటి దశ** – ఆర్.బి.కే. యాప్ లో రైతుకు కావలసిన వ్యవసాయ ఉత్పాదకాలు ఎంపిక

**రెండవ దశ** – కొనుగోలు విధానాల్లో U.P.I.Q.R కోడ్ పేమెంట్ విధానము ఎంపిక

**మూడవ దశ** – ప్రతీ ఆర్డర్‌కు గాను ఒక డైనమిక్ U.P.I.Q.R కోడ్ జనరేట్ చేయబడును.

**నాల్గవ దశ** – స్క్రీన్‌పై చూపబడిన డైనమిక్ U.P.I.Q.R కోడ్‌ని మీ దగ్గర ఉన్న పేమెంట్ యాప్స్ తో స్కానింగ్ చేసి పేమెంట్ పూర్తిచేయుట.

ఉదాహరణ – "భీమ్ (BHIM)" గూగుల్ – పే (GOOGLE PAY), పేటియం (PAYTM), ఫోన్ పే (PHONE PE) మరియు ఇతర యాప్స్.

**ఐదో దశ** – రైతు పేమెంట్‌ను విజయవంతముగా పూర్తి చేయబడుట.

**ఆరవ దశ** – రైతు ఆర్డర్ వివరాలు, ఆర్.బి.కే. యాప్ నందు నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్‌కు పంపబడుట.

U.P.I. సులభం – వేగం – భద్రం, కావున రైతు సోదరులారా.

U.P.I. ని ఉపయోగించండి సమయాన్ని ఆదా చేసుకోండి.

మొత్తం మీద ఇదేమంత కష్టమయినది కాదు. కొంతమంది రైతులకు ఈ డిజిటల్ చెల్లింపుల విషయంలో ఇబ్బందులు ఏమైనా ఎదురైతే స్థానిక గ్రామ వ్యవసాయ సహాయకులు లేదా గ్రామ వాలంటీరు సహకారం కోరవచ్చు. వీరు డిజిటల్ పేమెంట్‌లకు సహకారం అందించేందుకు అందుబాటులో ఉంటారు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఆర్.బి.కె.లలో బస్తాకు గరిష్ట చిల్లర ధరపై యూరియాపై 2 రూపాయలు, ఇతర ఎరువులపై రూ. 10 వరకు తగ్గించి ఎరువులను సరఫరా చేయడం జరుగుతుంది.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



# యుద్ధ ప్రాతిపదికన ఆర్.బి.కేలకు నూతన భవనాలు



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి నాణ్యమైన, ధృవీకరించబడిన వ్యవసాయ సంబంధిత ఉత్పాదకాలను గ్రామ స్థాయిలోనే అందించి, వ్యవసాయ, అనుబంధ రంగాల సాంకేతిక విజ్ఞానం మీద అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో 2020 మే లో 10,641 డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలను గ్రామ స్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ కేంద్రాలు ప్రభుత్వ మరియు అద్దె భవనాలలో తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. విత్తనం నుండి పంటల విక్రయం దాకా అన్నదాతలకు అన్ని రకాలుగా అండగా నిలిచి అమిత ఆదరణ పొందుతున్న రైతు భరోసా కేంద్రాలు గ్రామ వికాసానికి పూర్తి స్థాయిలో దోహదం చేసేలా సిద్ధమవుతున్నాయి. ఈ నేపధ్యంలో రైతులకే కాకుండా గ్రామం అంతటికి అన్ని రకాలుగా భరోసా ఇచ్చేలా వీటిని తీర్చిదిద్దేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

భవిష్యత్తులో ప్రతీ రైతు భరోసా కేంద్రం (ఆర్.బి.కె.) ద్వారా లభ్యమయ్యే సేవలను బలోపేతం చేయడానికి, శాస్వత భవనాలను ఏర్పరచాలని భావించి మన రాష్ట్ర ప్రభుత్వం రూ. 2281.8 కోట్ల నిధులను మంజూరు చేసి వీటిని నిర్మించే బాధ్యతను పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖకు అప్పగించింది.



వ్యవసాయ శాఖ, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖల అనుసంధానంతో మరియు జిల్లా కలెక్టర్ల సహకారంతో రైతు భరోసా కేంద్రాల శాస్వత భవనాల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన ప్రారంభించడమయినది. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి గారు, మార్చి 31, 2021 కల్లా ఈ ఆర్.బి.కె. నూతన భవనాలను పూర్తి చెయ్యాలని ఆదేశించి ప్రతి నెల కలెక్టర్ల సమావేశాల్లో సమీక్షిస్తున్నారు.

**భవనాల నిర్మాణ సంక్షిప్త వివరాలు :**

1. మంజూరు అయిన భవనాలు : 10,399
2. నిర్మాణం ప్రారంభమైన భవనాలు : 9,093
3. పునాది దశలో ఉన్న భవనాలు : 7,582
4. పిల్లర్ మరియు స్లాబ్ దశలో ఉన్న భవనాలు : 1,469
5. విద్యుత్ మరియు నీటి సదుపాయం అందించే దశలో ఉన్న భవనాలు : 19



6. భవన నిర్మాణాలు పూర్తి అయినవి : 23

ఈ భవన నిర్మాణాలను మార్చి 2021 కల్లా పూర్తి చెయ్యాలనే దృఢసంకల్పంతో వ్యవసాయ కమీషనర్ శ్రీ హెచ్. అరుణ్ కుమార్ గారు, జిల్లాలను సందర్శించి మండల స్థాయి అధికారి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు చర్చా కార్యక్రమాలను నిర్వహించి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి అధికారులతో ఎప్పటికప్పుడు కలిసి త్వరితగతిన భవన నిర్మాణాలను పూర్తి చేయాలని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# జగనన్న జీవ క్రాంతి పథకం

## "ఇల్లాలు బాగుంటేనే ఇల్లు బాగుంటుంది - రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది."




**పథక ఉద్దేశ్యము:** మన రాష్ట్రంలో వ్యవసాయం తరువాత పశుపాలన అత్యధికులకు ఉపాధి కల్పిస్తూ అదనపు ఆదాయ వనరుగా పరిడవిల్లుతుంది మరియు కరువు కాటకాల సమయములో రైతులకు పశుపాలన మీద వచ్చే ఆదాయమే ఆదుకుంటుందనే విషయాన్ని గమనించి మహిళాభ్యున్నతికి కార్యదీక్ష పూని అక్క,చెల్లెమ్మలు తక్కువ శ్రమతో, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా నిలదొక్కుకొని జీవన స్థాయిని, ప్రమాణాలను పెంచుకోవాలనే సంకల్పంతో వై.యస్.ఆర్ చేయూత – జగనన్న జీవక్రాంతి పథకాలకు శ్రీకారం చుట్టి 45–60 ఏళ్ళ వయస్సు లోపు ఉన్న బి.సి, యస్.సి, యస్.టి మరియు మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు రూ.1868.63 కోట్ల వ్యయంతో 2.49 లక్షల గొర్రెల / మేక పిల్లల యూనిట్ల పంపిణీ పథకాన్ని రూపొందించడం జరిగింది. ఈ పథకం ద్వారా నిరుపేద మహిళలకు వ్యాపార మార్గాలు చూపించి సుస్థిర ఆదాయాన్ని కల్పించడం ద్వారా వారి గ్రామములోనే జీవనోపాధి పొందదానికి ప్రభుత్వ ఆర్థిక సహాయముతో పాటు బ్యాంకు ఋణ సదుపాయము కూడా కల్పిస్తున్నారు. ఈ ఋణంలో అసలు మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించే ఏర్పాట్లు చేస్తూ, గొర్రెల/మేకల యూనిట్లను పంపిణీ చేసి వారికి చేయూత ఇవ్వాలని నిర్ణయించడమైనది.

**పథక అమలు విధానం – శిక్షణ:** వై.యస్.ఆర్ చేయూత ద్వారా ఎంపికై గొర్రెలు / మేకల పెంపకంపై ఆసక్తి కలిగిన మహిళా లబ్ధిదారులకు కొనుగోలుకు ముందే మేలు రకమైన జాతి, యూనిట్ సైజు, యూనిట్ ఖరీదు, ఎంపిక చేసుకొనే విధానము, కొనుగోలు చేసే ప్రాంతం, రవాణా, భీమా సౌకర్యం మొదలగు అంశాలపై శిక్షణ అందించడం జరుగుతుంది. ఈ క్రమంలో కర్నూలు జిల్లాలో 25,000 గొర్రెల మరియు మేకల పెంపకం దారులు మరియు అనంతపురం జిల్లాలో 75,000 పైచిలుకు గొర్రెల మరియు మేకల పెంపకం దారులు జీవనోపాధి పొందటం వలన మరియు ఈ జిల్లాలు కరువు పీడిత ప్రాంతాలు కావడంవలన రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం కాబట్టి వీరికి గొర్రెల/ మేకల పెంపకం నూతన యాజమాన్యం పట్ల అవగాహన కల్పించి వారి ఆదాయం మెరుగు పరుచుటకు ఈ ప్రభుత్వం కడప జిల్లాలోని రాజంపేట మండలంలో ఆకెపాడు గొర్రెల ఉత్పత్తి కేంద్రాన్ని అనుసందానం చేసి కర్నూలు జిల్లాలో డోన్ మండలంలోని పిపుల్లీ గ్రామంలో రూ.5 కోట్ల ఖర్చుతో మరియు అనంతపురం జిల్లాలో పెనుకొండలో గొర్రెల కేంద్రాన్ని రూ.2.5 కోట్లతో ఆధునీకరించి గొర్రెల, మేకల శిక్షణా కేంద్రాలు మంజూరు చేయటం జరిగింది.

**యూనిట్ వివరములు:** ఒక్కొక్క యూనిట్ లో 14 (తల్లి నుండి వేరు చేసిన 5-6 నెలల వయసు గల) గొర్రెలు/మేకల పిల్లలు మరియు ఒక యవ్వనపు పొట్టేలు/ మేకపోతు (14ం1) ఉంటాయి. ఈ యూనిట్ ఖరీదును రవాణా మరియు భీమా ఖర్చు కలుపుకొని రూ.75,000/- నిర్ణయించడం జరిగింది. లబ్దిదారులు గొర్రెలలో నెల్లూర్ బ్రౌన్, జోడిపి, మాచర్ల బ్రౌన్ మరియు విజయనగరం జాతులు, మేకలలో బ్లాక్ బెంగాల్ లేదా స్థానిక జాతులలో నచ్చిన జీవాన్ని, నచ్చిన ప్రాంతం అంటే సొంత జిల్లా లేదా ఇతర జిల్లాల నుండి కొనుగోలు కమిటీ సిఫారసుల మేరకు కొనుగోలు చేసుకొనే అవకాశం కలదు. ఒక్కొక్క లబ్దిదారునికి ఒక యూనిట్ మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుంది.

**కనుగోలు ప్రక్రియ పారదర్శకం:** ఈ యూనిట్ల కొనుగోలు మరియు పంపిణీ ప్రక్రియలో ఎటువంటి అవినీతికి, అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా చేపట్టేందుకు రూపొందించిన నిర్దిష్టమైన విధివిధానాల ప్రకారం సెర్ఫ్ ఆప్షన్ ఇచ్చిన అక్క చెల్లెమ్మలు, ఇద్దరు పశువైద్యులు, సెర్ఫ్ ప్రతినిధి, బ్యాంకు ప్రతినిధి, సంబంధిత లబ్దిదారునితో కూడిన 5 మంది సభ్యుల కమిటీ నిర్ధారించిన ధరకు స్థానిక రైతు భరోసా కేంద్రం లేదా సంత వద్దకు వెళ్లి పశువులను తనిఖీ చేసిన తరువాత లబ్దిదారుని ఆసక్తి ప్రకారమే ఎంపికకు ప్రాధాన్యం ఇచ్చి కొనుగోలు చేయుటం జరుగుతుంది. కమిటీ విధివిధానాలను అనుసరించి నిర్ణయించిన ధరకు పశువులను అమ్మటానికి విక్రయదారుల నుంచి అంగీకార పత్రము స్వీకరించి విక్రయదారుని చెల్లింపులు పూర్తి అయిన తరువాత కొనుగోలు చేసిన జీవాలకు గుర్తుంపు కొరకు చెవిపోగులు చేసి 3 సంవత్సరాల వరకు భీమా సౌకర్యం అందించడం జరుగుతుంది.

**మూడు విడతలుగా అమలు:** ఈ పథకాన్ని మొత్తం మూడు విడతలుగా అమలు చేస్తారు. మొదటి విడతలో 2021 మార్చి వరకు 20,000 యూనిట్లు, రెండవ విడతలో 2021 ఏప్రిల్ నుండి ఆగష్టు వరకు 1,30,000 యూనిట్లు, మూడవ విడతలో 2021 సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 99,000 యూనిట్లు కొనుగోలు చేసి పంపిణీ చేయడం జరుగుతుంది.

**రైతుభరోసా కేంద్రాలతో అనుసంధానం:** ఈ పథకం ద్వారా కొనుగోలు చేసిన జీవాలకు స్థానిక రైతు భరోసా కేంద్రాల వద్ద అధిక పోషక విలువలు గల సమతుల్య దాణా, ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వడం, లబ్దిదారునికి ఉన్న నీటి సౌకర్యము గల భూలభ్యతను బట్టి ఉపాది హామీ పథకం, కిసాన్ క్రెడిట్ కార్డు, పశుసంవర్ధక శాఖ ద్వారా పశుగ్రాసాన్ని పెంచుకోవడానికి మద్దతు ఇవ్వడం జరుగుతుంది మరియు పశు విజ్ఞాన బడి ద్వారా యాజమాన్య పద్దతులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

**మార్కెటింగ్ సదుపాయం:** ఇంతే కాకుండా అక్కచెల్లెమ్మలు పెంచిన గొర్రెలు / మేకలను అమ్ముకోవడానికి మార్కెటింగ్ సౌకర్యాలను పెంచి తద్వారా మంచి లాభాలను పొందే విధముగా మన రాష్ట్ర ప్రభుత్వం "అల్లానా ఫుడ్స్" సంస్థ అవగాహనా ఒప్పందము కుదుర్చుకోవడం జరిగింది. ఈ క్రమంలో తూర్పు గోదావరి జిల్లాలో ఈ సంస్థ యొక్క కేంద్రం ప్రారంభించి, కర్నూలు, విజయనగరం మరియు శ్రీకాకుళం జిల్లాలలో మరిన్ని శాఖలను విస్తరించాలనే యోచనలో ఉంది.

ఈ పథకము ద్వారా కొనుగోలు చేసిన ఒక్కొక్క యూనిట్ కు 3 సంవత్సరములలో ఒక్కొక్క కుటుంబానికి రూ.1,28,848/- ఆదాయం సమకూరుతుందని అంచనా.

**ఈ పథకం వలన ఉపయోగాలు:** జీవాల పెంపకం భూమి లేని నిరుపేద మహిళలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామీణ ఆర్దికాభివృద్ధి దోహదపడుతుంది. జీవాల మాంసానికి ఎలాంటి అవరోధాలు లేకుండా అధిక ప్రోటీన్లు కలిగి రోగనిరోధక శక్తి పెంపొందించడానికి తోడ్పడుతూ డిమాండ్ ఎక్కువగా ఉండటంతో పెంపకందారులకు వాణిజ్యపరంగా మంచి భవిష్యత్ ఉంటుంది. జీవాల పెంపకంలో ఎక్కువ పెట్టుబడి అవసరం లేకుండా అధిక లాభాలు పొందవచ్చు. జీవాలలో పునరుత్పత్తి వేగంగా ఉండటం వలన మంద తక్కువ సమయములో బాగా అభివృద్ధి చెందుతుంది. తద్వారా త్వరగా లాభాలు ఆర్జించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. జీవాల మూత్రం, పేడ పంట పొలాలకు శ్రేష్టమైన ఎరువుగా ఉపయోగపడి సేంద్రియ వ్యవసాయానికి తోడ్పడుతుంది.

# ఐ.సి.సి.కి వితరణ




**కాంటినెంటల్ కాఫీ ఇంటర్నేషనల్ అధినేత శ్రీ చల్లా రాజేంద్రప్రసాద్ గారు అగ్రిమిషన్ వైస్‌చైర్మన్ శ్రీ ఎంవిఎస్ నాగిరెడ్డి గారి సమక్షంలో రైతులకు సేవలందిస్తున్న ఈ కేంద్రానికి వివిధ వస్తువులను బహూకరిస్తున్న దృశ్యం**

సాగు వేళ అన్నదాత వెతలకు చమరగీతం పాడేందుకు తగిన పరిష్కారాల కోసం ప్రతీనిత్యం మన రాష్ట్ర ప్రభుత్వం నూతన మార్గాలను అన్వేషిస్తూనే ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ స్థాయిలో డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ఏళ్ళ తరబడి రైతన్నలు పడుతున్న పలు కష్టాలకు తెరపడినట్లు అయినది. ఈ కేంద్రాల ఏర్పాటుతో కేవలం వ్యవసాయానికి కావలసిన ఉత్పాదకాలను అందించడమే కాకుండా సమాచార మరియు విజ్ఞాన కేంద్రాలుగా కూడా పనిచేస్తుంది. అయితే



**కోరమండల్ ఫెర్టిలైజర్స్ వైస్ ప్రెసిడెంట్ ఈ కేంద్రాన్ని దర్శించి సిబ్బందిని అభినందిస్తున్న దృశ్యం**




పంటల సాగు సమయంలో రైతన్నలకు ఈ కేంద్రాలు ఇచ్చే పలు సూచనలు సలహాలతో పాటు వారి సందేహాలను సరిమైన సమయంలో సాంకేతికంగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గన్నవరంలో ఒక సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని నెలకొల్పింది. రైతులు తమ సమస్యలపై పరిష్కారం కోసం 155251 నెంబరుతో నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడుతున్నారు. ఇప్పటి వరకు ఈ కేంద్రానికి దాదాపు 1,70,000 ఫోన్ కాల్స్ ఇప్పటికి రావడం ఒక రికార్డు. ఈ విధంగా రైతాంగానికి పలుసేవలు అందిస్తున్న ఈ కేంద్రానికి కొన్ని బహుళజాతి సంస్థలు, ప్రవేటు కంపెనీలు కూడా తమ వంతు సాయాన్ని ఇతోధికంగా సామాజిక బాధ్యతగా చేస్తున్నాయి. ఈ కేంద్రంలో నెలకొల్పబడిన ఆర్.బి.కె. ఛానల్‌కి కూడా తమ వంతు సహాయాన్ని ఇస్తున్నాయి.

వీటి వివరాలు : కోరమాండల్ ఎరువుల కంపెనీ వారు మైక్ సెట్‌ను, శానిటైజర్ డిస్పెన్సర్ యూనిట్‌ను, కాఫీ డిస్పెన్సర్‌ను ఈ కేంద్రానికి వితరణ చేశారు. అదేవిధంగా కాంటినెంటల్ కాఫీ వారు 4 స్టాండ్ ఫ్యాన్లను, 2 కలర్ ప్రింటర్లను, 70 మంది సిబ్బందికి యాప్రాన్‌లను వితరణ చేశారు. వీరు ఈ కేంద్ర సిబ్బంది రైతులకు అందిస్తున్న పలుసేవలు గుర్తిస్తూ తమ ఔదార్యతను చాటుకున్నారు. ఈ విధంగా తమ వంతు సాయం చేస్తున్న కంపెనీలకు కృతజ్ఞతలు.



సాంకేతిక విజ్ఞానం

# రబీ వరి సాగులో మెళకువలు

జి. వేణుగోపాలరావు, వ్యవసాయ అధికారి, జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు





- రబీ వరి పంటకు స్వల్ప, మధ్య కాలిక రకాలనే ఎంచుకోవాలి. సోనామసూరి, సాంబా మసూరి (బిపిటి 5204) వంటి దీర్ఘకాలిక రకాలు (150-155 రోజుల పంట) ఎంచుకోరాదు. దీనికి కారణము రబీ కాలంలో పగలు సమయం అధికంగా కావాలి. వీటిని రబీలో వాడితే, పిలకలు తగ్గుతాయి. మరియు రోగాలు అధికమౌతాయి. కావున రైతులు దీనిని గమనించి, యన్.ఎల్.ఆర్ 34449, యమ్.టియు 1001, యమ్.టి.యు 1010, ఎ.డి.సి 37 వంటి రకాలనే వేసుకోవాలి.
- వరి ధాన్యము తెచ్చిన తరువాత తప్పక విత్తన శుద్ధి చేసుకోవాలి. దీనికి తడి పద్ధతి (1 గ్రామ బావిస్టిన్ ఒక లీటరు, నీటికి చొప్పున) పొడి పద్ధతి ( 3 గ్రాముల బావిస్టిన్ 1 కె.జి విత్తనానికి శినిగాని వాడుకోవచ్చు.
- విత్తనము కొనేటప్పుడు, విత్తన ప్యాకెట& పై లేబుల్ ను (ఆకుపచ్చని) గమనించండి. అందులో మొలక శాతము 85 శాతము ను మించి ఉండాలి. విత్తనము కొన్నప్పటి నుండి వరి ధాన్యము నాటి పంట, కరుకు వచ్చే వరకు విత్తన ప్యాకెట్ మరియు బిల్లు మీ వద్ద జాగ్రత్తగా ఉంచండి.
- నారు పోసుకొనే టప్పుడు 1 ఎకరా ప్రధాన పొలం నాటడానికి, 5 సెంట్లు నారుమడిని వేయాలి. తక్కువ విస్తీర్ణములో వత్తుగా నారు పోయరాదు. దీని వలన నారు పెరగక బలహీనంగా వస్తుంది. ఈ బలహీనమై నారు, ఎప్పటికి అధిక పిలకలను, దిగుబడిని ఇవ్వదు. కావున సరియైన విస్తీర్ణములో పెంచిన నారు. బలంగా పెరిగి అధిక దిగుబడిని ఇస్తుంది.
- చలికి నీరు సరిగా పెరగక పోతే 5 సెంట్ల నారు మడికి 2 కె.జి ల వరకు యూరియాను పలుచగా చల్లుకోండి. మరియు చల్లేటప్పుడు నీరు పలచగా పెట్టి, అన్ని ప్రకృతి నీరు పోకుంటే రాకుండా చేసి చల్లుకోవాలి.
- ఎన్ని నెలల పంట అయితే అన్ని వారాల నీరును మనం ప్రధాన పొలంలో నాటి దానికి ఉపయోగించాలి. ఉదా॥ అది 120 రోజుల పంట అయితే (4 నెలల పంట) 4 వారాల నీరు అనగా 28 రోజుల నీరును ప్రధాన పొలంలో నాటడానికి వాడుకోవాలి.
- నారు పీకడానికి ఒకవారం ముందు, 5 సెంట్ల నారుమడికి, 1 కె.జి కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4 జి గుళికలు (లేదా) కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయండి. వీటిని ఇసుకలో కలిపి చల్లుకోండి. యూరియాతో కలిపి చల్లవద్దు. గుళికలు వేసినప్పుడు, నారు మడిలో పలుచగానీరు ఉంచి, అన్ని వైపులా మడవలు మూసి, నీరు వెలుపలకి లోపలికి రాకుండా చేసి చల్లుకోండి. నీరు అలానే ఇంకేటట్లు చూసుకోండి. ఈ విధంగా చేయడం వలన నారుకు మందుపట్టి, ప్రధాన పొలంలో నాటిన తరువాత 25 రోజుల వరకు కాండం తొలుచుపురుగు గాని, తెల్లబీడ (నాము తెగులు) రాకుండా ఉంటాయి. దీని వలన రైతుకు 1000/- లు వరకు ఆదా అవుతుంది. (ప్రధాన పొలంలో నాటిన తర్వాత చల్లితే ఎకరాకు కర్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 8 కెజిలు (లాదా) కార్బో ఫ్యూరాన్ 12 కె.జిలు వేసుకోవలసి వస్తుంది.
- నారు నాటేటప్పుడు, నారు కొసలు తుంచి నాటండి. నారు బాగా ఎత్తుగా ఉన్న, చిన్నగా ఉన్న (పొట్టిగా) కొసలు గిల్లండి. దీని వలన కాండంతొలచే పురుగు, గ్రుడ్డు దశలోనే నివారించబడుతుంది. ఎందుకంటే, ఆకు కొసలలోనే ఈ పురుగు గుడ్లను పెడుతుంది. పైన గాయం చేయడం వలన, ఎక్కువ పిలకలు ఏర్పడతాయి. దీని వలన దిగుబడి పెరుగుతుంది.
- నారు నాటేటప్పుడు, మొక్క 3 అకుల దశలో ఉంటే మంచిది. ప్రధాన పొలం బురదపదునులు ఉంచుకొని, ఒక చోట 2 లేదా 3 మొక్కలు పై పాటుగా నాటండి. ముదురునారు అయితే 5 మొక్కల వరకు నాటండి. డ్రమ్ సీడర్ పద్ధతిలో,

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."





బురద పదును పై డ్రమ్ సీడర్ ను లాగండి.

- నారు నాటినప్పుడు, నాటిన వెంటనే 48 గంటల పాటు (2 రోజులు) 5 సెం.మీ. నీరు ఉంచండి. దీని వలన మొక్క నిలదొక్కుకొని పిలకలు వేస్తుంది. రెండు రోజుల తర్వాత నుండి కరుకు వచ్చే వరకు నీరును తగ్గించి పలుచగా 2 సెం॥ వరకు మాత్రమే ఉంచండి.
- ఎలుకలు నివారించడానికి, (లేదా) కలుపు రాకుండా అని ఎక్కువ నీరు పడితే, పిలకలు తక్కువగా ఏర్పడి, దిగుబడి తగ్గుతుంది. ఎలుకలు నివారణకు (లేదా) రసాయనానికి కలుపు నివారణకు 1000 నుండి 1500 ఖర్చు అవుతుంది అనుకుంటే ఎక్కువ గా నీరు పెడితే 5 నుండి 6 బస్తాల దిగుబడి తగ్గుతుంది. ఎకరాకు, ఒక బస్తా 800/– అనుకొంటే దాదాపు 4000 నుంచి 5000 రూపాయలు నష్టం ఏర్పడుతుంది. కావున రైతులు పై రెండు సమస్యలను సామూహికంగా తక్కువ ఖర్చుతో నిరోధించవచ్చు. అందుకోసం అధికంగా నీరు పట్టనవసరం లేదు.
- నాటేటప్పుడు (లేదా) డ్రమ్ సీడ్ లాగినప్పుడు ప్రతి 2 మీటర్లకు ఒక కాలి బాటను వదిలి నాటండి. ఈ కాలి బాటను తూర్పు పడమర దిశలో వదలండి. అందువలన వెలుతురు గాలి పంటకు బాగా చేరి, చీడ, పీడలు తగ్గుతాయి.
- ముఖ్యంగా జింక్ సల్ఫేట్ ఎకరాకు 20 కె.జి లకు తగ్గకుండా ఆకరి దుక్కిలో వేయండి. దీనిని ఎరువుతో కలిపి వేయవద్దు. అంటే మొదట జింక్ సల్ఫేట్ (జింకు) తరువాత ఎరువులు చల్లమని కాదు. చివరి సాలుతోలేటప్పుడు జింక్ సల్ఫేట్ 20 కె.జిల కు తగ్గకుండా వేయండి. తరువాత మానుతోలిన తరువాత ఎరువులు భూసార పరిక్షా సిఫారసును అనుసరించి వేయండి.
- మొక్క పంట నాటక ముందు కాంప్లెక్స్ ఎరువులు వేయండి. (డి.ఏ.పి) కూడా కాంప్లెక్స్ ఎరువే) ఒక్కసారి మొక్క నాటిన తరువాత కాంప్లెక్స్ ఎరువులు వేయకండి. నాటిన తరువాత సూటి ఎరువులు (యూరియా, సూపర్, పొటాస్ లను ) వేయండి. దీని వలన వేసిన ఎరువులు వృధాగా పోకుండా, మొక్కకు పడుతాయి.
- యూరియా నే లావు యూరియాగానే వాడండి. దీని వలన సన్న యూరియా తో పోలిస్తే, లావు యూరియా మొక్కకు 50శాతం అధికంగా పట్టి, మొక్క ఎదగడానికి ఉపయోగపడుతుంది.
- యూరియాను నాలుగు బాగాలుగా వేయండి. నాల్గవ భాగం పొట్టకు వచ్చిన తర్వాత, కరుకు వచ్చినప్పుడు పోటాష్‌తో సల్ఫేట్ (సల్ఫేట్ ) ను వాడినా, పొటాష్‌ను వేయడం మరువ వద్దు. ఎందుకంటే ఇదే విత్తనానికి బరువును ఇస్తుంది. మొక్కకు రోగ నిరోధక శక్తిని ఇస్తుంది.
- మొక్కకు 40 రోజుల వయస్సు వచ్చేలోపు రెండు సార్లు కలుపు నివారణ చేయండి. తరువాత అంతర కృషి చేయవద్దు. మొదటి కలుపు రసాయన కలుపు మందులతో, రెండవది మనుషులతో చేయిస్తే మంచి. లేకపోతే రెండు కలుపు మందులతోనే చేయండి కాని, కలుపు మందులు వాడేటప్పుడు 1) స్వయంగా నీరు పెట్టండి, 2) పవర్‌స్ప్రేయర్ ను వాడకండి.
- పురుగుల నివారణకు వాడే గుళికలు మందును, కరుగుకు వచ్చిన తర్వాత వాడకండి.
- ఎరువులను మధ్యాహ్నం సమయంలో వేయండి. మందులను ముఖ్యంగా (పొగ రాలేటప్పుడు) సాయంత్రంలో సమయంలో పిచికారి చేయండి.

అదికంగా వర్షాలు వచ్చి, అన్ని చెరువులు, కుంటలు నిండడం వలన, వరి సాగు అధిగమైనది. కావున రైతులు తప్పక పై మెళుకవలు పాటిస్తే ఖర్చుతగ్గి, దిగుబడి పెరిగి, సంతోషకరమైన ఆదాయం సమకూరుతుంది.



# వరిలో జింకు ధాతు లోపము - నివారణ

శ్రీమతి పి. పుష్పాంజలి, వ్యవసాయాధికారి, జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు.



రసాయనిక ఎరువులు రైతాంగానికి పరిచయం చేసిన 1970 వ సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పరిస్థితిని గమనిస్తే రసాయన ఎరువులు వాడకం పెరుగుత వస్తే, అదేస్థాయిలోని, అంత రెట్టింపు స్థాయిలోని అనాదిగా వాడుతూ వచ్చే సేంద్రియ ఎరువులను విస్మరించారు. దీనికి పర్యవసానంగా నేల స్వాభావిక గుణం క్షీణించింది. ఏళ్ళ తరబడి కిలోల కొద్ది భాస్వరపు ఎరువును నేలకు చేర్చడము వలన కలిగే అనర్థాలలో జింక్ ధాతువు వంటి ముఖ్యమైన సూక్ష్మ పోషకాల లోపల ఏర్పడుతుందని విషయాన్ని, తద్వారా దిగుబడులలో ఏర్పడే క్షీణతను రైతులకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా వుంది.

**జింకు ధాతు లోపానికి కారణాలు:**

- లవణ సాంద్రత ఎక్కువగా వున్న నేలలు.
- కేవలం రసాయనిక ఎరువులపైనే ఆధారపడి సేంద్రియ ఎరువులను పూర్తిగా విస్మరించడం.
- నేలలో సేంద్రియ కర్బన శీతం తక్కువగా కలిగి వుండటం.
- విరివిగా భాస్వరపు ఎరువులను వినయోగిచడం.
- పలు పంటలను ప్రతి సంవత్సరం అదే నేలలో వరుసగా పండించడం.
- సమత ఎరువుల యాజమాన్నాన్ని పాటించక పోవడం.
- అధిక దిగుబడులనిచ్చే సంకర జాతి వంగాడాలను వాడినప్పటికి అందుకు తగిన సస్యపోషణ చేపట్టక పోవటం.

**జింకు ధాతు లోపా లక్షణాలు:**

- సాధారణంగా వరిలో నాటిన 25 రోజుల నుంచి 45 రోజుల లోపల అనగా దుబ్బుకట్టే దశలో ఈ ధాతు లోపల లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.
- మొక్క గిడసబారి పోవడం.
- చివరి ఆకులు కుచ్చుగా తయారవడం.
- ఆకుల పరిమాణం సాధారణంగా ఉండే దానికన్నా చిన్నవిగా ఉండటం.
- ఆకుల పెళుసు బారిపోయి ఉండటం.
- ముందుగా పై నుంచి మూడో ఆకుపైన ఇటుక రంగులో గల చుక్కలు ఏర్పడటం.
- ఆకుల కింది భాగము ఇత్తడి వర్ణంలోకి మారడం.
- లోప లక్షణాలు కలగిగిన ఆకును తెరచి రెండు వేళ్ళమధ్య చెవికి దగ్గరలో విరచినట్లయితే చిన్న శబ్దం చేస్తూ విరిగి పోవడం.
- ఎంత నత్రజని ఎరువును వేసిన మొక్కల ఎదుగుదలలో ఏ మాత్రం వృద్ధి కనబడకపోవడం.







**నివారణ:**

సరైన సమయంలో లోప లక్షణాలను గుర్తించి, తగు చర్యలు చేపట్టినట్లయితే మంచి దిగుబడిని సాదించగలము. నివారణ చర్యలకన్నా ముందు జాగ్రత్త చర్యలే జింక్ యాజమాన్యంతో ఎంతో అవసరం. మొదట సారిగా పెరిగే పంట పైన లోప లక్షణాలు కనిపించిన వెంటనే లీటరు నీటి 20 గ్రా॥ల వంతున కలిపిన జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని ఎకరాకు 200లీ॥ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయాలి. తదుపరి పంటకాలం నుంచి ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్‌ను ప్రతి మూడేళ్ళకు గాని (లేదా) మూడు పంటలకొకసారి గాని ఆఖరి దుక్కిలో వేసుకోవడం వల్ల జింక్ ధాతు లోపాన్ని సమర్ధవంతంగా సరిచేసుకోవచ్చు. జింకు ధాతువును ఎట్టి పరిస్థితులలో భాస్వరం ఎరువుతో కలిపి వేయకూడదు. ఎంకుకంటే జింక్ ధాతువు వరి పంటకు లభ్యంకాని స్థితికి చేరుకొని ఆశించిన ఫలితం రాదు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056028 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# రబీలో చిరుధాన్యాల సాగు



డా. ఎల్. మాధవిలత, సీనియర్ శాస్త్రవేత్త, వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లి, చిత్తూరు జిల్లా

చిరుధాన్య పంటలను ఇటీవల కాలంలో ప్రధాన పంటలుగా ఆంధ్రప్రదేశ్‌లో సాగుచేస్తున్నారు. మనరాష్ట్రంలో జొన్న, సజ్జ, రాగి, కొర్ర, సామ, ఊద, ఆరిక, వరిగ మరియు అండుకొర్ర వంటి చిరుధాన్యపు పంటలు సాగులో ఉన్నాయి. చిరుధాన్యాపు పంటలను తక్కువ నీటివసతితో పండించడం, తక్కువ చీడపీడలు ఆశించడం మరియు తక్కువ రసాయన మందులు వాడటం వలన సాగు ఖర్చు తక్కువగా ఉంటుంది. ఈ పంటలలో ఉత్తమ యాజమాన్య పద్ధతులను రబీ కాలంలో కొద్దిపాటి నీటి వసతి కింద పండించడం వలన అధిక దిగుబడులను పొందవచ్చును. జొన్న, సజ్జ సాగు గురించి నవంబరు సంచికలో వివరించటం జరిగింది.

## రాగి



**రాగి రకాలు:** శ్రీ చైతన్య, వకుళ, సువర్ణముఖి, తిరుమల, వేగావతి, ఇంద్రావతి, గౌతమి మరియు హిమ (తెల్లరాగి) రకాల కాల పరిమితి 100-115. మారుతి, చంపావతి 80-90 రోజుల కాల పరిమితి కలిగిన రకాలు అగ్గితెగులును తట్టుకొంటాయి. అన్ని ప్రాంతాలకు అనుకూలం గింజ దిగుబడి 12-15 క్వింటాళ్ళు.

**విత్తు సమయం:** రబీలో అక్టోబర్ మరియు నవంబర్ మాసంలో, వేసవిలో జనవరి మాసంలో విత్తుకోవాలి.

**విత్తన మోతాదు:** 2.5 కిలోల విత్తనంతో 5 సెంట్లలో (200 చ.మీ) పెంచిన నారు ఎకరా పొలంలో నాటడానికి సరిపోతుంది. వెదజల్లే పద్ధతిలో అయితే ఎకరాకు 4 కిలోల విత్తనం కావాలి.

**విత్తన శుద్ధి:** కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బండిజిమ్ లేదా 3 గ్రా॥ కాప్టాన్ కలిపి విత్తనశుద్ధి చేసినచో పంటతొలి దశలో చీడపీడలు రాకుండా నివారించవచ్చు.

**నారు మడిని తయారు చేయడం:** 5 సెంట్ల నారు మడి ఎకరాకు సరిపోయే నారును ఇస్తుంది. నారు మడిలో తగినంత పశువుల ఎరువును, 2 కిలోల సూపర్ ఫాస్ఫేట్ నేలలో చల్లుకొని మెత్తగా దున్ని నారు పోసుకోవాలి. నారుమడిలో పలుచగా విత్తనాలు చల్లి మట్టిలో కలిసేలా కలపాలి. విత్తిన తర్వాత పలుచగా నీటి తడులివ్వాలి. ఎరువులు: ఎకరా పొలంకు 2-4 టన్నుల పశువుల ఎరువును మరియు 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ ఇచ్చు ఎరువులను ఆఖరి దుక్కిలో వేసి బాగా కలియదున్నాలి. నాట్లు వేసే ముందు ఎకరానికి 12 కిలోల నత్రజనిని ఇచ్చు ఎరువులను వేయాలి. నాటిన 25 రోజుల తరువాత (కలుపు తీసిన తరువాత) మళ్ళీ ఎకరానికి 12 కిలోల నత్రజనిని వేసుకోవాలి.

**నాట్లు వేయడం:** స్వల్ప కాలిక రకాలకు (85-90 రోజులు) 21 రోజుల వయస్సు కల్గిన నారును వరుసల మధ్య 15 సెం.మీ, మొక్కల మధ్య 10 సెం.మీ దూరంగా ఉండేలా నాటుకోవాలి. మధ్యకాలిక రకాలకు (105-120) 25 రోజుల వయస్సు కల్గిన నారును వరుసల మధ్య 20 సెం.మీ వరుసలో 10 సెం.మీ దూరంగా ఉండేలా నాటుకోవాలి.

**విత్తడం:** వెదజల్లే పద్ధతిలో బాగా దుక్కి చేసిన పొలంలో విత్తనాన్ని పలుచగా మరియు సమానంగా చల్లుకోవాలి. విత్తనం చల్లిన తరువాత బల్లతో నేలను చదును చేయాలి. కలుపు నివారణ మరియు అంతర కృషి: విత్తనం వెదజల్లే పద్ధతిలో విత్తిన రెండు వారాలలోపు ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేయాలి. నారు నాటిన తరువాత పెండిమిథాలిన్ 30% కలుపు మందు ఎకరాకు 600 మి.లీ మందును 200 లీ నీటిలో కలిపి (3 మి.లీ / లీటరు నీటికి) పిచికారి చేసి కలుపును నివారించవచ్చు. నాటిన 25-30 రోజులకు వెడల్పాకు కలుపు మొక్కల నిర్మూలనకు ఎకరాకు 400 గ్రాముల 2-4 డి సోడియం సాల్ట్ 80% పొడి మందును 200 లీ నీటిలో కలిపి (2 గ్రా॥ / లీటరు) కలుపు మొక్కలపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం:** పంటలో సున్నిత దశలైన పిలకల దశ, చిరుపొట్ట దశ, పూత దశ మరియు గింజ గట్టిపడే దశలలో నీరును పెట్టాలి.

### చీడపీడలు

**అగ్గి తెగులు:** నారు మడిలో తెగులు సోకినప్పుడు లేత మొక్కలు మాడిపోతాయి. ఎదిగిన మొక్కల ఆకులపై దారపు కండె ఆకారంలో మచ్చలు చుట్టూ ఎరుపు గోధుమ రంగు అంచులు ఉండి మధ్యలో బూడిద రంగు కల్గి ఉండును. కణుపుల మీద కూడా ఈ వ్యాధి నలుపు రంగు మచ్చల రూపంలో కనిపిస్తుంది. మెడ

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



విరుపుగా ఆశించినప్పుడు కణుపు దగ్గర మొక్క విరిగిపోతుంది. వెన్నుపై ఆశించినప్పుడు ధాన్యపు గింజలు తాలు గింజలుగా మారుతాయి. అధిక నత్రజని వాడినప్పుడు తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. దీని నివారణకు తెగులును తట్టుకొను రకాలను సాగు చేయాలి. 3 గ్రా॥ థైరామ్ లేక కాప్టాన్‌ను కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మొక్కలపై మచ్చలు కనిపించిన వెంటనే కార్బండిజమ్ మందును లీటరు నీటికి 1 గ్రా॥ చొప్పున కలిపి పైరుపై పిచికారి చేయాలి.

**పేనుబంక:** పంట బెట్టకు గురైనపుడు చాలా ఉధృతంగా ఆశిస్తుంది. చిన్న మరియు పెద్ద పురుగులు ఆకు పచ్చ, నీలిరంగు కలిపిన వర్ణంలో ఉంటాయి. ఇవి ఆకులు మరియు కంకులు నుండి రసం పీలుస్తాయి. ఆశించిన మొక్కలలో పెరుగుదల తగ్గి మాడిపోయినట్లు అగుపిస్తాయి. పైరు చిన్న దశలో ఆశిస్తే కంకులు రాకపోవడం మరియు గింజలు రాకపోవడం గమనించవచ్చు. దీని నివారణకు డైమిథోయేట్ 2 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## కొర్ర:



**కొర్ర రకాలు:** గరుడ (పంటకాలం 60 రోజులు), సూర్యనంది (పంటకాలం 70 రోజులు), ఎస్ఐఏ 3085, ఎస్ఐఏ 3156 మరియు రేనాడు (పంటకాలం 80 రోజులు). వీటి దిగుబడి 12-14 క్వింటాళ్ళు ఎకరాకు.వెర్రికంకి, అగ్గి తెగులును తట్టుకొంటాయి.

**విత్తు సమయం:** కొర్రపంటను రబీలో నవంబర్ మాసంలో, వేసవిలో జనవరి మాసంలో విత్తుకోవాలి.

**విత్తన మోతాదు, విత్తన శుద్ధి, విత్తుదూరం:** ఎకరాకు 2-4 కిలోల విత్తనం సరిపోతుంది. చాళ్ళలో విత్తుకుంటే 2 కిలోలు, వెదజల్లితే 4 కిలోలు విత్తనం కావాలి. ఒక కిలో విత్తనానికి 2 గ్రా॥ కార్బండజిమ్‌తో విత్తన శుద్ధిచేసి సాళ్ళ మధ్య 22 సెం.మీ దూరం, సాళ్ళలో మొక్కల మధ్య 7.5 సెం.మీదూరం ఉండేలా విత్తుకోవాలి.

**ఎరువుల యాజమాన్యం:** ఆఖరి దుక్కిలో 4 టన్నుల పశువుల ఎరువును ఎకరా పొలంలో వేసి బాగా కలియదున్నాలి. విత్తేటప్పుడు 8 కేజీల నత్రజని మరియు 8 కేజీల భాస్వరాన్ని ఇచ్చే ఎరువులను ఎకరా పొలానికి దుక్కిలో వేయాలి. మరల విత్తిన నెల రోజులకు ఎకరాకు మరో 8 కేజీల నత్రజని నిచ్చు ఎరువును పై పాటుగా పైరులో వేయాలి.

**కలుపు నివారణ అంతరకృషి:** విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 20 రోజుల తర్వాత సాళ్ళలో గొర్రుతో ఎడసేద్యం చేయడం వలన కలుపు మొక్కలు రాకుండా నివారించవచ్చును.

**నీటి యాజమాన్యం:** పంటలో సున్నిత దశలైన పిలకల దశ, చిరుపొట్ట దశ, పూత దశ మరియు గింజ గట్టిపడే దశలలో నీరును పెట్టాలి.

**చీడపీడలు:**

**గులాబి రంగు పురుగు / కాండం తొలుచు పురుగు :** లార్వాలు మొవ్వును తొలిచి తినడం వలన మొవ్వ చనిపోతుంది. పూత దశలో ఆశించినట్లయితే వెన్నులు తెల్లకంకులుగా మారుతాయి. దీని నివారణకు లీటరు నీటికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ కలిపి పిచికారీ చేయాలి.

**అగ్గి తెగులు:** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఆకులు అంతటా వ్యాపించడం వలన ఆకులు ఎండి రాలిపోతాయి. కంకికాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాండం విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేదా థైరమ్‌తో 3 గ్రా/కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధిచేయాలి. లీటరు నీటికి కార్బండజిమ్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాల్సి.

**వెర్రికంకి తెగులు:** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అలాంటి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులలో గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకులు మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 1 గ్రా॥ థైరమ్ లేక కాప్టాన్ లేక మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. పైరుఆశించినపుడు లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ కలిపి పంటపై పిచికారీ చేయాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# మొక్కజొన్నలో కత్తెరపురుగు యాజమాన్యం



శ్రీమతి జె. శశికళ, వ్యవసాయ అధికారి, జిల్లా వనరుల కేంద్రం, చిత్తూరు

మన చిత్తూరు జిల్లాలో ఖరీఫ్ మరియు రబిలో రైతులు మొక్కజొన్న సాగు చేస్తున్నారు. గత 3 సంవత్సరాల నుండి మొక్కజొన్నను లద్దెపురుగు జాతికి చెందిన కొత్తపురుగు అయిన స్పోడోప్టెరా ఫ్రూజిపెర్డా ఆశించి చాలా నష్ట పరుస్తోంది. ఈ పురుగును ఇంగ్లీషులో “ఫాల్ ఆర్మీ వార్మ్ అని లేదా తెలుగులో కత్తెర పురుగు అని అంటారు.

## పురుగు జీవిత చక్రం:

అదే కత్తెర పురుగు జీవిత కాలంలో సుమారు 1500-2000 వరకు గ్రుడ్లు పెడుతుంది. సుమారు 100-200 గుడ్లను సముదాయంగా ఆకుల క్రింది భాగంలోమరియు కాండం పై భాగంలో గుడ్లను పెడుతుంది. ఈ గుడ్లు ముదురు పసుపు రంగులో వుండి 2-3 రోజులకు పగిలి తొలిదశ లార్వాలు మొక్కజొన్న ఆకు పత్ర హరితాన్ని గోకి తినుట వలన ఆకులపై తెల్లని పొర ఏర్పడుతుంది.





ఎదిగిన లార్వాలు ముదురు గోధుమ వర్ణంలో వుండి, తలపై తెల్లని తలక్రిందులుగా “వై” ఆకారపు గుర్తు కలిగి, తోక వైపు నాలుగు నల్లని చుక్కలను చతురస్రాకారంలో కలిగి వుంటుంది. ప్యూపాలు (కోశస్థదశ) నేలలో సుమారు 2 నుండి 8 సెం.మీ లోతులో వుండి, 20-30 రోజులలో ఆ దశను పూర్తి చేసుకుంటుంది.



రెక్కల పురుగులు గోధుమ మరియు బూడిద రంగు మిళితమైన వర్ణంలో వుండి, తెల్లటి, పలుచటి క్రింది రెక్కలను కలిగి వుంటుంది. రెక్కల పురుగు 7 నుండి 21 రోజులు బ్రతికి వుంటుంది.

## పురుగు నష్టపరిచే విధానం:





మొదటి దశ లార్వాలు పత్ర హరితాన్ని గోకి తినడం వలన ఆకులపై తెల్లని పొర ఏర్పడుతుంది. రెండు మరియు మూడవ దశ లార్వాలు ఆకు సుడులలో వుండి రంధ్రాలు చేసుకుంటూ తినడం వలన విచ్చుకున్న ఆకుల్లో వరస రంధ్రాలు ఏర్పడి, పురుగు, విసర్జించిన పసుపు పచ్చని గుళికలను సుడులలో గమనింపవచ్చును.



ఎదిగిన లార్వాలు ఆకులను వెలుపలి నుండి లోపలి వైపుకు తినివేస్తూ పూర్తిగా ఆకులను తిని ఈనెలను మాత్రమే మిగులుస్తాయి. మరియు కండె పొరలను తొలుచుకుంటు రంధ్రాలు చేసి లోపలి గింజలను ఆశించి నష్టపరుస్తుంది.

### పురుగు నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు:

పంట విత్తేముందు లోతైన దుక్కి చేయాలి. సమయానికి మొక్కజొన్నను విత్తుకోవాలి. ఆలస్యంగా విత్తిన మొక్కజొన్నను పురుగు ఎక్కువగా ఆశిస్తుంది. మొక్కజొన్నలో అంతర పంటలను (పప్పు ధాన్యాలను) సాగు చేయడం ద్వారా మిత్ర పురుగులైన పరాన్న జీవులు పెరిగి పురుగును అదుపులో వుంచుతాయి.








పురుగు గ్రుడ్లు పెట్టుటకు ఆకర్షించే నేపియర్ గడ్డిని మొక్కజొన్న చుట్టూ నాలుగు వరుసలలో సాగు చేసి గ్రుడ్ల సముదాయాన్ని నాశనం చేయాలి. లేత మొక్కజొన్నలో (30 రోజుల లోపు) ఎకరానికి 8-10 వరకు లింగా కర్షక్ బుట్టలను పైరుపై ఒక అడుగుపై వరకు వుండునట్లు అమర్చుకోవాలి. పురుగు గమనించిన వెంటనే పొడి ఇసుకను మొక్కజొన్న సుడులలో వేసుకున్నచో ఇసుక రాపిడికి లార్వాలు చనిపోతాయి. అవసరమైనచో క్రింద తెలిపిన మందులను మార్చుతూ 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. తీపి కండె రకాలలో మందు పిచికారి చేసిన 15 రోజుల వరకు కండెలను తెంపకూడదు.

30 రోజులలోపు 1-5 శాతం పురుగు ఆశించిన మొక్కలు గమనించిన వెంటనే.

వేపనూనె (అజాడిరక్టిన్) 1500 పిపియం. - 5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. బి.టి. ఫార్ములేషన్ 2 గ్రా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

31-35 రోజులలోపు 6-10 శాతం పురుగు ఆశించిన మొక్కలు గమనించిన వెంటనే:

స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా ఇండాక్సికార్బ్ 1 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

### పురగు ఉధృతి ఎక్కువగా వుంటే:

క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ లేదా ఇండాక్సికార్బ్ 1.మి.లీ లేదా లామ్డా సైహలోథ్రిన్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేదా విషపు ఎరను మొక్కజొన్న సుడిలో ఉదయం లేదా సాయంకాలం వేసుకోవాలి.

### విషపు ఎర తయారీ విధానం:

ఎకరానికి 10 కిలోల తవుడు, 2 కిలోల బెల్లం తీసుకొని బెల్లంను 2-3 లీటర్ల నీటిలో కరిగించిన తర్వాత తవుడులో కలిపి 24 గంటల పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రా ల థయోడికార్బ్ మందును కలిపి చిన్న చిన్న వుండలు వేసి మొక్కజొన్న సుడిలో వేసుకోవాలి.

### 65 రోజులపైబడిన పంటలో:

పురుగు మందులు పిచికారి చేయడం కష్టం మరియు మందులు పెద్దగా పనిచేయవు. ఎదిగిన లార్వాలను మనుషులతో ఏరించి కిరోసిన్ డబ్బాలో వేసి చంపి వేయాలి. విషపు ఎరను వేసుకోవాలి.

రబీలో సాగు చేసే మొక్కజొన్న, జొన్న, చిర ధాన్యపంటలు, వేరుశనగ, ఉల్లి, టమోటా, ఆలుగడ్డ, క్యాబేజి లాంటి పంటలను కూడా ఈ పురుగును ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. కావున రైతులు ఈ పురుగు పట్ల అప్రమత్తంగా వుండాలి.

# మిరప పంటలో (జెమిని వైరస్) బొబ్బర తెగులు యాజమాన్యం

శ్రీమతి టి. విజయలక్ష్మి, సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం, లాం, గుంటూరు, డా॥ కె. శిరీషా, సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధనా స్థానం, లాం, గుంటూరు, డా॥ ఆర్. వి. యస్. కె. రెడ్డి, పరిశోధన సంచాలకులు, డా॥ వై. యస్. ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, వెంకటరామన్నగూడెం

మన రాష్ట్ర రైతాంగం మిరప సాగులో చాలా ఒడుదుడుకులు ఎదుర్కోవలసి వస్తుంది అందులో ముఖ్యంగా గత కొన్ని సంవత్సరాలుగా ఈ జెమిని వైరస్ మిరప పంటను ఆశించి తీవ్రంగా నష్టపరుస్తూవుంది. ఈ సంవత్సరం జెమిని వైరస్ మిరప పంటను తీవ్రంగా నష్టం గలుగజేసిందనే చెప్పుకోవాలి. ఈ వైరస్ పంట మొదటి దశలోనే ఆశించడం వలన కొన్ని ప్రాంతాలలో పంటను నాశనం చేయడం కూడా జరుగుతున్నది. ప్రసుతం ఈ వైరస్ మిరప పంటను ఎక్కువగా ఆశిస్తుండటం వలన, ఇది మిరప పంటను ఎలా ఆశిస్తుంది, ఎలా నివారించుకోవాలి అదే విధంగా ఆశించిన పంటలో ఏవిధమైన నివారణ చర్యలు చేపట్టాలి అనే దాని గురించి తెలుసుకుందాం.

### మిరప పంటపై జెమిని వైరస్ లక్షణాలు :

- తెగులు ఆశించిన మొక్కల ఆకులు పైకి ముడుచు కొని పడవ ఆకారంలోకి మారతాయి.
- ఆకులు దళసరిగా మారి మొద్దు బారినట్లు కనిపిస్తాయి.



- ఆకు కొనలు పైకి తిరిగి ఆకు మొత్తం డొప్పలాగా మారి వుంటుంది.
- ఆకులు లేత ఆకు పచ్చ రంగులోకి మారిపోతాయి. వైరస్ తీవ్రతను బట్టి ఆకు పరిమాణం కూడా తగ్గిపోవడం జరుగుతుంది.
- కణుపుల మధ్యదూరం తగ్గి మొక్క గుబురుగా వుంటుంది.
- మొక్క పెరుగుదల లోపించి గిడసబారి, పూత మరియు కాయ లేకుండా వుంటుంది. కాయవున్న మొక్కలకు ఆశించిన తరువాత తయారయ్యేకాయ పరిమాణం తీవ్రంగా కుంచించుకు పోతుంది.



### జెమిని వైరస్ ఆశించేవిధానం మరియు వ్యాప్తి చెందడం :

రైతులు ఈ తెగులును ఆకుముడత తెగులు, బుట్టతెగులు లేదా బొబ్బర లేదా ముడత రోగం అనిపిలుస్తారు ఈ వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది. ఈ తెల్ల దోమలు మొక్కలనుండి రసం పీల్చడం ద్వారా వాటి లాలాజలంలో వుండే వైరస్ కణాలు మొక్కలో ప్రవేశ పెట్టినప్పుడు ఈ వైరస్ ఆరోగ్యవంతమైన మొక్కలో అభివృద్ధి చెందడం జరుగుతుంది. ఈ వైరస్ కణాలు దోమ శరీరంలో చాలా రోజుల వరకు వుండటం వలన అవి ఆరోగ్య వంతమైన మొక్కలనుండి రసం పీల్చడం ద్వారా చాలా మొక్కలకు ఈ వైరస్ వ్యాధి పోకడం సోకుతుంది.

### వైరస్ మీద వాతావరణ ప్రభావం మరియు దోమ ఉధృతి :

సాధారణంగా వేడి వాతావరణం వుండి, గాలిలో అధిక తేమ వున్నప్పుడు తెల్లదోమ ఉధృతి ఎక్కువగా వుండడం తద్వారా వైరస్ వ్యాప్తికూడ ఎక్కువగా వుంటుంది వర్షం

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



పడినప్పుడు తెల్లదోమ సంఖ్య తగ్గడం ద్వారా వైరస్ వ్యాప్తి కూడా మందకొడిగా వుంటుంది. ఒక్కసారి వైరస్ ఆశించిన మొక్క మరల తిరిగి పూర్వ స్థితికి రావడం జరగదు.

**మిరప పంటకు వైరస్ ఆశించకుండా తీసుకోవలసిన చర్యలు:**

- ఎల్.సి.ఎ-657 వంటి వైరస్ తెగులును తట్టుకునే రకాలను సాగుచేయాలి
- ప్రధాన పంటకు ముందు పచ్చిరొట్ట పైర్లను భూమిలో కలియదున్నటం ద్వారా పంటకు లభించే పోషక విలువలను పెంపొందించుకోవచ్చు.
- చివరి దుక్కిలో 200 కిలోల వేప పిండి, రెండు టన్నుల ఎర్రల ఎరువు మరియు పది టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి.
- విత్తేముందు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలి. విత్తన శుద్ధి కోసం 10 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 8 గ్రా॥ థయోమిథాక్సాంతో తగినంత బంక కలిపి విత్తనానికి పట్టించాలి.
- మిరప నారుమడి దశలో కూడా రసం పీల్చు పురుగులు ఆశించకుండా, నారు మళ్ళ చుట్టూ నైలాన్ తెరలను ఏర్పాటుచేసుకోవాలి లేదా పాలీహౌస్‌లలో గాని పెంచిన నారును ఎంపిక చేసుకోవాలి.
- నారు పీకడానికి వారం రోజుల ముందు ఒక సెంటు నారుమడికి 80 గ్రా॥ ఫిప్రోనిల్ 0.3 జి గుళికలు వేయాలి.
- నారుమడిలో, ప్రధాన పొలంలో, గట్ల మీద కలుపు మొక్కలు లేకుండా జాగ్రత్త పడాలి.
- ప్రధాన పొలం చుట్టూ జొన్న లేదా మొక్కజొన్న పైరును రక్షణ పంటగా 2,3 వరుసలలో వేయాలి.
- వైరస్ ఆశించని ఆరోగ్యవంతమైన నారును మాత్రమే ప్రధాన పొలంలో వేసుకోవాలి.
- ప్రధాన పొలంలో నాటిన వారం పది రోజులకు ఫిప్రోనిల్ 0.3 జి గుళికలు ఎకరానికి 3 కిలోల చొప్పున భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడు వేయాలి.
- సమగ్ర పోషక యాజమాన్యం పాటించాలి. సిఫారస్ మేరకే నత్రజని, భాసర్వం, పొటాష్ ఎరువును వాడాలి.
- జీవన ఎరువులయినటువంటి అజటో బాక్టర్, ఫాస్ఫో బాక్టరీయా, పొటాష్ సాల్యుబిలైజింగ్ బాక్టీరియాలు ఎకరాకు రెండు కిలోల చొప్పున వినియెగించుకోవాలి.
- సూక్ష్మ పోషక లోపాలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలి.
- ప్రధాన పొలంలో అక్కడక్కడ ఎకరాకు 10-15 చొప్పున ఆముదం / గ్రీజు పూసిన పసుపు రంగు జిగురు అట్టలను అమర్చాలి. తద్వారా తెల్లదోమ ఉధృతిని పొలంలో గమనించి నివారణచర్యలు చేపట్టాలి.
- పంట తొలిదశలో వైరస్ సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పీకి కాల్చి నాశనం చేయాలి.
- ఈ వైరస్‌లను వ్యాప్తి చేసే తెల్లదోమను ఎప్పటికప్పుడు గమనించి ముందు జాగ్రత్త చర్యగా 10,000 పి.పి.యం వేప నూనెను (0.2 %) పంటపై పిచికారి చేయడం ద్వారా దోమ పంటపై గ్రుడ్లు పెట్టకుండా కాపాడవచ్చు.
- తెల్లదోమ ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరానికి 200 మి.లీ. స్పైరోమెసిఫెన్ గాని 40 గ్రా॥ ఎసిటా మిప్రిడ్ గాని పిచికారి చేసుకోవాలి. థయోమిథాక్సామ్ 60 గ్రా., థయోపెంథియూరాన్ 250 గ్రా. మందులను మార్చి మార్చి పిచికారి చేయాలి.
- వైరస్ సోకిన పంటనుండి విత్తనాలను సేకరించకూడదు.
- విచక్షణ రహితంగా కాంప్లెక్స్ ఎరువులను వాడకూడదు.
- బయోమందులను ఎట్టి పరిస్థితిలోను వాడకూడదు.

విచక్షణారహితంగా పురుగు మందులను వినియోగించరాదు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# కూరగాయల అధిక దిగుబడికి విత్తన శుద్ధే మొదటి మెట్టు



డా.వి.రమణ,ప్రిన్సిపాల్,ఎస్.ఎస్.పి.జి., ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల,మడకశిర, అనంతపురంజిల్లా.

ప్రస్తుత పరిస్థితులలో రైతాంగం తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను పొందాలని రాష్ట్ర ప్రభుత్వాలు సూచిస్తూ ఉంటాయి. ఈ నేపథ్యంలో పంట సాగులో అధిక దిగుబడికి ఆచరించే పద్ధతులు ఎంతో కీలకం. వేసవిలో లోతు దుక్కి చేసుకోవడం, నాణ్యమైన విత్తనాల ఎంపిక, విత్తనశుద్ధి, సమగ్ర పోషక కలుపు యాజమాన్యం, సస్యరక్షణ చర్యలు కీలక పాత్ర వహిస్తాయి. సమగ్ర సస్యరక్షణలో భాగంగా మొదటి దశలో మేలైన విత్తనం ఎన్నుకోవడం ఎంత అవసరమో, విత్తన శుద్ధి చేసుకున్న విత్తనాన్ని వాడడం కూడా అంతే ముఖ్యం. విత్తనాలను ధృవీకరించిన సంస్థ నుంచి గాని, ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ నుంచి గాని కొని విత్తుకునే ముందు విత్తనశుద్ధి చేసి విత్తుకుంటే తక్కువ ఖర్చుతో పంటలను చీడపీడలు శిలీంద్ర బీజాల నుంచి కాపాడుకోవడమే కాకుండా నాణ్యమైన అధిక దిగుబడులను పొందవచ్చును.

పంట ఏదైనా విత్తనాన్ని శుద్ధి చేసి విత్తుకోవడం వల్ల నాటిన తర్వాత 25 నుంచి 30 రోజుల వరకు చీడపీడలు, తెగుళ్ళ నుంచి పంటను రక్షించుకోవచ్చు. అయితే ఇప్పుడు చాలా వరకు విత్తనాలను శుద్ధి చేసి అమ్మడం జరుగుతుంది. ఒకవేళ విత్తనము విత్తన శుద్ధి చేసినది అయినా రైతులందరూ జాగ్రత్త వహించి విధిగా విత్తనశుద్ధి చేసుకోవాలి. రెండోసారి శుద్ధి చేయడం వలన ఎటువంటి నష్టమూ ఉండదు. పంటలలో పాటించాల్సిన విత్తన శుద్ధి పద్ధతులు వాటిని ఉపయోగించే రసాయనాలు గురించి తెలుసుకుందాం.

### విత్తనశుద్ధి ప్రాముఖ్యత :

విత్తన బీజకోశంలో లేదా విత్తనాల్లో అనేక రోగ కారక బీజాలు నిద్రావస్థలో ఉంటాయి. విత్తనము విత్తిన తరువాత మొలకెత్తిన రోగకారక బీజాలు కూడా వస్తాయి. అలాగే భూమిలో ఉన్న శిలీంద్రాలు కూడా విత్తనానికి, మొలక దశలో ఉన్న కూడా నష్టం కలిగిస్తాయి. కాబట్టి విత్తన శుద్ధి వల్ల భూమి ద్వారా వ్యాపించే శిలీంద్రాలు, పురుగుల భారి నుండి కాపాడుకోవచ్చు, విత్తనానికి మందు పట్టించి విత్తినప్పుడు మొలకెత్తిన విత్తనాలు ఆ మందును గ్రహించి నేలలో ఉన్న అనేక కీటకాలు, శిలీంద్రాల నుంచి రక్షణ పొందుతుంది. అందువల్ల రైతులు విత్తనాల సరైన రీతిలో మందులతో విత్తన శుద్ధి చేసుకోవాలి. అలాగే కొన్ని కొన్ని పంటలు పంటలలో వేరు మొదటి దశలో చనిపోయి రైతులు నష్టపోతున్నారు. వీటిని నివారించడానికి జీవ సంబంధిత శిలీంద్ర నాశనం నా శనులు అధిక ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. వీటిలో ట్రైకోడెర్మా విరిడి అనే జీవ సంబంధ శిలీంద్ర నాశిని చాలా ముఖ్యమైనది. ఇవి తక్కువ ఖరీదైనవి అంతేకాక ఒకసారి విత్తిన శుద్ధి చేసి విత్తుకుంటే అనుకూల వాతావరణ పరిస్థితులలో అభివృద్ధి చెంది విత్తనానికి, మొక్కకు ఒక కవచంలా ఏర్పడి రక్షణ కల్పిస్తుంది. ఇవి ఉపయోగపడే సూక్ష్మజీవులకు హాని చేయవు. అలాగే నేల, వాతావరణ కాలుష్యానికి దారి తీయవు.

**విత్తన శుద్ధి పద్ధతులు :** విత్తనాలను అనుపంట నుండి సేకరించిన తర్వాత లేదా నిల్వ చేసుకునే ముందు లేదా విత్తుకొనే ముందు విత్తనశుద్ధి చేయాలి.

- **భౌతిక పద్ధతి :** ఈ పద్ధతి విత్తనం ద్వారా వ్యాప్తి చెందే శిలీంద్ర బీజాలను అరికడుతుంది. ఈ పద్ధతిలో విత్తనాలను నీటితో గాని, అధిక ఉష్ణోగ్రతతో గాని, ఆమ్లాలతో గాని శుద్ధి చేస్తారు.
- **రసాయన పద్ధతి :** ఈ పద్ధతిలో విత్తనాల నుంచి సేకరించిన తర్వాత గాని లేదా నిల్వ చేసే సమయంలో గాని, విత్తుకునే ముందు గాని శిలీంద్ర నాశిని లేదా పురుగు మందులతో విత్తన శుద్ధి చేస్తారు.
- **జీవ సంబంధిత పద్ధతి :** విత్తుకునే ముందు విత్తనాన్ని ట్రైకోడెర్మా విరిడి అనే జీవ సంబంధిత శిలీంద్ర నాశినితో శుద్ధి చేస్తారు. లెగ్యూమ్ జాతి విత్తనాలలో రైజోబియం కల్చర్‌తో విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలి.

### విత్తనశుద్ధిలో పాటించవలసిన జాగ్రత్తలు :

- సిఫారసు చేసిన మందును సరైన మోతాదులో వాడాలి. ఎందుకనగా కొన్ని విత్తనాలు సున్నితంగా ఉండి ఎక్కువ మోతాదును తట్టుకోలేవు.
- విత్తన శుద్ధి చేసుకునే ముందు విత్తనాలను శుభ్రం చేసి ఎండబెట్టుకుని వాడుకోవాలి.
- రసాయనాల ఎంపికలో కూడా జాగ్రత్త వహించాలి. తెగులు వ్యాప్తి చెందే విధానాన్ని బట్టి రసాయనాలను ఎంపిక చేసుకోవాలి.
- విత్తనాలను పురుగు మందుతో గాని, శిలీంద్ర నాశినితో గాని, జీవ సంబంధిత శిలీంద్ర నాశినితో గాని, విత్తనశుద్ధి చేసుకోవాల్సి వస్తే ముందుగా పురుగు మందులతో, తర్వాత శిలీంద్రం ఆశలతో ఆ తర్వాత పదిహేను రోజులకు జీవ సంబంధిత మందులో విత్తన శుద్ధి చేసుకోవాలి.
- గాలి బాగా ప్రసరించే చోట విత్తన శుద్ధి చేయాలి.
- విత్తన శుద్ధి చేసే వారు చేతులకు కవచాలను ధరించాలి.
- విత్తనశుద్ధి చేయడానికి ఉపయోగించిన వస్తువులను ఇంట్లో అవసరాలకు వాడరాదు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



## వివిధ కూరగాయ పంటలలో విత్తన శుద్ధి విధానాలు :

**టమాటాలు :** టమాటాల్లో ఆకుపచ్చ మరియు ఆకు మాడు తెగులు సోకకుండా క్యాప్టన్ లేదా మాంకోజెబ్ పొడి మందును 3 గ్రా. ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి. వేసవిలో రసం పీల్చు పురుగుల బెడద తట్టుకునే విధంగా ఇమిడాక్లోప్రిడ్ 5గ్రా. ఒక కిలో విత్తనానికి పట్టించి, ఆతర్వాత శిలీంధ్రనాశినిలతో విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి.

**మిరప :** కిలో విత్తనానికి మొదటగా వైరస్ తెగులు నివారణకు గాను 150 గ్రా. ట్రై సోడియం ఆర్థో ఫాస్పేట్, తరువాత రసం పీల్చు పురుగుల నివారణకు గాను 8 గ్రా. ఇమిడాక్లోప్రిడ్, చివరగా తెగుళ్ళ నివారణకు 3 గ్రా. కాప్టాన్‌ను లేదా మాంకోజెబ్‌తో ఒకసారి విత్తన శుద్ధి చేసుకోవాలి. ఇది ప్రధాన పొలంలో నాటే ముందు చేయాలి.

**వంగ :** విత్తనాలను నారు పోసుకునే ముందు ఐరన్ 3 గ్రా. ఒక కిలో విత్తనానికి కలిపి ఆతర్వాత ట్రైకోడెర్మావిరిడి నాలుగు గ్రాములతో విత్తన శుద్ధి చేసుకోవాలి.

**బెండ :** రసం పీల్చే పురుగుల బారి నుండి ఈ బెండను రక్షించుకొనుటకు ఇమిడాక్లోప్రిడ్ పొడిమందును 5 గ్రా. ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తుకోవాలి. దీనికి కొద్దిగా జిగురు లేదా గంజిని విత్తనానికి పట్టించితే మందు విత్తనానికి బాగా పడుతుంది. ఇలా చేయడం వల్ల తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందే పల్లాకు తెగులు (శంకు రోగం) నివారించబడుతుంది.

**క్యాబేజీ మరియు కాలీఫ్లవర్ :** విత్తనాలను అనగా ఒక కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్, తర్వాత 5గ్రా. ట్రైకోడెర్మావిరిడి ఉపయోగించి విడివిడిగా విత్తన శుద్ధి చేయాలి. తర్వాత బాగా నీడలో ఆరబెట్టి విత్తనాలను నారుమడిలో విత్తుకోవాలి. నారుమల్లలో ఆశించే నారుకుళ్ళు తెగులు నివారణకు ఒక కిలో విత్తనానికి 2 గ్రా. థైరమ్ లేదా 4 గ్రా. ట్రైకోడెర్మా విరిడి కల్చర్ను పట్టించి విత్తుకోవాలి.

**ఫ్రెంచ్ చిక్కుడు, చిక్కుడు మరియు గోరు చిక్కుడు :** లెగ్యూమ్ జాతి/ చిక్కుడు జాతి కూరగాయల పంటలను మొదటిసారిగా సాగు చేసినట్లయితే తప్పనిసరిగా నత్రజని స్థాపించే రైజోబియం కల్చర్‌తో విత్తన శుద్ధి చేయాలి. 5 గ్రా. కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్ 5 గ్రా. కిలో విత్తనానికి పట్టించి ఆ తర్వాత 4 గ్రా. ట్రైకోడెర్మావిరిడిని పట్టించి విత్తుకోవాలి. వేరుకుళ్లు తెగులు నివారణ ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థైరమ్‌తో విత్తన శుద్ధి చేసుకోవాలి.

**బటాని :** విత్తుకొనే ముందు ఒక కిలో విత్తనానికి 1గ్రా. కార్బండెజిమ్‌ను కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

**తీగ జాతి కూరగాయలు (సొర,బీర,కాకర,పొట్ల):** ఒక కిలో విత్తనానికి 5 గ్రా.ఇమిడాక్లోప్రిడ్ బాగా పట్టించి తర్వాత4 గ్రా./ 5 గ్రా. ట్రైకోడెర్మావిరిడి వాడివిత్తనశుద్ధిచేసుకోవాలి. లేదా3గ్రా. థైరమ్



లేదా క్యాప్టన్‌ను ఒకకిలో విత్తనానికి పట్టించి ప్రధాన పొలంలో విత్తుకోవాలి.

**దోస:** ఒకకిలోవిత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్మందును కలిపి విత్తనశుద్ధిచేశాకఅదేవిత్తనానికి 3 గ్రాథైరమ్ లేదా క్యాప్టెన్‌ను కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

**గుమ్మడి(తీపిగుమ్మడి) బూడిద గుమ్మడి:** ఒకకిలోవిత్తనానికి 5గ్రా. ఇమిడాక్లోప్రిడ్‌ను కలిపి విత్తనశుద్ధి చేయాలి. తర్వాత 3 గ్రా థైరమ్ లేదా క్యాప్టెన్‌ను కలిపి విత్తనశుద్ధ్ధి చేసుకోవాలి.

**దొండ:** కాండం ముక్కలను నాటుటకు ముందు కార్బండిజమ్ 1గ్రా. లేదా కాప్టాన్ 3 గ్రా.లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 3గ్రా. ఒకలీటరు నీటికి కలిపిన ద్రావణంలో 10 నుంచి 20 నిమిషాల ఉంచి నాటుకోవాలి.

**ఆకుకూరలు :** ఒక కిలో విత్తనానికి 3గ్రా. మాంకోజెబ్ కలిపి విత్తనశుద్ధిచేసుకోవాలి. ఇలాంటి లెగ్యూమ్ జాతికి చెందిన మెంతి లాంటి ఆకుకూరలను మొదటిసారి వేసుకున్నట్లయితే విత్తనాలకు రైజోబియం కల్చర్‌ను పట్టించి విత్తుకోవాలి. పుదీనా ఆకుకూరల మొక్కలను నాటుటకు ముందు 1 గ్రా. కార్బండెజిమ్ లేదా 3 గ్రా. క్యాప్టెన్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ ఒక లీటరు నీటిలో కలిపిన ద్రావణంలో ఉంచి నాటుకోవాలి.

**ఉల్లి మరియు వెల్లుల్లి :** ఒక కిలో విత్తనానికి 3గ్రా. క్యాప్టాన్ లేదా థైరామ్ 4 గ్రా. ట్రైకోడెర్మా విరిడిను పట్టించి విత్తన శుద్ధి చేయాలి. వెల్లుల్లి నాటుకునే ముందు వెల్లుల్లిపాయలను ఒక గ్రా. సైకోసిల్ ఒక లీటర్ నీటిలో కలిపిన ద్రావణంలో 24 గంటలు ఉంచి నాటుకుంటే దిగుబడులుపెరుగుతాయి.

**పసుపు :** ఒక లీటరు నీటికి 3గ్రా.రిడోమిల్ లేదా మాంకోజెబ్ 3మి.లీ. మలాథియాన్‌ను కలిపిన ద్రావణంలో విత్తనపు కొమ్ములను 30 నిమిషాలుఉంచి తీసి నీడలోనే గాలికి ఆరబెట్టి నాటుకోవాలి.

పైన పేర్కొనబడిన విధంగా రైతు సోదరులు సేకరించిన విత్తనాన్ని విత్తుకునే ముందు తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసుకుని నాటుకొనట్లయితే నాణ్యమైన పంట, అధిక దిగుబడులు సాధించవచ్చును.

# పశుపోషణకు ప్రత్యామ్నాయ మార్గాలు



డా. సుర్ల గంగునాయుడు, M.V.Sc, Ph.D, సహాయకఆచార్యులు, పశువైద్యకళాశాల, గరివిడి-535101

పాడికి ఆధారం మేత, మేత లేనిదే పాడి పరిశ్రమ, పశు పోషణ లాభసాటి కాదు కాబట్టి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే అవకాశాలు ఉండాలి. పశువుల మేత మూడు రకాలుగా విభజించవచ్చు ఎండుమేత, పశుగ్రాసాలు మరియు సమీకృత దాణాలు.

పదవ పంచవర్ష ప్రణాళిక ఆధారంగా భారతదేశంలో పశు సంపద 1.3 శాతం రేటులో ప్రతి సంవత్సరం పెరుగుతుంది. అంతేకాకుండా మన ఆర్థిక విధానాల మూలంగా రైతులు ఎక్కువగా కమర్షియల్ పంటల పెంపకంపై ఆసక్తి చూపుతున్నారు. ఒకపక్క రియల్ ఎస్టేట్ మరియు రోడ్డు రైలు కొత్త మార్గాల నిర్మాణాలు చేపట్టడం వలన చాలా వరకు సాగు చేసే భూభాగము తగ్గుతుంది. ఇలాంటి నేపథ్యంలో ప్రత్యామ్నాయ పశు పోషణ విధానాలను అవలంభించటం అత్యంత అవసరం! ప్రస్తుతానికి భారతదేశంలో 61.1% పచ్చిమేత, 21.9% ఎండుమేత మరియు 64% సమీకృత దాణాల కొరత ఉంది.

ఎండుమేత సాధారణంగా 50 కిలోల బరువు శరీర బరువుకు ఒకకేజీ ఎండుమేత ఇవ్వవలసి ఉంటుంది, ఇది కూడా రాత్రి వేళలో ఇస్తే మంచిది. ఎండుమేత అనేది వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ద్వారా లభ్యం అవుతుంది. మన రాష్ట్రంలో ముఖ్యంగా వరిగడ్డి ప్రధానమైంది. సుమారు 30 శాతం వరకు ఆంధ్రప్రదేశ్‌లో సాగు అవుతుంది. ధాన్యముతో పాటు అదనంగా రైతుకు ఎండుమేత లభ్యమౌతుంది. ఈ వరిగడ్డిలో పీచు పదార్థము ఎక్కువగానూ జీర్ణమయ్యే పోషకాలు తక్కువగానూ ఉంటాయి. మాంసకృత్తులు అస్సలు ఉండవు, అంతేకాకుండా సెలీనియం వంటి విషపదార్థాలు కూడా ఉండే అవకాశం ఉంది. కేవలం పొట్ట నింపుకోవడానికి మాత్రమే వరిగడ్డిని ప్రతిరోజు మేపడం వలన పాడి పశువులకు పోషకాలు అందక పాల దిగుబడి మరియు ఉత్పాదక సామర్థ్యం తగ్గిపోతుంది పశువులు క్రమక్రమంగా నీరసించిపోతాయి. దీనికి ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న చొప్పను వాడటం వలన పశు సంపదకు మంచిది.

ధాన్యపు జాతి పంటలలో మొక్కజొన్నకు ఒకప్రత్యేకత ఉంది. అమెరికా లాంటి పాశ్చాత్య దేశాలలో మొక్కజొన్నను 35 శాతం సాగు చేస్తారు, అందుకే దీన్ని ఆదేశపు "ఆర్థిక రారాజుగా" దీన్ని పిలుస్తారు. ఇది అత్యంత వైవిధ్యమైన అభివృద్ధి చెందుతున్న పంట. 17 వ శతాబ్దంలో భారతదేశానికి పోర్చుగీసు వారు ఈ పంటను పరిచయం చేశారు. ఈ పంట ఎక్కువగా ఖరీఫ్ మరియు రబీలో పండుతుంది. ఇండియాలో మొక్కజొన్న సాగుకు మూడో స్థానం ఉంది. మొక్కజొన్నలో ముఖ్యంగా మొక్కజొన్న, బేబీకార్న్, స్వీట్‌కార్న్‌లను ఎక్కువగా సాగు చేస్తారు. బేబీకార్న్ మరియు స్వీట్‌కార్న్‌ను మొక్కజొన్న కండెను వాడిన, తర్వాత మిగిలిన మొక్కను పశుగ్రాసంగా పూర్తిగా వాడవచ్చు, ఇది బాగా మెత్తగాను రుచికరంగాను, అధికపోషక విలువలు కలిగి పశువుల మేతకు చాలా ఉపయోగంగా ఉంటుంది. అంతేకాకుండా పశువులకు జీర్ణశక్తి పరంగా కూడా ఎంతో మంచిదని పంజాబ్ మరియు హరియానా రాష్ట్రాలలో దీనిపై పరిశోధన కూడా చేసి పశు గ్రాసంగా వాడవచ్చని ధృవీకరించారు.



అప్పుడే కోసిన పచ్చి మొక్కజొన్న చొప్ప



ఎండు మొక్కజొన్న చొప్ప

**వివిధ రకాల పశుగ్రాసాలు వాటిలో పోషకాల వివరాలు:**

| క్ర.సంఖ్య | గడ్డిరకం | కోతకోయు సమయం | మాంసకృత్తులు | జీర్ణమగు మాంసకృత్తులు |
|---|---|---|---|---|
| 1 | మొక్కజొన్న | సిల్క్ నుండి మిల్క్ స్టేజ్‌కు | 11.8 | 68.52 |
| 2 | సజ్జలు | పూత పూసే వరకు | 10.7 | 62.55 |
| 3 | జొన్నలు | పూత పూసే వరకు | 8.7 | 60.57 |
| 4 | నేపియర్ గడ్డి | 1మీ.ఎత్తు పెరిగేవరకు, 30 రోజులు కోతసమయం | 11.7 | 60.55 |
| 5 | గినీగడ్డి | 1మీ.ఎత్తుపెరిగేవరకు | 10.8 | 60.57 |

**మొక్కజొన్నలో వివిధ భాగాలలో పోషకాలు వివరాలు:**

| క్ర.సం. | పోషకాలు | కాండం | ఆకులు |
|---|---|---|---|
| 1 | ఘనపదార్థం | 28.63 | 15.57 |
| 2 | మాంసకృత్తులు | 7.4 | 13.4 |
| 3 | పీచుపదార్థం | 45.19 | 28.7 |

ఈమధ్య కాలంలో మొక్కజొన్న ఉత్పత్తి సామర్థ్యం రికార్డు స్థాయిలో పెరిగింది. దిగుమతి నుండి ఎగుమతి చేసే స్థాయికి మనం చేరాము. మొక్కజొన్నను 52% కోళ్లదాణాలోనూ, 24 శాతం మనం తినే ఆహార పదార్థాలలో, 11% పశువుల దాణాలోనూ వాడటం జరుగుతుంది. ఈ మధ్యకాలంలో రబీ సీజన్ కాలంలో ఆంధ్రప్రదేశ్ అంతటా మొక్కజొన్న విస్తారంగా సాగు చేయడం జరిగింది. అది ఇప్పుడు అందుబాటులో లభ్యమవుతుంది. అందుగురించి చిన్న మరియు మధ్య తరహా పాడి రైతులు మొక్కజొన్న చొప్పను, అప్పుడే కొత్తగా కోసిన దాన్ని పచ్చిమేతగాను, పూర్తిగా ఎండిన తరువాత ఎండుమేతగాను వాడుకోవడం లాభసాటి అవుతుంది. మొక్కజొన్నను పాతర గడ్డి (సైలేజి) గాను మరియు యూరియా కలిపిన గడ్డిగాను కూడా వాడవచ్చు.

**మొక్కజొన్నను పాతరగడ్డి (సైలేజి) గా తయారు చేయు విధానం :** సంవత్సరం పొడవునా మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలనే ఉద్దేశ్యమే ఈ విధానం. నవంబరు మరియు డిసెంబరు మాసాలలో చలి మరియు మంచు మూలంగా పశుగ్రాసం ఎదుగుదల కుంటు పడుతుంది. అదేవిధంగా వేసవిలో మే నుండి జూన్ వరకు నీటి ఎద్దడి కారణంగా కూడా పశుగ్రాసం లభ్యత తగ్గుతుంది. ఇలాంటి సమయాలలో ఈ విధానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. మొక్కజొన్న చొప్పతో కూడా సైలేజి తయారు చేసుకోవచ్చు. మొక్కజొన్న చొప్ప యందు తేమ శాతం తక్కువగా ఉంటుంది. తగినంత తేమను వాడి మనం సైలేజిని తయారుచేయవచ్చు. ముందుగా పాతరలను తయారు చేసుకునే స్థలం ఎత్తైన ప్రదేశంలో ఉండేలా చూడాలి. సైజులు 1.5 మీ. వెడల్పు, 2.4 మీ. పొడవు, 1.2 మీ. లోతు దీర్ఘచతురస్రాకారపు గొయ్యి తవ్వి, వాటి అడుగు భాగమును సిమెంటుతో గోడలు నీరు ఊరకుండా నిర్మించాలి. ఒక ఘనపు విస్తీర్ణంలో 15 కిలోల పచ్చిమేత భద్రపరచవచ్చు. గాలి చొరపడకుండా బాగా తొక్కాలి. పొరల మధ్యలో 10% బెల్లం, 1% ఉప్పు మిశ్రమాన్ని చల్లాలి. ఈ విధంగా పాతరలు ఒక మీటరు ఎత్తు వరకు నింపి దానిపై వరిగడ్డి పరచి, పేడతో గాని మట్టితో గాని కప్పి వర్షపు నీరు పోకుండా జాగ్రత్త పడాలి. ఇలా తయారు చేసిన 2-3 మాసాలలో పాతర గడ్డి వినియోగానికి సిద్ధంగా ఉంటుంది. ఈ పాతరలో ఉన్న సైలేజి తీయడానికి 3 సం॥ వరకు భద్రపరచవచ్చు. ఒకసారి తెరిచిన తరువాత నెల రోజులలో వాడుకోవాలి. పశువుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని పాతర సైజులు నిర్ణయించుకోవాలి. ముదురు గోధుమ రంగు, నలుపు రంగు, పులుపు వాసన గల సైలేజిని వాడరాదు.

**ఎండుచొప్ప పోషక విలువలు:** మాంసకృత్తులు : 4.7%, సెల్యూలోజ్ : 37.5%, హెమీసెల్యూలోజ్ : 26%, తేమశాతం : 9-12%

ప్రస్తుతం వ్యవసాయ పొలాలల్లో నిరుపయోగంగా ఉన్న మొక్కజొన్న చొప్పను వాడటంవలన అనేకలాభాలు ఉన్నాయి. ముఖ్యంగా ఇతర పశుగ్రాసాల కంటే అధిక మాంస కృత్తులు, పీచుపదార్థం, సెల్యూలోజ్ మరియు హమీ సెల్యూలోజ్ వంటి కార్బోహైడ్రేట్స్ కూడా అధిక శాతం మొక్కజొన్న చొప్పలో ఉన్నాయి. పాడిపశువులు సెల్యులోజ్ మరియుహెమీ సెల్యూలోజ్‌లను బాగా జీర్ణం చేసుకోగలుగుతాయి. తద్వారా పాడి పశువు ఆరోగ్యం మరియు పాలల్లో పెరుగుదల కూడా రైతుకు ఎంతో లాభదాయకం. ఇలాంటి అధిక పోషక విలువలు గల వ్యవసాయ ఉత్పత్తులను వాడటంవలన మనపాడిరైతులు ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



# శీతాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు



డాక్టర్.జి.రాంబాబు, పశువైద్యాధికారి, కడప.

ప్రస్తుత శీతాకాలం తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. రైతులు పశువులపై శ్రద్ధ కనబరచకపోతే పాల దిగుబడులు తగ్గడంతో పాటు పశువులు పలు వ్యాధుల బారినపడే ప్రమాదం ఉంది. మన పల్లె ప్రాంతాలలో చలికి ఆరు బయట పశువులను ఉంచడం వలన చీటికి మాటికి వ్యాధులకు గురవుతుంటాయి. ఈ నేపథ్యంలో శీతాకాలంలో పాడిపశువులకు వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులు అవగాహన పెంచుకోవాలి.

### పొదుగు వాపువ్యాధి :

ఈ కాలములో ఎక్కువగా దూడలు పుట్టే అవకాశము ఉంటుంది. ఈ వ్యాధి సంకర జాతి పశువులలోను, అధిక పాలు ఉత్పత్తి చేయు గేదలలోను, ఈనిన 1-2 నెలల వరకు వస్తుంది. పాల దిగుబడి తగ్గిపోతుంది. చికిత్స చేయక పోయినట్లయితే దీర్ఘకాలిక వ్యాధిగా మారి పొదుగు పూర్తిగా పాడైపోతుంది. రైతు ఆర్థికంగా చాలా నష్ట పడతాడు. కావున ఈ పొదుగు వాపు వ్యాధిని సకాలంలో గుర్తించి తగిన చికిత్స చేయాలి.

### పొదుగు వాపు వ్యాధి లక్షణాలు :



పాలు విరుగుట, తెల్లటి ముక్కలు కనిపించుట, పాలు నీరు లాగ అయి పోతాయి, పొదుగు వాపు నొప్పి, పొదుగు గట్టిబడిరాయిలాగమారుతుతుంది, పాలు పూర్తిగా పోతాయి, చనుకట్లుగట్టిబడతాయి, మిగతా చనుకట్లకు వ్యాధి వ్యాపిస్తుంది.

### నివారణ పద్ధతులు :

పాలు పితికే ముందు పొదుగును గోరు వెచ్చని నీటితో కడిగి శుభ్రమైన గుడ్డతో తుడువాలి. ఒకే పశువులో పొదుగు వాపు వ్యాధి సోకినటువంటి వాటికి చివరగా పాలు పితకాలి. పొదుగు వాపు వ్యాధి చికిత్స చేయించిన తర్వాత 72 గంటల వరకు పాలను మానవ అవసరాలకు వినియోగించరాదు. డొక్కలకు పొదుగుకు మధ్య ఉండే వెంట్రుకలను పొడవు పెరగకుండా కత్తిరించాలి. పితికిన వెంటనే నేలపై పశువును అరగంట వరకు పడుకోనియవద్దు. అప్పుడే పాలు పిండటంతో చను రంధ్రాలు తెరచుకొని ఉంటాయి. దీంతో ఒక వేళ పశువు పడుకుంటే ఆ రంధ్రాల నుంచి నేలపై ఉన్న బ్యాక్టీరియా త్వరగా పొదుగులోకి చేరి పొదుగు వాపు వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. పాలు పితికిన వెంటనే పశువు పడుకోకుండా ఉంచాలంటే వాటి ముందు గడ్డి కాని లేదా దాణా పెట్టాలి. లేదంటే చల్లని నీటిని గ్లాసులో ఉంచి చన్నులను ముంచితే చను రంధ్రాలు మూసుకుని దాదాపుగా వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చును.

### గాలికుంటు వ్యాధి :

వ్యాధి వ్యాపిస్తే పశువుల్లో మరణాలు తక్కువైనా పాల ఉత్పత్తులు బాగా తగ్గి, వైరస్ వల్ల సోకే ప్రమాదకరమైన అంటు వ్యాధి కావడంతో ఉత్పాదకశక్తి, సామర్థ్యం తగ్గిపోతుంది. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా, బలహీనంగా ఉండే యుక్తవయస్సు పశువుల్లో వ్యాధి వేగంగా వ్యాపిస్తుంది. 104 నుంచి 106 డిగ్రీల జ్వరం ఉంటుంది. గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయి. నోటిలోపల, నాలుక మీద, ముట్టె లోపల భాగంలో బొబ్బలు ఏర్పడుతాయి. 24 గంటల్లో గాచిక్కిపోయి అల్సర్‌కు గురవుతాయి. మేత మేయవు. చొంగకారుస్తాయి. గిట్టల మధ్య పుండ్ల కారణంగా సరిగా నడవలేవు.గర్భంతో ఉన్న పశువులు అబార్షన్‌కు గురవుతాయి. వ్యాధి సోకిన పశువుల పాలను తాగడం వల్ల దూడలు మరణిస్తాయి.

**నివారణ :** వ్యాధి సోకిన పశువులను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో గిట్టలు, పుండ్లను శుభ్రం చేయాలి. బోరోగ్లిజరిన్ పూత పూయాలి. ఈగలు వాలకుండా వేపనూనెలాంటి





"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

మందులు వాడాలి. పశువైద్యాధికారి సిఫారసు మేరకు యాంటీబయాటిక్ మందులు ఇవ్వాలి. ముందస్తు నివారణలో భాగంగా పశు సంవర్ధక శాఖ శాఖ ద్వారా ఉచితంగా టీకాలు వేయించుకోవాలి. ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా టీకాలు వేయించుకుంటే మంచిది.

### పాల జ్వరం వస్తుంది :

ఈ సీజన్లో పాడి పశువుల్లో పాల జ్వరం ఎక్కువగా వస్తుంది. పశువులకు క్యాల్షియం పూర్తిస్థాయిలో అందదు. దీనివల్ల కండరాలు బలహీనపడతాయి. రక్త ప్రసరణలో మార్పులు చోటు చేసుకుంటాయి. చూపు మందగిస్తుంది. పశువులు ఉలిక్కిపడతాయి, కిందపడి తన్నుకుంటాయి. ఈ లక్షణాలు కనిపించ గానే వెంటనే వైద్యుడ్ని సంప్రదించి కాల్షియం బాటిల్ను ఎక్కించాలి లేదా పశు వు ఈనిన వెంటనే నోటి ద్వారా 500 మిల్లీ లీటర్ల కాల్షియం జెల్ మందు పట్టించాలి. ఈనడానికి 15 రోజుల ముందు నుంచి 25- 100 గ్రాముల అమోనియం క్లోరైడ్ ఇవ్వాలి. ఈనిన వెంటనే పొదుగు నుంచి మొత్తం పాలను పిండకుండా కొద్దిగా పాలు ఉ ండేలా చూడాలి. పశువులు చూలు మీద ఉండగానే పశువైద్యుల సలహాతో కాల్షియం, మెగ్నీషియం, మినరల్ మిక్సర్లను అందించాలి.



### ఈదర గాలుల నుండి వచ్చే వ్యాధులు..

ఈదర గాలుల వలన న్యుమోనియా వంటి శ్వాస కోశ సమస్యలు వస్తాయి. దగ్గులు, చీమిడి కారడము వంటి లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. పట్టించుకోక పోయినట్లయితే వ్యాధి ముదురి చనిపోయే అవకాశము ఉంటుంది. ఈదర గాలులు రాకుండా గోనే సంచులతో పట్టలుచేపించి రాత్రి పుట పరదాలుగా క్రిందకి దించాలి. దాని వలన చలి గాలులు తగ్గి వెచ్చని వాతావరణము ఉంటుంది. దగ్గు వచ్చినపుడు నాట్ కాఫ్,బ్రీత్ ఈజ్ వంటి ద్రవాలను వాడాలి లేదంటే ప్రథమ చికిత్సగా ఉల్లి పాయ రసము 100 మీ.లీ. లు మజ్జిగతో కలిపి త్రాపించాలి. లేదంటే వాము కర్పూరము మరియు బెల్లము కలిపి కూడా తినిపించవచ్చును.

### దాణాతో జాగ్రత్త..

శీతాకాలంలో తేమ ఎక్కువగా ఉండడం వల్ల పశువుల దాణాలో శిలీంధ్రాలు పెరిగి కలుషితమవుతుంది. దీనిని తిన్న పశువులకు మైకోసిస్/అఫ్లాటాక్సోసిస్ వ్యాధి సోకుతుంది. పశు వులు ప్రతిసారి దగ్గుతుంటుంది. ఊపి రాడక ఇబ్బంది పడుతుంది. నోటి నుంచి నురగ కారుస్తుంటుంది. కండరాలు ఒనుకుతుంటాయి. ఈ లక్షణాలు కన్పించిన వెంటనే పశువైద్యుడికి సమ చారం అందించి అత్యవసర చికిత్స చేయించాలి. పశువుల శరీర ఉష్ణోగ్రత నియంత్రణలో ఉప్పు ప్రధాన పాత్ర పోషిస్తుంది. అందువల్ల దాణాలో ఒకటి నుంచి రెండుశాతం అయోడైజ్డ్ ఉప్పు కలపాలి.

### కీటోసిస్ వ్యాధి :

పశువు ఈనిన తరువాత 10 నుండి 60 రోజుల మధ్య కాలంలో ఈ వ్యాధి వస్తుంది.రక్తంలో గ్లూకోజ్ స్థాయి తగ్గినందు వలన కీటోన్లు పెరిగినందు వలన ఈ వ్యాధి వస్తుంది.ఆకలి తగ్గుతుంది. పాల ఉత్పత్తి తగ్గిపోతుంది. చిక్కి పోతుంది. శ్వాస లోను, పాలలోను ప్రత్యేకమైన వాసన వస్తుంది. మెదడు, నరాల రకంలోగుండ్రంగాకట్టుగొయ్య చుట్టూ తిరుగుతూ ఉంటాయి. ఉ లికిపాటు ఉంటుంది. శరీరాన్ని నాకుతూ ఉంటాయి. ధనుర్వాత లక్షణాల వలే కనబడతాయి. చికిత్సగా 25% గ్లూకోస్ 1000 మి.లీ రక్తంలోనికి ఇవ్వాలి. ప్రోపిలిన్గ్లైకాల్, గ్లిసరిన్ రోజుకి రెండు సార్లు నోటి ద్వారా ఇవ్వాలి.

### వ్యాధులు రావచ్చు..

రాత్రి వేళ పశువులు ఈనడం ఎక్కువగా ఉంటుంది. పోషక పదార్థాల లోపాల వల్ల పశువులు ఈనడంలో జాప్యం ఉంటుంది. పశువులు మాయ వేయకపోవడం, రొమ్ము మోద,పొదుగువాపు వ్యాధులు సంక్రమించవచ్చు. సంకరవ్యాధి పశువులకు కీటోసిస్ వ్యాధి రావచ్చు. పశువులకు దాణా సరిగా ఇవ్వకపోయినా, దానిలో బి కాంప్లెక్స్ లోపించినా, కాలేయంలో సమస్యలు ఉన్నా కూడా వ్యాధి రావచ్చు. వరికోతల సమయం లో పశువులు మేత కోసం వెళుతుంటాయి. అక్కడి మళ్లలో మిగిలిపోయిన ధాన్యపు గింజల్ని పశువులు తినడం వల్ల వాటి కడుపులో ఆమ్ల శాతం ఎక్కువై అనారోగ్యం పాలవుతాయి.

# మంచినీటి చేపలకు సోకే ముఖ్యమైన వ్యాధులు - రైతులకు సూచనలు:



డా.టి. నీరజ, ఆక్వాటిక్,ఎనిమల్ హెల్త్ విభాగం, మత్స్యకళాశాల, ముత్తుకూరు

మంచినీటి చేపల్లో వ్యాధులను కలిగించే వ్యాధికారక జీవుల్లో ముఖ్యమైనవి. బాక్టీరియాలు మరియు పరాన్నజీవులు.

**1. బాక్టీరియా వ్యాధులు:** కార్ప్ చేపలకు తీవ్రనష్టాన్ని కలిగించే బాక్టీరియా వ్యాధులలో ముఖ్యమైన ఎరుపు మచ్చ వ్యాధి, తాటాకు తెగులు.

**1. ఎరుపు మచ్చ వ్యాధి:** మంచినీటి కార్పు చేపలతో పాటు, పంగస్ మరియు రూప్ చెందు చేపలకు ఈ వ్యాధి తీవ్రంగా సోకుతుంది. ఈ వ్యాధిని" రెడ్ డిసీజ" లేదా "బాక్టీరియల్ హేమరేజిక్ సెప్టిసీమియా" అని కూడా అంటారు. ఏడాది పొడవు ఎక్కువ, తక్కువ తీవ్రతతో రోహు, కట్ల, పంగస్, రూప్ చెందు చేపలకు ఈ వ్యాధి సోకుతుంది.

ఎరుపు మచ్చ వ్యాధి సోకిన చేప శరీరం రక్తపు చమరింపుతో ఎర్రబడటం ప్రధాన లక్షణము. వ్యాధి సోకిన చేపల పేగులు, ఉదర కుహరంలో లేత ఎరుపు రంగు నీరు లాంటి ద్రవం చేరుతుంది. పొలుసుల కుదుళ్ళలో నీరు చేరి పొలుసులు పైకిలేచి ఉంటాయి. వ్యాధి సోకిన చేపలు పూర్తిగా లేదా పాక్షికంగా మేత తినడం ఆపేస్తాయి.






ఈ వ్యాధికి చికిత్సగా 5% బ్రోమిన్ ద్రావణాన్ని 1 మీ లోతున్న ఎకరం చెరువుకు 1 లీటరు చొప్పున తగినంత నీళ్ళలో కలుపుకొని చెరువంతా కళ్ళాపిలా చల్లించాలి. అంతేగాక "డాక్సిసైక్లిన్ (10%) మరియు నియోమైసిన్ (10%)" కాంబినేషన్ లో వున్న ఆంటి బయోటిక్ పొడి మందును రోజుకు ఒక టన్ను చేపలకు 100-125 గ్రా చొప్పున మేతలో కలిపి వరుసగా 5-7 రోజులు తినిపించాలి.

**2. తాటాకు తెగులు:**



కార్ప్ చేపలకు సోకే మరో ముఖ్యమైన బాక్టీరియ వ్యాధి ఇది దీన్నే "బాక్టీరియల్ గిల్ డిసీజ్'' మరియు "మొప్పకుళ్ళు వ్యాధి" అని కూడా వ్యవహరిస్తారు. ఫ్లేవో బాక్టీరియా బ్రాంఖియోఫిల్లమ్ అనే బాక్టీరియా వలన ఈ వ్యాధి కలుగుతుంది. రోహు చేపలలో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా వుండి వీటి మరణాలకు దారి తీస్తుంది. ఈ వ్యాధి సోకిన చేపల మొప్పల కణజాలం చనిపోయి ఎండిన తాటాకు రంగులో చారలు ఏర్పడటం ప్రధానంగా గమనించాలి. కొన్ని సంధర్భాలలో బాహ్యశరీరంపై బూడిద రంగు మచ్చలు కూడా ఏర్పడతాయి. బాహ్యశరీరం నలుపెక్కడం కూడా గమనించవచ్చును. సకాలంలో చికిత్స ప్రారంభించకపోతే ఆర్థిక నష్టం తీవ్రంగా ఉంటుంది. చికిత్సగా 5% బ్రోమిన్ ద్రావణాన్ని ఎకరానికి 1 లీటరు చొప్పున చెరువంతా వచ్చేటట్లు తగినంత నీటిలో కలుపుకొని కళ్ళాపి చల్లించాలి. "ట్రిమెథోప్రిమ్ 2.5%) మరియు సల్ఫామెథోక్సైల్ (10%) కాంబినేషన్ కలిగిన ఆంటి బయోటిక్ పొడి మందును 100-125 గ్రా. ల చొప్పున రోజుకు 1 టన్ను చేపలకు మేతలో కలిపి వరుసగా 5 రోజులు తినిపించాలి. ఈ వ్యాధి ఎక్కువగా చలికాలంలో సోకుతుంది. కనుక సేంద్రియ ఎరువుల వాడకం ఆపివేయాలి.

**2. పరాన్న జీవుల వ్యాధులు:**

మంచి నీటి చేపలకు సోకే పరాన్న జీవుల వ్యాధులలో ముఖ్యమైన చేప పేను, మొప్ప పురుగు మరియు శంఖు పూత వ్యాధులు.

**1. చేప పేను వ్యాధి:**

ఈ వ్యాధి " ఆర్గులస్" అనే పరాన్న జీవి వల్ల కలుగుతుంది. మంచినీటి చేపల రైతులు ఎదుర్కొంటున్న ముఖ్య వ్యాధులలో ఇది ప్రధానమైనది. అన్ని సైజుల రోహు, కట్ల చేపలకు దాదాపు

సంవత్సరం పొడవున ఆర్గులస్ సోకటం వల్ల రైతులు తీవ్రమైన నష్టాలకు గురి అవుతున్నారు. ఈ పరాన్నజీవి కంటికి కనిపించే సైజులో వుండి చేప శరీరంపై పాకుతూ ఉంటుంది. తన పదునైన దవడలతో ఈ జీవి చేప చర్మపు కణజాలాన్ని కొరికి తినడం వల్ల ఈ ప్రదేశాల్లో లోతైన పుండ్లు ఏర్పడతాయి. ఈ కారణంగా చేప శరీరంపై జిగురును విపరీతం స్రవిస్తుంది. జిగురు గట్టిపడి చిక్కని గంజి వలె కనిపిస్తుంది. ఈ పరాన్న జీవిని వదిలించుకునే క్రమంలో నీటి ఉపరితలంలో తోకతో



"చట్"మనే శబ్దం చేస్తూ చేపలు దుముకుతుంటాయి. చేప శరీరం క్రమణే నల్లబడి, మేత సరిగా తినక నీరసించి పోతాయి. ఈ వ్యాధి వలన అధిక సంఖ్యలో చేపలు చనిపోవడం అరుదు. మేత తింటున్నా చేపల్లో పెరుగుదల నిలిచి పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

చేప పేను, వ్యాధికి చికిత్సగా డెల్టా మెథ్రిన్ (1.25%) ద్రావణాన్ని ఎకరం నీటి విస్తీర్ణం, 1మ ఈ లోతున్న చెరువులో 100-125 మి.లీ లేదా డైక్లోరోవాస్ (76%) ద్రావణాన్ని 500మి.లీ చొప్పున తగినంత చెరువు నీటిలో కలుపుకొని చెరువు నీటిపై పిచికారి చేయాలి.

## 2. మొప్ప పురుగు వ్యాధి:

ఈ వ్యాధి ముఖ్యంగా "డాక్టైలోగైరస్" మరియు "పారా డాక్టైలోగైరస్" అనే పరాన్న జీవులు చేప మొప్పలను ఆవహించినప్పుడు చేపల ముమ్మర మరణాలకు దారితీస్తుంది. మొప్పలు విపరీతమైన జిగురుతో తెల్లబడి ముద్దగా మారడం ఈ వ్యాధి ప్రధాన లక్షణము. ఈ వ్యాధి సోకిన చేప మొప్పల జిగురును మైక్రో స్కోప్‌లో చూసినపుడు నెమ్మదిగా సాగుతూ, ముడుచుకొంటున్న పరాన్న జీవులు అధిక సంఖ్యలో కనిపిస్తాయి. చెరువులో ఆక్సిజన్ లోటు ఏర్పడినపుడు చేపలు ఉదయపు కాలంలో చెరువు నీటి ఉపరితలంపై నీరసంగా ఈదుతూ అధిక సంఖ్యలో



చనిపోవడం గమనించవచ్చును. ఈ వ్యాధి శీతాకాలంలో ఉధృతంగా సోకుతుంది.

ఈ వ్యాధి రోహుకు సోకినపుడు చికిత్సగా డైక్లోరోవాస్ – 76% ద్రావణాన్ని ఎకరా విస్తీర్ణం, 1 మీటరు లోతున్న చెరువుకి 500-600 మి.లీ చొప్పున చెరువంతా కలిసేలా తగిన నీటిలో కలిపి కళ్లాపి చల్లాలి. అదే వ్యాధి బొచ్చె చేపకు సోకినట్లైతే డెల్టామెథ్రిన్ 1.25% ద్రావణాన్ని పై కొలతలున్న చెరువుకు 125-150 మి.లీ. చొప్పున పై విధంగా పిచికారి చేయాలి.

## 3. శంఖుపూత వ్యాధి:

మిక్సోబోలస్ జాతికి చెందిన పరాన్న జీవుల వలన ఈ వ్యాధి వస్తుంది. బొచ్చె చేప పిల్లల్లో ఈ వ్యాధి ఉధృతి శీతాకాలంలో ఎక్కువగా ఉంటుంది. ఈ వ్యాధి సంక్రమించిన చేపల మొప్పలపై



తెలుపురంగు తిత్తులు ఏర్పడతాయి. ఈ తిత్తులు 1. మి.మి. సైజు నుండి 5 మి.మి. సైజులో బియ్యపు గింజల మాదిరి మొప్పల కణాజాలాన్ని అంటి పెట్టుకొని ఉంటాయి. స్వల్ప సంఖ్యలో ఈ తిత్తులు ఏర్పడితే చేపల కంత ప్రమాదం కాదు. అయితే వ్యాధి తీవ్రంగా ఉన్నప్పుడు మొప్పంతా తిత్తులతో నిండిపోయి ప్రాణవాయుడును పీల్చుకోలేక ఆహారం తినడం తగ్గి చేపలు చిక్కిపోతాయి. ఆక్సిజన్ లోటు ఏర్పడిన సంధర్భంలో వ్యాధిగ్రస్తమైన చేపలు భారీ సంఖ్యలో చనిపోతాయి. కొన్ని సంధర్భాలలో మిక్సోబోలస్ తిత్తులు చేప వాజాలపై కూడా ఏర్పడవచ్చును.

ఈ వ్యాధికి చికిత్సగా 100 కిలో సాధారణ కల్లు ఉప్పును 1 మీ లోతున్న ఎకరం విస్తీర్ణం చెరువులో ద్రావణంగా చేసి చెరువంతా కళ్ళాపి చల్లించాలి. ప్రతి మేత మూటపై 2 కిలోల ఉప్పు మూటను కట్టాలి. ఈ విధంగా ఉప్పు సంచులను 5-10 రోజులు కట్టాలి. ఈ పరాన్న జీవుల స్పోరులు చెరువు అడుగున నిల్వ ఉంటాయి. కాబట్టి నివారణగా చేపల పట్టుబడి తర్వాత చెరువును పూర్తిగా ఎండగట్టాలి.

# మిరప తొడిమెలు తీసేవారికి చేతి రక్షణ తొడుగులు

ఆర్. ప్రభావతి, డి. అనిత, జ్యోతివస్త్రద్ టి. నీరజ మరియు కె. కిరణ్ ప్రకాష్ డిపార్ట్మెంట్ ఆఫ్ అప్పారెల్ అండ్ టెక్స్టైల్స్, కాలేజీ ఆఫ్ కమ్యూనిటి సైన్స్, ఆచార్య యన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లామ్, గుంటూరు-34, ఆంధ్రప్రదేశ్.

ఆంధ్ర రాష్ట్రంలో పండించే మిర్చి పంట యొక్క ఇతర ఉత్పత్తులైన కారంపొడులు, పచ్చడి కారాలు, మసాలాలు మరియు ఇతర ఉత్పత్తి తయారీ ద్వారా ఆంధ్ర రాష్ట్ర రైతులు ఆర్థికంగా బలపడేందుకు మిరప సంబంధిత ఉత్పత్తులు వివిధ ప్రాంతాలకు, రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేయడం పరిపాటి. ఇందులో భాగంగా మన రాష్ట్రంలో 685.15 టన్నుల ఎండు మిర్చి ఉత్పత్తి చేయడం, ఎగుమతి చేయడం మరియు తత్సంబంధ ఉత్పత్తులు ఎగుమతి చేయడం జరుగుతుంది. ఈ క్రమములో ఆసియాలోనే అతి ముఖ్యమైన మిర్చి వ్యవసాయ మార్కెట్ పరిధిలో వందల సంఖ్యలో మిరప కాయలను నిల్వ చేసే శీతల గిడ్డంగులు నెలకొల్ప బడ్డాయి. ఈ గిడ్డంగుల పరిసర ప్రాంతాలలో మహిళా వ్యవసాయ కూలీలకు జీవనోపాధిగా మిరపకాయల తొడాలు తీయడం ద్వారా మనుగడ కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఎండు మిరపకాయలు తోడాలను తీసే మహిళా కూలీలు వివిధ రకాలైన శారీరక ఇబ్బందులైన చేతి నొప్పులు, చేతి వేళ్ళ నొప్పులు, చేతి వేళ్ళ పగుళ్లు, కోరు, ముక్కునుండి నీరు కారడం మొదలగు సమస్యలు ఎదుర్కొనుచున్నట్లు ప్రాథమిక సర్వే నిర్వహించిన గుంటూరు వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ప్రాసెసింగ్ విభాగంలో పని చేసే మహిళా కూలీలు ఈ సమస్యలను ఎదుర్కొంటున్నట్లు తెలుసుకోవడం జరిగింది. ఈ శారీరక ఇబ్బందులను ఎదుర్కొనే ప్రయత్నంగా వారు సాధారణంగా పురికొస, రబ్బరు బ్యాండ్లు బ్యాండ్ ఎయిడ్ మొదలగు వాటినిచేతివేళ్లకు ధరించి తొడలు తీయడం గమనించడం జరిగింది. తద్వారా కొంతవరకు చేతివేళ్ల నొప్పులనుండి ఉపసమమం పొందడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది. ఈ సమస్యలకు పరిష్కారం కనుక్కొనే ఉద్దేశ్యంతో చేతి తొడుగులు ఈ క్రింద ఉదహరించిన పద్ధతిలో నిపుణులు మరియు ధరించే వారిచే సూచించబడిన డిజైన్ లో నిర్మించడం జరిగింది. ఇందుకు గాను మోచేతి వరకు పొడవు కలిగిన చేతితొడుగులు ఎంతో సౌకర్యవంతంగా వుండే నేతబట్టను అరచేతి వైపు మరియు అరచేతి వెనుకవైపు నిట్టెడ్ బట్టను ఉంచి ఈ చేతి తొడుగులను రెండు చేతులకు తయారు చేయడం జరిగింది. ఇక్కడ నిట్టెడ్ ఫ్రాబిక్ చేతి వేళ్ళు తేలికగా కదుపుటకు ఉపయోగపడితే నేత బట్ట తోడాలను గట్టిగా పట్టుకొనడానికి చేతి వేళ్ళకు పటుత్వాన్ని ఇస్తుంది. వీటిని ధరించి తోడాలను తీయడం ద్వారా పైన తెలిపిన సమస్యలు సమర్ధవంతంగా ఎదుర్కొనవచ్చు అని అనుభవపూర్వకంగా తెలియజేయడం గమనార్హం.






ఈ తొడుగులు మనం మనఇంటిలోనే తక్కువ ఖర్చుతో టైలరింగ్ మిషను లేకపోతే చేతి కుట్టును ఉపయోగించి మనం తయారుచేసుకొనవచ్చు. నిపుణులు మరియు ధరించే వారిచే సూచించబడిన ఆకృతి నిర్మించబడిన గ్లోవ్స్

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

## టూకీగా...

## సేంద్రియ వ్యవసాయానికి ప్రణాళికలు..



రైతులకు అదనపు ఆదాయం తీసుకొచ్చే విధంగా సేంద్రియ వ్యవసాయంపై ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో సంప్రదాయ ప్రకృతి సేద్యం విస్తరణకు ప్రభుత్వం ప్రోత్సాహమిస్తోందని ఆయన స్పష్టం చేశారు. వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో రైతు సాధికారత సమితి, ఏపీ కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ (ఏపీసీఎన్ఎఫ్) అడ్వైజరీ బోర్డు సమావేశం ఇటీవలే జరిగింది. తొలుత రైతు సాధికారత సమితి ఉపాధ్యక్షుడు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం తీరు తెన్నులు, ఆదాయం వంటి విషయాలను వివరించారు. మంత్రి మాట్లాడుతూ రైతులకు ఆర్థికంగా మేలు చేసేలా సేంద్రియ వ్యవసాయం ఉండాలన్నారు. ఇందు కోసం పక్కా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయంపై రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ సెక్రటరీలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించాలన్నారు.

## వై.యస్.ఆర్. జలకళ నిబంధనల సవరణ



వైయస్ఆర్ జలకళ పథకంలో ఉచిత బోరుకు దరఖాస్తు చేసుకోవడానికి ఒక రైతు కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులవుతారని ప్రభుత్వం స్పష్టం చేసింది. సవరణలతో కూడిన నిబంధన ప్రకారం... ఒక కుటుంబంలో ఎవరికైనా ఈ పథకంలో ఉచిత బోరు మంజూరైతే.... ఆ కుటుంబంలో మరొకరు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులవుతారని పేర్కొన్నారు. సవరించిన నిబంధనలు : ప్రభుత్వ ఉద్యోగులు, రిటైరైన ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులు., ఈ పథకంలో ఉచిత బోరుకు దరఖాస్తు చేసుకునే రైతులకు కనీసం రెండున్నర ఎకరాల భూమి ఉండాలి., అలా లేని పక్షంలో చుట్టుపక్కల రైతులతో గ్రూపుగా ఏర్పడి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు., ఈ పథకంలో ఉచిత బోరు మంజూరై, డ్రిల్లింగ్ తర్వాత అది ఫెయిలై... అక్కడ మరో బోరు వేయాలంటే మరోసారి హైడ్రో జియాలజికల్ సర్వే జరిపించాలి. ఎంపీడీవో, డ్వామా ఏపీడీ పర్యవేక్షణలో రెండో బోరు తవ్వకాలు చేపట్టాల్సి ఉంటుంది., వైయస్ఆర్ జలకళ పథకం క్రింద వేసే ఉచిత బోర్లలో కనీసం 10 శాతం బోర్లు క్వాలిటీ కంట్రోల్ విభాగం తప్పనిసరిగా తనిఖీ చేయాలనే నిబంధన కూడా కొత్తగా తీసుకొచ్చారు.

## రైతు సేవలో ప్రగతి రథం




ఆర్టీసీ తన లాజిస్టిక్ వ్యాపారంలో రైతులకు అండగా నిలుస్తుంది. రైతులు తమ పంట ఉత్పత్తుల్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి 50 శాతం చార్జీలతో రవాణా చేసేలా తోడ్పాడునందించనుంది. రైతులు, చిన్న వ్యాపారులు తక్కువ మోతాదులో సరుకు రవాణా చేసే వారిని దృష్టిలో ఉంచుకుని ఈ చార్జీలను సవరించింది. అయితే వంద కి.మీ. లోపు కేవలం రూ. వెయ్యి చార్జీ వసూలు చేస్తారు. 500 కేజీల కైతే రూ. 500 వసూలు చేస్తారు. కనీస సరుకు రవాణా 500 కేజీలుగా నిర్ణయించారు. ఆర్టీసీలో 2016 లో కార్గో వ్యాపారం ప్రారంభించినప్పటి నుంచి ఆదరణ బాగానే ఉంది. 3 టన్నుల కనీస లోడు ఉంటే ప్రత్యేకంగా ఓ వాహనం కేటాయిస్తారు. ఎలాంటి అదనపు చార్జీలు అంటే టోల్, జీఎస్టీ వసూలు చేయరు. సరుకు రవాణా ఏజెంట్లు ఏపీఎస్ఆర్టీసీ కార్గో సర్వీసులో బుక్ చేస్తే నికర రవాణా చార్జీలపై 5 శాతం కమీషన్ చెల్లించేందుకు ఆర్టీసీ అంగీకరించింది. ఆర్టీసీలో నిర్ణీత కిలోమీటర్ల మేర తిరిగిన బస్సులను మొబైల్ రైతు బజార్లుగా మార్చి నేరుగా గ్రామాలు, పట్టణాల్లో వినియోగదారుల వద్దకే కూరగాయలు, ఇతర నిత్యవసరాలు తీసుకెళ్లారు. 13 జిల్లాల్లోని 52 బస్సులను సంచార రైతు బజార్లుగా మార్చారు. లాక్‌డౌన్ సమయంలో ఈ ప్రయోగానికి వినియోగదారుల నుంచి మంచి స్పందన రావడంతో ఈ ఏడాది జూలైలో ఆర్టీసీ.. మార్క్‌ఫెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

## గ్రామ స్థాయిలోనే మద్దతు ధర..



ధాన్యాన్ని ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే కొనుగోలు చేస్తుండటంతో రవాణా ఖర్చులు తగ్గిపోవడంతో పాటు రైతులకు మద్దతు ధర దక్కుతోంది. ధాన్యం విక్రయించేందుకు రైతులు ఎలాంటి ఆందోళనకు గురవ్వకుండా ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేసింది. ఖరీఫ్ ధాన్యానికి సంబంధించి ఏ-గ్రేడ్ క్వింటాల్‌కు రూ. 1,888, సాధారణ రకం క్వింటాల్‌కు రూ. 1,868 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిన విషయం తెలిసిందే. రైతులు ధాన్యాన్ని అమ్ముకునేందుకు ప్రభుత్వం గ్రామాల్లోనే తగిన ఏర్పాట్లు చేయడం వల్ల దళారలు, వ్యాపారులను ఆశ్రయించాల్సిన అవసరమే లేకుండా పోయింది. ఇటీవల తుఫానుకు తడిసిపోయి రంగు మారిన, మొలకెత్తిన, పురుగు పట్టిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు నిబంధనలను సడలిస్తూ జారి చేసిన సర్క్యులర్‌ను పౌర సరఫరాల శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు పంపింది. ఈ మేరకు ఈ క్రాప్‌లో నమోదైన వివరాల ఆధారంగా నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని సేకరిస్తారు. రైతులు నష్టపోకుండా తేమ శాతం కొలిచే, ధాన్యం ఆరబెట్టేందుకు అవసరమైన యంత్రాలు, జల్లెడ వంటి వాటిని అందుబాటులోకి తెచ్చారు. మద్దతు ధర కంటే ఎక్కువ ధర వస్తుందనుకుంటే ధాన్యాన్ని బయట మార్కెట్లో కూడా విక్రయించుకోవచ్చు. ఈ సీజన్‌లో 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని పౌర సరఫరాల శాఖ నిర్ణయించగా ఇప్పటి వరకు రూ. 1,582 కోట్ల విలువ చేసే 8.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించారు. ఇందులో రూ. 831.75 కోట్లు రైతుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056150 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



# టూకీగా...



## అమల్లోకి ఆక్వా సీడ్, ఫీడ్ చట్టాలు

రాష్ట్ర ప్రభుత్వం ఆక్వాకల్చర్‌కు సంబంధించిన సీడ్, ఫీడ్ చట్టాలను అమల్లోకి తీసుకువచ్చింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఈ చట్టాలు చేసిన విషయం తెలిసిందే. ఈ చట్టాల అమలుకు సంబంధించిన విధివిధానాలు, నిబంధనలు పేర్కొంటూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆక్వా రంగం అభ్యున్నతికి ఈ రెండు చట్టాలను పటిష్టంగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఈ చట్టాలతో నాణ్యమైన చేపలు, రొయ్యల ఎగుమతి అవకాశాలు పెరుగుతాయి. ఈ రంగాలపై ఆధారపడిన ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుతాయి. అనైతికంగా వ్యాపారం చేసే సంస్థలు, వ్యక్తులపై తీవ్రమైన చర్యలు తీసుకునేందుకు అనువుగా ఈ చట్టాలు రూపొందించారు. మేతలో కల్తీ చేస్తే జైలు శిక్ష, జరిమానా విధిస్తారు. ఈ చట్టాలకు అనుగుణంగా రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సీడ్ ఫీడ్ వ్యాపారంలో జరిగే అక్రమాలపై చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది. దాణా తయారీని అధికారులు పరిశీలించి అధికారం కలిగి ఉంటారు. మేతలోని నాణ్యతను పరిశీలించేందుకు థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ వ్యవస్థను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది. సీడ్ ఫీడ్ కంపెనీలకు లైసెన్సులు ఇచ్చే సమయంలో తీసుకునే ఫీజు వివరాలను కూడా నిర్ణయించారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేసే సంస్థల లైసెన్సులను రద్దుచేసే అధికారం ప్రభుత్వానికి ఉంది.



## రైతులకు విరివిగా బ్యాంకు రుణాలు..

సీఎం వైయస్ జగన్ అధికారం చేపట్టినప్పటి నుంచి రైతుల సంక్షేమానికి, ప్రధానంగా వ్యవసాయానికి పెద్ద పీట వేశారు. వైయస్‌ఆర్ రైతు భరోసా తొలి ఏడాది నుంచే అమలు చేసి, ఇటు రైతుల్లో, అటు బ్యాంకర్లలో ప్రభుత్వం పట్ల విశ్వాసం కల్పించారు. దీంతో రైతుల వ్యవసాయ అవసరాలకు బ్యాంకులు విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నాయి. ఏడాది ఏడాదికి రుణాల మంజూరు పెరిగింది. ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాల్సిందిగా ప్రభుత్వ స్పష్టం చేసింది. గత బకాయిలను కూడా ప్రభుత్వం తీర్చడంతో బ్యాంకులు సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా రైతులకు సకాలంలో రుణాలు మంజూరుకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. మొత్తం మీద ప్రాధమిక రంగానికి గత ఏడాది సెప్టెంబరు వరకు ఇచ్చిన రుణాల కంటే ఈ ఏడాది సెప్టెంబరు వరకు 12.51 శాతం ఎక్కువగా రుణాలు మంజూరు చేశాయి. బ్యాంకులు ఈ ఆర్థిక ఏడాది ఖరీఫ్ సీజన్ పంట రుణాల్లో 99 శాతం మేర లక్ష్యాన్ని సాధించాయి. ఖరీఫ్‌లో వ్యవసాయ టర్మ్ రుణాలు రూ.13,281 కోట్లు లక్ష్యం కాగా రూ. 14,087 కోట్లు మంజూరు చేశాయి. అంటే 106 శాతం మేర ఇచ్చాయి.



## సాగులో కొత్త అధ్యాయం... వ్యవసాయ ఫీడర్లు సిద్ధం..

రాష్ట్రంలో ఇక వంద శాతం ఫీడర్ల ద్వారా 9 గంటల ఉచిత విద్యుత్ అందబోతుంది. వ్యవసాయానికి పగటిపూట 9 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వైయస్‌ఆర్ వ్యవసాయ ఉచిత విద్యుత్ పథకం అమలుతో సాగులో కొత్త అధ్యాయం ప్రారంభంకానుంది. రాష్ట్రంలో 6,636 వ్యవసాయ విద్యుత్ ఫీడర్లు ఉన్నాయి. వ్యవసాయానికి 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని 2019 జూన్‌లో ప్రభుత్వం ప్రకటించింది. ఆ సమయానికి 40 శాతం ఫీడర్లకు ఆ సామర్థ్యం లేదు. దీంతో ప్రభుత్వం అప్పటికప్పుడే రూ.1,700 కోట్లు విడుదల చేసింది. ఈ నిధులతో ఫీడర్లలను బలోపేతం చేశారు. 40 శాతం ఫీడర్ల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశారు. కండెన్సర్లను బలోపేతం చేశారు. లోడ్‌కు తగ్గట్టుగా మౌలిక వసతులు కల్పించారు. వ్యవసాయంలో రబీ సీజన్‌లోనే విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. రాష్ట్రంలో 17.55 లక్షల ఉచిత విద్యుత్ కనెక్షన్లున్నాయి. ఏటా 12,232 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. ఒక్కో పంపు సెట్‌కు ఏటా 6,970 యూనిట్ల కరెంట్ వాడుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో 4,744,44 మిలియన్ యూనిట్లు, రబీ సీజన్‌లో 6,192 మిలియన్ యూనిట్లు, రబీ సీజన్‌లో 10 హెచ్‌పీ పంపు సెట్లను రైతులు ఎక్కువగా వాడుతున్నారు. అధికారిక లెక్కల ప్రకారం రాష్ట్రంలో 10 హెచ్‌పీ సామర్థ్యం గల పంపు సెట్లు 98,062. అంతకు మించిన సామర్థ్యంగలవి 31,686 ఉన్నాయి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"





# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## ఆహార పంటలు

1. రైతుపేరు: బి.అశోక్, ఫోన్ నెం: 9493355315, ఎల్లయ్య పాలెం(గ్రా), కొడవలూరు(మం), నెల్లూరు(జిల్లా).

**ప్ర. వరి నాట్లు వేసి 30 రోజులు అవుతుంది. ఈ సమయంలో అజోస్పైరిల్లం వాడుకోవచ్చా? తెలుపగలరు.**

జ. 30 రోజుల వ్యవధిలో వరిలో అజోస్పైరిల్లం వాడవచ్చు. ఎకరానికి 5 కేజీల అజోస్పైరిల్లం కల్చర్ పొడిని 20 కేజీల వానపాముల ఎరువులో కలుపుకొని పొలమంతా చల్లుకోవాలి.

2. రైతు పేరు: గోపాల్, ఫోన్ నెం: 9502256752, గోనెగండ్ల(గ్రా), గోనెగండ్ల(మం), కర్నూలు(జిల్లా).

**ప్ర. వేరుశనగలో ఆకుమచ్చ తెగులు ఆశించింది. దీనికి నివారణ తెలుపగలరు.**

జ. 1 లీటరు నీటికి 1 మి.లీ. మోతాదుతో ప్రోపికోనజోల్ మందును కలిపి పిచికారీ చేసుకోవాలి. మరల 5 రోజుల వ్యవధిలో 1 లీటరు నీటికి 2 మి.లీ. మోతాదుతో హెక్సాకోనజోల్ మందును కలిపి పిచికారీ చేసుకోవాలి.

3. రైతు పేరు: ప్రసాద్, ఫోన్ నెం: 955342026, మద్దికెర(గ్రా),మద్దికెర(మం), కర్నూలు(జిల్లా).

**ప్ర. ప్రత్తిపంటలో పూత మరియు పిందె రాలుతున్నాయి, దీనికి నివారణ తెలపండి?**

జ. భూమిలో అధిక తేమ వలన పూత, పిందె రాలటం జరుగుతుంది, దీని నివారణకు ప్లానోఫిక్స్ 40 మి.లీ 1 ఎకరాకు 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చెయ్యడం వలన దీనిని నివారించవచ్చు.

4. రైతు పేరు : వై. ప్రసాద్,ఫోన్ నెం: 8328141343, చిన్నారిచాల (గ్రా), పోరుమామిళ్ల (మం), కడప (జిల్లా).

**ప్ర. మిరప వేసి 75 రోజులు అవుతుంది. కాయల మీద రంధ్రాలు ఉన్నవి. కాయలోపల పురుగులు ఉన్నవి. నివారణకు ఏమి చేయాలి?**

జ) మిరపలో కాయతొలుచు పురుగులు ఆశించినది. వీటి నివారణకు థయోడికార్బ్ 300 గ్రా. లేదా ఎసిఫేట్ 300 గ్రా. లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 80 గ్రా. 1 ఎకరమునకు పిచికారి చేయవలెను.

## ఉద్యాన పంటలు

5. రైతు పేరు: సుంకర సురేష్, ఫోన్ నెం: 7569504996, పోతరలంక(గ్రా), కొల్లూరు(మం), గుంటూరు(జిల్లా).

**ప్ర. పసుపు పంట వేసి తొమ్మిది నెలలు అయ్యింది, దుంప కుళ్ళి పోతుంది. దీనికి తగిన నివారణ తెలుపగలరు**

జ. 1 లీటరు నీటికి 5 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ కలిపి మొక్క మొదళ్ళలో పోయాలి, 5-6 రోజుల తరువాత 1 లీటరు నీటికి 2-3 గ్రా. మెటలాగ్జిల్ కలిపి మొక్క మొదళ్ళలో పోయాలి.

6. రైతు పేరు: చరణ్, ఫోన్ నెం: 7842961732, మర్రిపాడు(గ్రా), గుర్రంకరేడు(మం), చిత్తూరు(జిల్లా).

**ప్ర. జామ పంటలో ఆకులు పసుపు పచ్చ రంగులోకి మారుతున్నాయి., దీనికి సరైన నివారణ తెలుపగలరు.**

జ) జామలో ఆకులు పసుపు రంగు నుండి ఆకుపచ్చగా మారడానికి 1 లీటరు నీటికి 3 గ్రా.ల చొప్పున ఫార్ములా-4 ను కలిపి పిచికారీ చేసుకోవాలి. 10 రోజుల తర్వాత మరల లీటరు నీటికి 3 గ్రా. చొప్పున ఫార్ములా-6 ను కలిపి పిచికారీ చేసుకోవాలి

7. రైతు పేరు: జయసింహా, ఫోన్ నెం: 9705998815, గద్వాల్(గ్రా), గద్వాల్(మం), తెలంగాణ(రాష్ట్రం).

**ప్ర. మామిడిలో పక్షి కన్ను తెగులు ఆశించింది. దీనికి కారణాలు మరియు తగిన నివారణ తెలుపగలరు.**

జ. వాతావరణంలో తేమ శాతం అధికంగా ఉన్నప్పుడు, తోటలలో లేత ఆకులు, చిగురు కొమ్మలపైన కండె ఆకారం లేదా గుండ్రటి రంధ్రాలు లేదా నల్లమచ్చలు గమనించినచో పురుగు మందులతో పాటు లీటరు నీటికి 1 గ్రా. కార్బెండజిం2.5 గ్రా. మాంకోజబ్ లేదా థయోఫానేట్ మిథైల్ 1 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

8. రైతు పేరు: శివప్రసాద్, ఫోన్ నెం: 8465871059, పొన్నమాకుల పల్లి(గ్రా), గంగవరం(మం), చిత్తూరు(జిల్లా).

ప్ర. బంగాళాదుంప పంట వేసి నెల రోజులు అయింది. రాత్రి సమయంలో నత్తలు ఆకులను కొరికి తింటున్నాయి. దీనికి తగిన నివారణ తెలపండి.

జ. బంగాళాదుంప పొలంలో నత్తలనివారణకు పొలం గట్ల చుట్టూ పొగాకు కాండం పొడి లేదా విప్ప గింజల పొడిని చల్లుకోవాలి. అలాగే పొలంలో నత్తలు ఎక్కువగా ఉన్న ప్రదేశంలో కూడా చల్లుకోవాలి.

9. రైతు పేరు: క్రోసూరి నాగ వెంకట సత్యనారాయణ, ఫోన్ నెం: 9133171646, పెందలపాక(గ్రా), బిక్కవోలు(మం), తూర్పు గోదావరి(జిల్లా).

**ప్ర. బొప్పాయి పంట వేసి 5 నెలలు అయింది. మొక్క మొదలు దగ్గర కుళ్ళు ఏర్పడినది. దీనికి తగిన నివారణ తెలుపగలరు.**

జ. 1 లీటరు నీటికి 2 గ్రా. రిడోమిల్ లేదా 1 లీటరు నీటికి 2 గ్రా. ఫోసిటైల్ (అల్ యట్) కలిపి మొక్క మొదలు మరియు వేరు వ్యవస్థ అంతా బాగా తడిచేలా పోయాలి.

10. రైతు పేరు: ఎన్.శివరామకృష్ణ, ఫోన్ నెం: 8074489673, నల్లజెర్ల(గ్రా), నల్లజెర్ల(మం), పశ్చిమ గోదావరి(జిల్లా).

**ప్ర. జీడిమామిడిలో ఆకు గూడు పురుగు, టీ-దోమ, గెలమాడు ఉంది. వీటికి తగిన నివారణ తెలపండి .**

జ. ఎకరాకు 400 మి.లీ. మోనోక్రోటోఫాస్ మరియు 200 గ్రా. బావిస్టన్ ను 200 లీ. నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. ఒక వారం తరువాత 400 మి.లీ. రోగార్ మరియు 400 మి.లీ. హెక్సాకోనజోల్ 200 లీ. నీటిలో కలుపుకొని పిచికారీ చేసుకోవాలి.

## పశు సంవర్ధక రంగం

11. రైతు పేరు: ఈ.వెంకటేశ్వర్లు, ఫోన్ నెం: 8074489673, ఎం.ఎస్.పల్లి(గ్రా), కంచిలి(మం), శ్రీకాకుళం(జిల్లా).

**ప్ర. గేదెకు రొమ్ము వాపు వచ్చిపాలు పెరుగు వలె గడ్డలుగా వస్తున్నాయి మరియు రక్తము కూడా వచ్చుచున్నది. నివారణకు మందులు తెలపండి.**

జ. 5 రోజుల వరకు క్రింద తెలిపిన ఇంజెక్షన్లు చేయించవలెను

1. Inj. Meloxicam- 20ml i/m,

2. Inj. Histanil- 15ml i/m,

3. Inj. Amoxirum Forte- 3 gi/m వెయ్యాలి. రొమ్ములో పాలను పూర్తిగా పిండిన తర్వాత

4. Tube. Mammicef-10g మందునురొమ్ములోనికి ఎక్కించవలెను వాడాలి. ఈ ట్యూబ్ వరుసగా 3 రోజుల వరకువాడవలెను. దగ్గరలో ఉన్న పశు వైద్యాధికారిని సంప్రదించి వైద్యం చేయించగలరు

## మత్స్య రంగం

12. రైతు పేరు: పి. రాజేశ్, ఫోన్ నెం: 9676756304, త్రిపురాంతకం(గ్రా.), త్రిపురాంతకం(మం.), ప్రకాశం(జిల్లా).

**ప్ర. చేపల చెరువులో నీరు మురికిగా వున్నది మరియు PH 9.0 వున్నది. ఈ సమస్యలను ఎలా అధిగమించాలి?**

జ. మురికిగా ఉన్న చెరువు నీటిని శుభ్ర పరచుటకు "జియోలైట్" ఎకరాకు 12 కేజీల చొప్పున సాయంకాలం 6 గం. సమయంలో చల్లాలి. చేపల చెరువుకు PH 7.5 నుండి 8.5 మధ్యలో ఉండాలి కానీ 9.0 ఉన్నది కావున 1 ఎకరా చేపల చెరువుకు 1 కేజి ప్రోబయోటిక్ + 1 కేజి బెల్లం + 1 కేజి తవుడు కలిపి 24 గం. ఉంచిన తర్వాత 200 లీ. ల నీటిలో కలిపి ఉదయం సూర్యరశ్మి రాక ముందు లేదా సాయంత్రం 5 గం. తర్వాత చెరువు మొత్తం చల్లాలి.

13. .రైతు పేరు:రంగస్వామి, ఫోన్ నెంబర్: 9381931450, పర్లపల్లి(గ్రా), ఎమ్మిగనూర్(మం), కర్నూలు(జిల్లా).

**ప్ర. .కొత్తగా కార్ప్ చేపల పెంపకం చేయాలనుకుంటున్నాము. చేపపిల్లల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయగలరు?**

జ. చేప పిల్లల ఎంపిక లో రైతులు గమనించవలసిన అంశాలు: చేప పిల్లలు తళ తళ మెరుస్తూ, తోక, వాజాలు కొరుకుడు లేకుండా, చురుకుగా ఉండే నాణ్యమైన చేపపిల్లలను ఎంచుకోవాలి. 80-100 మి.మీ. సైజు ఎంపిక చేసుకొంటే బ్రతుకుదల 80% వరకు ఉండును. స్టంటెడ్ పెరుగుదల ఉన్న1 సం,,లోపు వయస్సు గల చేప పిల్లలు (100గ్రా - 150 గ్రా వరకు) స్టాకు చేసుకొంటే తక్కువ పెంపక కాలంలో అధిక ఉత్పత్తి సాధించవచ్చు చెరువులోని సహజ ఆహార లభ్యతను బట్టి చేప పిల్లల ఎంపిక చేసుకోవాలి. మేజర్ కార్ప్ చేప పిల్లలతో పాటు తక్కువ సంఖ్యలో (10% మించకుండా) గ్రాస్ కార్ప్, సిల్వర్ కార్ప్ వంటి చేప పిల్లలను కలిపి మిశ్రమ చేపల పెంపకం చేపట్టవచ్చు. చేప పిల్లలకు ఏ విధమైన వ్యాధులు లేవని నిర్ధారించుకున్న పిదప మాత్రమే స్టాక్ చేసుకోవాలి.





# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154



1. జి. చంద్రశేఖర్, ఏటుకూరు గ్రా., గుంటూరు మం., గుంటూరు జిల్లా. ఫోన్ :9963751281

ప్ర. **మిరప పంట లో ఆకులు ముడుచుకు పోతున్నాయి నివారణ తెలుపండి?**

జ. మిరప పంటలో జెమినీ వైరస్ ఆశించింది. ఇది తెల్లదోమ ద్వారా వ్యాప్తి చెందుతుంది. నివారణకు పసుపు మరియు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున, మొక్కల కంటే ఒక అడుగు ఎత్తు లో అమర్చుకోవాలి. నివారణకు ఎకరానికి స్పైనోసాడ్ 75 మి.లీ పిచికారి చేసుకోవాలి. వారం తర్వాత ఫిప్రోనిల్ 2మి.లీ/లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి. వారం తర్వాత డైఫెంత్యురాన్ 1.25 గ్రాములు/లీటరు నీటిలోకలుపుకొని పిచికారి చేసుకొవాలి.ఈ విధముగా ముడత తగ్గేవరకు మార్చి మార్చి పిచికారి చేయండి.ఏ రెండు మందులు కలుపకూడదు.



2. శ్రీనివాసరావు, అన్నవరం గ్రా., టంగుటూరు మం., కృష్ణా జిల్లా. ఫోన్ :9492979497

ప్ర. **మామిడి పంటలో ఆకులు చివరల నల్లగా అయిపోతున్నాయి నివారణ తెలపండి?**

జ. మామిడి మొక్క ఆకు చివర్లు తుంచబడి వాటి నుండి వచ్చిన ద్రావం వల్ల నల్లగా మచ్చలు ఏర్పడ్డాయి... దీని వల్ల మొక్కకు ఎలాంటి నష్టం జరుగదు. మీరు ఏ మందులు పిచికారీ చేయవల్సిన అవసరం లేదు.



3. జగన్ మోహన్ రెడ్డి, గొల్లలదొడ్డి గ్రా., సి.బెళగళ మం., కర్నూలు జిల్లా. ఫోన్ :9666227465

ప్ర. **కంది పంటలో కాయలలో పురుగు ఉంది గింజెలను తింటుంది నివారణ తెలుపండి?**

జ. కంది పంటలో మారుకా మచ్చల పురుగు ఆశించినది.నివారణకు ఎకరానికి క్లోరానత్రనిలిప్రోల్ 0.3 మి.లీ/లీటరు (ఎకరానికి60మి.లీ) నీటికి పిచికారి చేసుకోవాలి.



4. ఎస్.డిల్లేస్వరరావు, నీలావతి గ్రా., పలాస మం., శ్రీకాకుళం జిల్లా. ఫోన్ :8790007677

ప్ర. **కోడి శరీరంపై పుండ్లు ఏర్పడ్డాయి పరిష్కారం తెలుపండి?**

జ. పోవిడోన్ అయోడోన్ అనే మందులో దూదిని ముంచి పుండ్లు తగ్గేవరకు పూయాలి.మరియు డైకిస్టిసిన్ 2.5 గ్రాముల ఇంజెక్షన్ లో 5 మి.లీ డిస్టిల్డ్ వాటర్ ను కలుపుకొని పెద్ద కోడి పిల్లలకైతే 0.4 మి.లీ చిన్న కోడి పిల్లలకైతే 0.2 మి.లీ చొప్పున 7-10 రోజుల వరకు చేయాలి.మిగిలిన మందును ఫ్రిడ్జ్ లో పెట్టి అవసరమైనప్పుడు వాడుకోవాలి.మరియు అవిల్ 30 మి.లీ ఇంజెక్షన్ ను పెద్ద కోడి పిల్లలకైతే 0.2 మి.లీ చిన్న కోడి పిల్లలకైతే 0.1 మి.లీ చొప్పున 5 రోజుల వరకు చేయాలి.



5. రామలింగారెడ్డి, కొల్లా కన్నాయుడుపల్లి గ్రా., చేజర్ల మం., నెల్లూరు జిల్లా. ఫోన్ : 8333006962

ప్ర. **గొర్రె మేత తినడం లేదు.మందులు సూచించగలరు?**

జ. గొర్రె మేత తినుటకు బ్రోటోన్ (Brotone) టానిక్ ఉదయం 10మి.లీ.సాయంత్రం 10మి.లీ.ల చొప్పున త్రాగించండి.గొర్రె మరీ నీరసంగా ఉన్నట్టు అనిపిస్తే సమీప పశు వైద్యశాలకు తీసుకువెళ్ళి గ్లూకోస్ ఎక్కించండి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



6. జి. అక్కునాయుడు, గేదనవానిపాలెం గ్రా., లక్కవరపుకోట మం., విజయనగరం జిల్లా. ఫోన్ : 9154506476

**ప్ర. నేరుగా విత్తిన వరి పంటలో కలుపు నివారణ తెలుపండి?**

జ. నేరుగా విత్తిన వరి పైరులో కలుపు సమస్య అధికముగా ఉంటుంది. నివారణకు ఎకరానికి ఆల్ మిక్స్ 8 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.



7. కరిముల్లా, ఇనుమెళ్ళ గ్రా., ఈపూరు మం., గుంటూరు జిల్లా. ఫోన్ :9491671961

**ప్ర. మినుము పంటలో ఆకులు తెల్లగా మారుతున్నాయి నివారణ తెలుపండి?**

జ. మినుము పంటలో ఇనుప ధాతు లోపం కనిపిస్తుంది.నివారణకు అన్నబేది 5 గ్రాములు + నిమ్మ ఉప్పు 0.5 గ్రాములు లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలి.



8. సిక రత్న బాబు, బొల్లపాడు గ్రా., బొల్లపాడు మం., గుంటూరు జిల్లా. ఫోన్ :9492064464

**ప్ర. జామ పంట లోఆకులు పై తెల్లటి బూడిద లాంటి పిండి నల్లి కనిపిస్తుంది నివారణ తెలపండి?**

జ. జామ పంటలో పిండి నల్లి నివారణకు చెట్టు చుట్టూ ఫాలిడాల్ డస్ట్ ను చల్లుకోవాలి.లీటర్ నీటికి ప్రొపినోఫాస్ 2మి.లీ + శాండో విట్ 1మిల్లీ లీటర్ కలుపుకొని పిచికారీ చేసుకోవాలి. మరలా 5-6 రోజులు తరువాత ఎసిపేట్ 1.5గ్రాములు + శాండో విట్ 1మిల్లీ లీటర్ నీటికి కలుపుకొని పిచికారీ పిచికారీ చేసుకోవాలి.



9. నరేంద్ర, ప్రసన్నంపల్లి గ్రా., హిందుపురం మం., అనంతపురం. ఫోన్ :8978325515

**ప్ర. ఆవు కాలుపై మరియు గిట్టలపై పుండ్లు ఉన్నాయి పరిష్కారం తెలియజేయండి?**

జ. ఆవు కాలుపై పుండ్లు తగ్గటానికి మొదటి రోజున మెలాక్సికం (Meloxicam)-20మి.లీ., హిస్టానిల్ (Histanil)-15మి.లీ., డైక్రిస్టిసిన్ (Dicrysticin) - 5 గ్రా. మందును 20 మి.లీ డిస్టిల్డ్ వాటర్ లో కలిపి రిఫ్రిజిరేటర్ లో ఉంచి ఒక రోజుకి 10 మి.లీ. చొప్పున 2 రోజులు ఇంజెక్షన్లువాడుకోవాలి. నాలుగు రోజులతరువాతమరలాపై ఇంజెక్షన్లు 2 రోజుల పాటు వాడుకోవాలి. దానితో పాటుగా వేపనూనె + పచ్చిపసుపు కలిపి ముద్దగా చేసుకొని పుండ్ల పై ఉదయం మరియు సాయంత్రం వేళల్లో పూయవలెను.

10. ఇ.గంగాధరరావు, బలుసుతిప్ప గ్రా., కాట్రేనికోన మం., తూర్పుగోదావరి జిల్లా. ఫోన్ : 8464952829



**ప్ర. గొర్రెలు కుంటుతున్నాయి ఏ మందులు ఇవ్వాలి?**

జ. కుంటుతున్న గొర్రెలను తడి నెలలో ఉంచరాదు. మెలనెక్స్ (melanex) 2 మి.లీ. ల చొప్పున రెండు రోజులు ఇంజక్షన్ చేయించాలి, పొటాషియం పర్మాంగనేట్ క్రిస్టల్స్ 1 గ్రా. ఒక లీటర్ నీటిలో కలిపి 5 నిమిషాల పాటు కుంటుతున్న కాలుని ఉంచాలి అయినా తగ్గకపోతే పశు వైద్యశాలకు తీసుకొని వెళ్లాలి

# సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

**1. వరి పంటలో ఆకులపై ఎర్రటి నూలుకండె మచ్చలు, దోమ మరియు ఆకులు అన్ని పసుపు రంగులోకి మారుతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. వరి పంటలో అగ్గి తెగులు, దోమ మరియు జింక్ లోపం ఉంది. నివారణకు పొలంలో నీటి మట్టం తగ్గించాలి. ట్రైసైక్లోజోల్ ఎకరానికి 120గ్రా. మరియు మోనోక్రోటోఫాస్ ఎకరానికి 320 మి.లీ. తగినంత నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. మరలా4 రోజుల తరువాత జింక్ సల్ఫేట్ 2 గ్రా./లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. మరియు 2 రోజుల తరువాత 1బస్తా డి.ఎ.పి, అర బస్తా యూరియా, అర బస్తా పొటాష్ ఎరువులను వేసుకుని 48 గంటల తరువాత నీరుపెట్టుకోవాలి.

**2. మిరప పంటలో ఆకులు క్రిందికి ముడుచుకొని పోతున్నాయి. నివారణ తెలపండి?**

జ. మిరప పంటలో క్రింది ముడత ఆశించినది.నివారణకు ఫాసలోన్ 2 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. వారం తరువాత డైఫెంథ్యురాన్ 1.25 గ్రా./లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.తరువాత 13-0-45 మల్టీ-కె3 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

**3. మొక్కజొన్న పంటలో మొక్కలను పురుగు కత్తిరించుకు తింటుంది. నివారణ తెలుపండి?**

జ. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించినది. నివారణకు ఎకరానికి ఇమామెక్టిన్ బెంజోయేట్ (ప్రోక్లైమ్) 80గ్రా. మొక్కల మొవ్వలలో తడిచేలా పిచికారి చేసుకోవాలి.

**4. కంది పంటలో కాయలలో పురుగు ఉంది. నివారణ తెలుపండి?**

జ. కందిపంటలో కాయ తొలుచు పురుగు ఆశించినది. నివారణకు డైక్లోరోవాన్ (నువాన్) 200 మి.లీ./ఎకరానికి లేదా థయోడికార్బ్ (లార్విన్) 300 గ్రా./ఎకరానికి 200లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**5. ప్రత్తి పంటలో కాయల మీద మచ్చలు మరియు గులాబి రంగు పురుగు ఉంది. నివారణ తెలపండి?**

జ ప్రత్తి పంటలో కాయల మీద మచ్చలుమరియుగులాబి రంగు పురుగు నివారణకు ప్రొపికోనజోల్ ఏ1 మి.లీ. లీటరు నీటికి మరియు ప్రొఫినోఫాస్2మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయవలెను.

**6. టమాట పంటలో ఆకులు మరియు కొమ్మలు మాడి పోతున్నాయి. నివారణ తెలపండి?**

జ. టమాట పంటలో ఆకుమాడు తెగులు ఆశించినది. నివారణకు ప్రోపికోనజోల్ 1 మి.లీ/లీటరు (ఎకరానికి 200 మి.లీ) నీటికి కలిపి పిచికారి చేయాలి.వారం తర్వాత హెక్సాకోనజోల్ 2 మి.లీ/లీటరు (ఎకరానికి 400 మి.లీ) నీటికి కలిపి పిచికారి చేయాలి.

**7. బొప్పాయిలో కాండము కుళ్లిపోతుంది.నివారణ తెలపండి?**

జ. బొప్పాయిలో కాండం కుళ్ళు నివారణకు కాపర్ఆక్సీ క్లోరైడ్ (COC) ఒక లీటరు నీటికి 3గ్రా. చొప్పున కలుపుకొని చెట్టు మొదళ్ళ వద్ద బాగా తడిచేలా పోయవలెను.మళ్ళీ 5 రోజుల తరువాత కర్బెండజీమ్ ఒక లీటరు నీటికి 2 గ్రా. చొప్పున కలుపుకొని చెట్టు మొదళ్ళవద్ద పోయవలెను.

**8. ఉల్లిలో ఆకుల అడుగు భాగాన తెల్లటి మచ్చలు ఉన్నాయి. మరియు కాడలపై ఉదారంగు మచ్చలు ఉన్నాయి.నివారణ తెలుపగలరు?**

జ. ఉల్లిలో తామర పురుగు నివారణకు - ఎసిఫేట్ 300 గ్రా/ఎకరాకు పిచికారీ చేయవలెను మరియు 5రోజుల తర్వాత ఫిప్రోనిల్ 400మి. లీ/ఎకరాకు పిచికారీ చేయవలెను.

**9. మామిడి పంటలో ఆకులు గూడుగా మారి ఎండిపోతున్నాయి. నివారణ తెలుపండి?**

జ. మామిడి పంటలో గూడుపురుగు ఆశించినది. ప్రస్తుతం మామిడిలో ఈ దశలో రసాయనాలు పిచికారీ చేయకూడదు.

**10. నారింజ పంటలో చెట్టు బెరడును పురుగు తొలుస్తుంది. నివారణ తెలుపండి?**

జ. నారింజ పంటలో బెరడుతొలుచు పురుగు ఆశించినది. నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ (COC) లీటరు నీటికి 10గ్రా. కలిపి బెరడు మొత్తానికి పేస్టు లాగా పూయాలి. మరియు మోనోక్రోటోఫాస్ 2మి.లీ/లీటరు నీటికి కలిపి చెట్టుపై పిచికారి చేయాలి. రెండు రోజులు తర్వాత ప్రొఫినోఫాస్ 2మి.లీ/లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**11. జామ పంటలో ఆకులు అన్ని పసుపు రంగులోకి మారుతున్నాయి. అవి పచ్చగా మరాటానికి నివారణ తెలుపండి?**

జ. జామ పంటలో సుక్ష్మధాతు లోపం ఉన్నందున ఆకులు అన్ని పసుపు రంగులోకి మారుతున్నాయి. నివారణకు ఫార్ములా-6 ను 3 గ్రా. లీటరు నీటికి మరియు పొటాషియం నైట్రేట్ 5గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."






# రైతుల స్పందన

నేను వేసిన వంగ పంటలో కాండం తొలుచు పురుగు ఆశించగా గన్నవరంలోని రైతు సమీకృత కేంద్రాన్ని సంప్రదిస్తే వారు క్లొరాంట్రినిప్రోల్ అనే మందును ఎకరానికి 60 మి.లీ. చొప్పున పిచికారి చేయమని సిఫార్సు చేయగా నేను ఆచరించాను. కేవలం ఐదు రోజులలోనే సత్ఫలితాలనివ్వడం నాకు చాలా ఆనందంగా ఉంది. ఈ కేంద్రానికి నా కృతజ్ఞతలు.

టి. రంగారావు
6300540769
యడవల్లి గ్రా.,
లింగపాలెం మం.,
ప.గో. జిల్లా

కె. నరేంద్ర
8185972316
నాయనపల్లి గ్రా.,
గంగవరం మం.,
చిత్తూరు జిల్లా

నేను వేసిన వరి నారుమళ్ళలో కలుపు ఉధృతంగా ఉంటే ఈ సమాచార కేంద్రానికి ఫోన్ ద్వారా సంప్రదించాను. వారు సహిలోపాప్ బ్యుటైల్ అనే మందును 10 లీ. నీటికి 20 మి.లీ. చొప్పున పిచికారి చేయమని సిఫార్సు చేయగా నాకు మంచి ఫలితాలను వచ్చాయి. వారికి నా ధన్యవాదాలు.

నా వేరుశనగ పొలంలో ఆకుముడత ఆశించగా గన్నవరంలోని సమాచార కేంద్రానికి ఫోన్ చేయగా క్వినాల్ఫాస్ అనేమందును ఎకరానికి 400 మి.లీ. చొప్పున పిచికారి చేయమని సిఫార్సు చేశారు. వీరు సిఫార్సు వల్ల త్వరితగతినే చీడపీడల ఉధృతి తగ్గింది. వీరి సలహా నాకెంతో నచ్చింది. వీరికి నా ధన్యవాదాలు.

పి. గోపాల్
9502256752
హంద్రిఖైరవాడి గ్రా.,
గోనుగుండ్ల మం.,
కర్నూలు జిల్లా

పి. శ్రీనివాస్,
8985875001,
ఆదిపూడి గ్రా.,
కారంచేడు మం.,
ప్రకాశం జిల్లా.

నా పొలంలో వయ్యారిభామ కలుపుమొక్క ఉధృతి చాలా ఉంది. దీని నిర్మూలన కోసం రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదిస్తే లీటరు నీటికి 5-10 గ్రా. చొప్పున గ్లైసిల్ అనే మందును కలిపి పిచికారి చేయమని సిఫార్సు చేయగా నేను ఆచరించాను. కొద్ది రోజులలోనే దీని ఉధృతి తగ్గింది. వీరి సిఫార్సు నాకు ఎంతో సత్ఫలితాలనిచ్చింది.

నేను వేసిన మిరపతోటలో ఎండు తెగులు ఆశించిన మూలంగా పై సమాచార కేంద్రాన్ని సంప్రదిస్తే 10 లీ. నీటిలో 30 గ్రా. కాపర్ఆక్సీక్లోరైడ్ని మరియు 10 లీ. నీటిలో 10 గ్రా. కార్బండిజం మందును వరుసగా పిచికారి చేయమని సిఫార్సు చేయగా నాకు మంచి ఫలితం 7 రోజులలోనే కనపడింది. వీరి పనితీరు నాకు బాగా నచ్చింది. వీరికి నా ధన్యవాదాలు

వీరయ్య,
9000320995
హెచ్.కేరగాడ గ్రా.,
గోనుగండ్ల మం.,
కర్నూలు జిల్లా.

జి. సుంకమ్మ,
9492800742,
కురువుపల్లి గ్రా.,
సింగనవలం మం.,
అనంతపురం జిల్లా.

నా కందితోటలో మచ్చల పురుగు ఆశించగా రైతు సమాచార కేంద్రాన్ని సంప్రదించాను. వారు ఎకరాకు క్లోరిఫైరిఫాస్ మందును 500 మి.లీ., మరియు నొవల్యూరాన్ 200 మి.లీ. చొప్పున పిచికారి చేయమని సిఫార్సు చేశారు. ఫలితంగా ఈ చీడ పీడల ఉధృతి చాలావరకు తగ్గింది. నాకు చాలా సంతోషంగా ఉంది. వీరికి నా కృతజ్ఞతలు.





# ఉత్తమ సేవలందిస్తున్న ఆర్‌బికె సిబ్బంది



**కె. గోపీకృష్ణ**
కుద్రాడ, గుడ్లవల్లేరు మం.,
కృష్ణా జిల్లా



**సిహెచ్. వెంకటేశ్వర్లు**
గజ్జలకొండ-2,
మార్కాపురం మం., ప్రకాశం జిల్లా



**రావి శ్రీనివాస్**
వడియంపేట, బుక్కరాయసముద్రం మం.,
అనంతపురం జిల్లా



**ఎస్. మనోజ్ కుమార్**
కంటెపూడి,
సత్తెనపల్లి మం., గుంటూరు జిల్లా



**కె. సుజాత**
పంచేడు, బుచ్చి మండలం,
నెల్లూరు జిల్లా



**షేక్ షబ్బీర్ బాష**
మిట్టకండల,
పాములపాడు మం., కర్నూలు జిల్లా



**బి.స్వాతి**
తాటితూరు,
భీమునిపట్నం మం., విశాఖపట్నం జిల్లా



**సిహెచ్. సత్య**
ఖాసాపేట,
ఎల్.కోట మం., విజయనగరం జిల్లా



**జి.హెచ్.వి. సత్యన్నారాయణ**
పాలకోడేరు-1,
పాలకోడేరు మం.,ప.గో. జిల్లా



**బి. నాగ సుధ**
నల్లచెరువుపల్లి,
వేముల మం.,
వైఎస్ఆర్ కడప జిల్లా



**యు. భరత్‌కుమార్**
వెస్ వారతూర్,
బి.ఎన్. ఖండ్రిగ మం.,
చిత్తూరు జిల్లా



**జి. హరిబాబు**
టేకి-1,
కపిలేశ్వరపురం మం.,
తూ.గో. జిల్లా



**సిహెచ్. జగన్‌మోహన్**
జజ్జరం,
ఎచ్చర్ల మం.,
శ్రీకాకుళం జిల్లా




గన్నవరంలోని సమీకృత రైతు సమాచార కేంద్రాన్ని స్థాపించిన కేవలం 6 నెలల వ్యవధిలోనే ఒక లక్షకు పైగా రైతుల నుంచి వచ్చిన పలు సందేహాలను నివృత్తి చేయడం ఒక రికార్డు. ఈ సందర్భంగా సమాచార కేంద్ర సిబ్బందిని గౌ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి గారు అభినందిస్తున్న దృశ్యం.










మన రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతన్నల కోసం వ్యవసాయ అనుబంధ రంగాలను గూర్చి వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు సరైన సాంకేతిక విజ్ఞానాన్ని అందించి వ్యవసాయ విస్తరణకు పరోక్షంగా తోడ్పడేలా డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా సచిత్ర మాసపత్రికను గత ఆరు నెలలుగా ప్రచురిస్తోంది. రైతుల నుంచి విశేషంగా స్పందన వచ్చిన మీదట ఈ మాస పత్రికను మరింతగా ముద్రించాలని యోచిస్తోంది. కావున రైతన్నలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మాస పత్రికకు చందాదారులు కండి. సంవత్సర చందా కేవలం రు.300/-లు మాత్రమే. చందాదారులు కావడం కోసం మీ సమీప రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించండి.




మన రాష్ట్ర రైతాంగానికి విస్తరణ సేవలు మరింతగా విస్తృతం చేయాలనే సంకల్పంతో ఆర్.బి.కె. ఛానల్ ఏర్పాటు చేయటం వలన రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ యూట్యూబ్ ఛానల్ వ్యవసాయ, అనుబంధ రంగాలకు చెందిన ఆధునిక సాంకేతికతతో పాటు ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల గూర్చి పలు కార్యక్రమాల్ని ప్రసారం చేస్తోంది. కావున రైతన్నలు ఈ యూట్యూబ్ ఛానల్‌కు ఉచితంగా సభ్యత్వాన్ని నమోదు చేసుకోండి. వీటి గూర్చి మరింతగా సమాచారాన్ని పొందండి. వివరాలకోసం మీ సమీప రైతు భరోసా కేంద్ర సిబ్బందిని సంప్రదించండి.